సాహిత్య గత వారంతోనే పుస్తక విశేషాలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఒంగోలు
: fb.com/vaartha Digital
Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
26-9-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 236 పేజీలు: 12 వెల: 6.50

జగన్ హయాంలో సినీ పరిశ్రమకు అవమానం: బాలకృష్ణ 2లో

జిఎస్టీ సవరణలపై ప్రతిపక్షాలు తప్పుదారి: పిఎం 9లో

# ఇక యేటా డిఎస్సీ నోటిఫికేషన్

## అత్యంత పారదర్శకంగా ప్రక్రియ చేపట్టాం

## ఉపాధ్యాయులు నిత్యం అప్‌డేట్ కావాలి

## మెగా డిఎస్సీ విజేతల సభలో సిఎం చంద్రబాబు

## 10 లక్షల ఉద్యోగాలు రాబోతున్నాయి: ముఖ్యమంత్రి



గురువారం డిఎస్సీలో ఎంపికైన అభ్యర్థులకు ఉద్యోగ పత్రాలు అందిస్తున్న సిఎం చంద్రబాబు, చిత్రంలో మంత్రి లోకేష్

**విజయవాడ,సెప్టెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో ఇకపై ప్రతి యేడాది డిఎస్సీ నోటిఫికేషన్ ఉంటుందని సిఎం చంద్రబాబు స్పష్టం చేశారు. నిరుద్యోగులు ప్రిపేర్ అవుతూ ఉండాలన్నారు.. తొలి సంతకం మెగా డిఎస్సీ ఫైల్ పైనే పెట్టానని గుర్తుచేశారు. వెలగపూడిలోని సచివాలయం సమీపంలో ఏర్పాటు చేసిన వేదికపై 15,941 మంది మెగా డిఎస్సీ విజేతలకు నియామక పత్రాల పంపిణీ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. టీచర్లుగా నియామక పత్రాలు తీసుకున్న అందరిని సిఎం అభినందించారు. అవినీతి లేకుండా పారదర్శకంగా డిఎస్సీ ప్రక్రియ చేపట్టి టీచర్ల నియామకం చేపట్టామని వెల్లడించారు. 'బాబు ష్యూరిటీ జాబు గ్యారెంటీ' అనిచెప్పి దాన్ని నిజం చేస్తున్నామని అన్నారు. రూ.10 లక్షలకోట్ల పెట్టుబడులకు ఎంఒయూలు కుదుర్చుకున్నామని త్వరలో 10 లక్షల ఉద్యోగాలు రాబోతున్నాయని తెలిపారు. విద్యా రంగంలో సంస్కరణలు తెస్తున్నామని, సన్న బియ్యంతో రుచికరమైన మధ్యాహ్నభోజనం అందిస్తున్నామని సీఎం అన్నారు. పేరెంట్ టీచర్ల మీటింగులు నిర్వహిస్తున్నాం, మన బడి మన భవిష్యత్‌పేరుతో మౌలిక సదుపా >>2

అసెంబ్లీకి ఎమ్మెల్యేల గైర్హాజరుపై సిఎం సీరియస్ 2లో

# ఓడిపోతే అశాంతిని సృష్టిస్తారా?



## బాధ్యత కలిగినవారు శాంతి భద్రతలకు విఘాతం కలిగించడం బాధాకరం

## అసెంబ్లీలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు కీలక వ్యాఖ్యలు

**విజయవాడ,సెప్టెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** శాంతి భద్రతలకు విఘాతం కలిగించే దిశలో కొందరు బాధ్యత కలిగిన వ్యక్తులు వ్యవహరించడం తనకు ఎంతో మనస్తాపం కలిగిస్తుందని స్పీకర్ అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యానించారు, ఓడిపోతే ప్రజలకు మంచిచేయరా, అశాంతిని సృష్టిస్తారా ! అన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలపై అసెంబ్లీలో స్వల్పకాలిక చర్చ జరిగింది. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. 'సభాపతిగా నేను ఈ కుర్చీలో కుర్చున్నా, నాకుకూడా కొంతఆవేదన కలుగుతోంది. ప్రెస్ మీట్, సోషల్ మీడియాలో రోజు చూస్తున్నాం వారు మాట్లాడే తీరు. మళ్లీ మేమే వస్తాం మీ అంతుచూస్తాం, పీకలుకోస్తాం...రప్పారప్పా అంటూ సినిమా డైలాగులు. ఎన్టీఆర్‌పార్టీలోనే మేము కూడా ఓడిపోలేదా....ఓడిపోతే రప్పారప్పానా.... ఇందిరా గాంధీ వంటి మహానాయకురాలు ఓడిపోలేదా. మీలా మాట్లాడలేను ఆవేశం వస్తుంది.. అయితే కంట్రోల్ చేసుకోవాల్సి వస్తుంది' అంటూ వ్యాఖ్యలు చేశారు. ప్రజాస్వామ్యంలో గెలుపు ఓటములు వస్తాయని.. అయితే ప్రతిపక్షంగా ప్రభుత్వ కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్లడంలో లోటుపాట్లు ఉంటే అసెంబ్లీకి వచ్చి చెప్పాలని సూచించారు. ప్రజా సమస్యలపై అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలని... ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి ఇక్కడ ఉంటారని తెలిపారు. సభకురారు, ఎమ్మెల్యేలను రానివ్వరు... క్వశ్చన్‌లు మాత్రం పంపుతున్నారని.. ప్రజలు దీన్ని ఖండిచాల్సిన అవసరం ఉందన్నారు. 'రాజకీయ కారణాలతో కొంత మంది >>2

# రెడ్‌బుక్ అంటున్న వాళ్లకు డిజిటల్‌బుక్ చూపిస్తాం

## వైఎస్సార్సీ కార్యకర్తలకు ఇది శ్రీరామరక్ష: మాజీ సిఎం జగన్




**విజయవాడ,సెప్టెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** కార్యకర్తలకు శ్రీరామ రక్షలా డిజిటల్ బుక్ తీసుకొచ్చాం. ఇప్పుడు రెడ్ బుక్ అంటున్న వాళ్లందరికీ రాబోయే రోజుల్లో డిజిటల్‌బుక్ ఎలా ఉంటుందో అర్థమయ్యేలా చేస్తాం'అని మాజీ ముఖ్యమంత్రి జగన్ ప్రకటించారు. ఆ మేరకు జగన్ కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. జగన్ కార్యకర్తల కోసం డిజిటల్ బుక్ వెబ్‌సైట్‌ను ఆవిష్కరించారు. వైకాపా కార్యకర్తలకు ఎవరికి అన్యాయం జరిగినా ఈబుక్‌లో నమోదు చేసుకోవాలి. దీనిలో నమైదేన కేసులపై అధికారంలోకి వచ్చాక ప్రత్యేక బృందాలు వేస్తాం. అన్యాయం చేసిన వాళ్లు రిటైరైనా, ఎక్కడున్నా తీసుకొచ్చి చట్టం ముందు నిలబెట్టి శిక్షపడేలా చేస్తాం. ఈ రోజు అన్యాయానికి గురైన వ్యక్తికి సంతోషం కల్గిస్తాం'అని జగన్ వెల్లడించారు. 'ప్రభుత్వ వైద్యకళాశాలను ప్రైవేటు వారికి అమ్ముతా మంటున్నారు. వీటిని పూర్తి చేయడానికి రూ.5వేలకోట్లు ప్లాన్ చేశారు. కానీ ప్రజలందరికీ >>2

# కక్షసాధింపు చర్యలుండవు

## క్రిమినల్స్ తప్పించుకోలేరు.. వారిని చట్టమే శిక్షిస్తుంది

## ఈగల్ టాస్క్‌ఫోర్స్ ద్వారా మాదకద్రవ్యాల కట్టడి

## సైబర్ క్రైం నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణ: అసెంబ్లీలో సిఎం చంద్రబాబు



**విజయవాడ,సెప్టెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** కక్షసాధింపు చర్యలకు ఏఒక్కరిపైన తమ ప్రభుత్వం పాల్పడదని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టంచేసారు. అది ప్రభుత్వ ఆలోచన కాదన్నారు. అలా అనుకుంటే తాము అధికారంలోకి వచ్చిన వెంటనే స్కాములు చేసిన వారిపై చర్యలకు ఉపక్రమించి ఉండేవారమన్నారు. ఉద్దేశ పూర్వకంగా ఆర్థిక నేరా లను చేసిన వారిని చట్టమే శిక్షిస్తుందన్నారు. క్రిమినల్స్ ఎన్ని ముసుగులు కప్పుకున్న తప్పుకో లేదరన్నారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభలో శాంతి భద్రతల అంశంపై స్వల్పకాలిక చర్చ జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గత పాలకుల హయాంలో జరిగిన అన్యాయాలు, అక్రమాలు, కేసులు, నేరస్థులకు అండగా నిలిచిన పరిస్థితులపై గట్టిగా మండిపడ్డారు. >>2

# దూసుకొస్తున్న వాయు గుండం

## పలు జిల్లాలకు భారీ నుంచి అతి భారీ వర్ష సూచన

**విజయవాడ,సెప్టెంబరు 25,ప్రభాతవార్త ప్రతినిధి:** వాయవ్య బంగాళాఖాతంలో ఉత్తర ఒడిశా తీరంలో అల్పపీడనం కొనసాగుతోంది. ఇది గురువారం ఉదయానికి బలహీనపడనుంది. తూర్పు మధ్య బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. ఇది పశ్చిమ దిశగతా కదులుతూ, శుక్రవారం నాటికి వాయుగుండంగా బలపడే అవకాశముందని భారత వాతావరణ విభాగం తెలిపింది. దీని ప్రభావంతో రాబోయే అయిదు రోజుల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తాయని అమరావతి వాతావరణ >>2






యుపిలోని గ్రేటర్ నోయిడాలో అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శనను ప్రారంభిస్తున్న ప్రధాని మోడీ, సిఎం యోగి ఆదిత్యనాథ్ చిత్రంలో ఉన్నారు

# మెగా డిఎస్సీ ద్వారా ఉపాధ్యాయులుగా ఎంపికైన అందరికీ శుభాకాంక్షలు: డిసిఎం పవన్

**విజయవాడ,సెప్టెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** ఉపాధ్యాయ ఉద్యోగార్థులు ఎన్నో ఏళ్ళు డీఎస్సీ కోసం నిరీక్షించారు. ఏక కాలంలో 15,941 మంది ఉపాధ్యాయులను నియమించిన ఈ శుభ సమయం రాష్ట్ర విద్యారంగంలో చిరస్థాయిగా మిగిలిపోతుందని ఉప ముఖ్యమంత్రి కల్యాణ్ "ఎక్స్" వేదికగా పవన్ తెలిపారు. ఎన్నికల్లో యువతకు ఇచ్చిన మాటకు కట్టుబడి మెగా డీఎస్సీ ద్వారా వారికి దారి చూపిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుంది. సిఎం చంద్రబాబు డీఎస్సీ నియామకాలపై తొలి సంతకం చేశారు. మంత్రి నారా లోకేష్ గారు ఉపాధ్యాయ నియామకాల ప్రక్రియను విజయవంతంగా ముందుకు తీసుకువెళ్లారు. ఈ ప్రక్రియలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ మనస్ఫూర్తిగా అభినందనలు తెలుపుతు న్నాను. ఆరోగ్యం సహకరించని దృష్ట్యా డిఎస్సీ నియామక పత్రాల ప్రదానం కార్యక్రమానికి నేను స్వయంగా హాజరు కాలేకపోయాను. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను తీర్చిదిద్ది వారి భవితకు బాటలు వేసే బృహత్తర బాధ్యత ఈ రోజు నియామక పత్రాలు అందుకుంటున్న ఉపాధ్యాయులపై ఉంది. మరొక్కసారి మెగా డీఎస్సీ - 2025లో ప్రతిభ చూపి ఉద్యోగ విధుల్లో చేరుతున్న ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.



గురువారం తిరుమలలో శ్రీవారి ధ్వజస్తంభానికి మొక్కుతున్న ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, సిఎం చంద్రబాబు

## కక్షసాధింపు చర్యలుండవు

>> తాను, ప్రస్తుత మంత్రులు, ఎమ్మెల్యేలు, సీనియర్ నేతలు అందరూ గత ప్రభుత్వ అరాచకాలకు బలయ్యారని, కేసుల వలయంలో ఇరుక్కుపోయారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ప్రజాస్వామ్యం గురించి పోరాడిన వారందరిపైనా కేసులు పెట్టారు. ప్రస్తుత స్పీకర్ అయ్యన్న పాత్రుడిపై అత్యాచార యత్నం కేసు కూడా పెట్టారు. గత పాలకుల ఆరాచకాలకు నేను మొదటి బాధితుడిని. నా మీద 17 కేసులు పెట్టారు. ఇది అరాచకానికి పరాకాష్ట" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. యువగళం పాదయాత్ర చేసిన మంత్రి లోకేష్ మీద కూడా కేసులు పెట్టారని గుర్తు చేశారు. అంగళ్లలో తనపై దాడి చేసి, మళ్లీ తనపైనే కేసులు పెట్టారని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజలతో మాట్లాడేం దుకు సమావేశం ఏర్పాటు చేసుకుంటే కరెంటు కట్ చేసి వేధించారు" అని దుయ్యబట్టారు. ఆ సమయంలో అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, బీసీ జనార్దన్ రెడ్డి, ధూళిపాళ్ల నరేంద్ర, జెసి ప్రభాకర్ రెడ్డి, పులివర్తి నాని, నిమ్మల రామానాయుడు, దేవినేని ఉమ, బీటెక్ రవి, కూన రవి వంటి నేతలందరిపైనా కేసులు పెట్టారని తెలిపారు. రఘురామకృష్ణరాజును అరెస్టు చేసినప్పుడు తాము నిద్రపోలేదని, అమరావతి రైతుల పాదయాత్రలో కూడా అడుగడుగునా అడ్డంకులు కల్పించారని గుర్తు చేశారు. రైతులు స్నానం చేసే బాత్రూములపై డ్రోన్లు ఎగరేశారని, పారిశ్రామికవేత్తలే భరించలేక రాష్ట్రం విడిచిపోయారని వ్యాఖ్యానించారు. గుంటూరు ఎంపీ గల్లా జయదేవ్ తన పరిశ్రమను పొరుగు రాష్ట్రానికి తరలించారని, రాజకీయాల నుంచే తప్పుకున్నారని చెప్పారు. గత పాలకులు ప్రవర్తించిన విధంగా మనం ప్రవర్తించకూడదు. తప్పు చేసిన వారెవరైనా శిక్ష తప్పదు. చట్టం ప్రకారం మాత్రమే చర్యలు తీసుకుంటాం" అని సిఎం స్పష్టం చేశారు. లా అండ్ ఆర్డర్ విషయంలో ఎలాంటి రాజీ లేదని, ప్రజల్లో భద్రతా భావన కలిగించేందుకు కూటమి కట్టుబడి ఉందని తెలిపారు. 'జైల్లో నా కదలికలు చూడ్డానికి కూడా డ్రోన్ ఎగరేశారు. అయినా ప్రజలు నాపై నమ్మకంతో నన్ను నాలుగోసారి సిఎం చేశారు. కక్ష రాజకీయాలు చేస్తే అధికారంలోకి వచ్చిన మొదటి రోజునే అరెస్టులు చేసేవాళ్లం' అని వ్యాఖ్యానించారు. 'రాష్ట్రంలో డ్రగ్స్ వ్యతిరేక ఉద్యమాన్ని చేపట్టాం. ఈగల్ టాస్క్ ఫోర్స్ ద్వారా గంజాయి, మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అరికడుతున్నాం. పొరుగు రాష్ట్రాల నుంచి కొంతమేర వస్తున్నా, కఠిన చర్యలు తీసుకుంటున్నాం' అని వివరించారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ 'మహిళలపై నేరాలు గతంతో పోలిస్తే 4.84 శాతం తగ్గాయి. వరకట్న మరణాలు 43శాతం తగ్గాయి. మహిళా హత్యలు 15శాతం తగ్గాయి. మహిళా ఆత్మహత్యలు 59శాతం తగ్గాయి. మహిళలపై సైబర్ వేధింపులు 17శాతం తగ్గాయి. వరకట్న వేధింపులు 25 తగ్గాయి. 343 మందికి శిక్షలు పడ్డాయి" అని వివరించారు. మహిళలపై నేరం జరిగితే 810 నిమిషాల్లోనే పోలీసులు ఘటనాస్థలికి చేరుకునేలా వ్యవస్థ ఏర్పాటు చేశాం. శక్తి టీమ్‌లను ఏర్పాటు చేశాం. సెక్సువల్ అఫెండర్లపై రౌడీషీట్లు తెరుస్తాం. వారి ఫోటోలను ఆన్‌లైన్‌లో పెట్టి ఎక్స్‌పోజ్ చేస్తాం. ఎవరైనా ఆడబిడ్డల జోలికి వస్తే అదే వారికి చివరి రోజు అవుతుంది" అని హెచ్చరించారు.

గత పాలకుల హయాంలో కేసులు, వేధింపులు, నేరస్థులకు అండ, ప్రజాస్వామ్యంపై దాడులు జరిగాయని సిఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం చట్టప్రకారం నడుస్తుందని, శాంతిభద్రతల పునరుద్ధరణ, సైబర్ క్రైమ్ నియంత్రణ, డ్రగ్స్ అరికట్టడం, మహిళల భద్రత వంటి అంశాల్లో కఠిన చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు,వివేకా హత్య కేసు విషయాన్ని ప్రస్తావిస్తూ ఆ ఘటన జరిగినప్పుడు క్రైమ్ సీన్‌లో శంకరయ్య ఉన్నాడు. వివేకా హత్య కేసులో ముఖ్యమంత్రిగా నన్ను ఏమార్చారు. శంకరయ్య ఒక సిఎంకు నోటీసులు పంపించటం అంటే ఎంత ధైర్యం చేసి ఉండాలి. క్రిమినల్స్‌తో కలిసి పోయి ముఖ్యమంత్రికే నోటీసు పంపించే స్థాయికి శంకరయ్య చేరుకున్నారు" అని మండిపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, ప్రస్తుతం ఫేక్ ప్రచారాలు, సైబర్ క్రైమ్స్ ఎక్కువయ్యాయి. 'పేటీఎం బ్యాచ్' లు పెద్ద ఎత్తున ఫేక్ ప్రచారాలు చేస్తున్నారు. వీరిని ఎక్కడఉన్నా తీసుకువస్తాం. ఈ వ్యవహారంపై కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేశాం" అని అన్నారు. సైబర్ ఫ్రాడ్స్ వల్ల కోట్ల రూపాయల నష్టం జరుగుతోందని, ఇడి, కస్టమ్స్ పేరుతో ప్రజలను మోసగిస్తున్నారని చెప్పారు. ఈ సమస్యను అరికట్టడానికి ప్రత్యేకంగా కార్యాచరణ ప్రారంభించామని తెలిపారు.

తప్పు చేసిన వారెవరైనా శిక్షతప్పదు. చట్టం ప్రకారం మాత్రమే చర్యలు తీసు కుంటాం" అని సిఎం స్పష్టం చేశారు. లా అండ్ ఆర్డర్ విషయంలో ఎలాంటి రాజీ లేదని, ప్రజల్లో భద్రతా భావన కలిగించేందుకు కూటమి కట్టుబడి ఉందని తెలిపారు. జైల్లో నా కదలికలు చూడ్డానికి కూడా డ్రోన్ ఎగరేశారు. అయినా ప్రజలు నాపై నమ్మకంతో నన్ను నాలుగోసారి సీఎం చేశారు. కక్ష రాజకీయాలు చేస్తే అధికారంలోకి వచ్చిన మొదటి రోజునే అరెస్టులు చేసేవాళ్లం" అని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ఓ ఉద్యమంగా డ్రగ్స్ నియంత్రణ కార్యక్రమాలు చేపడుతున్నాం.ఈగల్ టాస్క్ ఫోర్స్ ద్వారా గంజాయి, మాదక ద్రవ్యాలను కట్టడి చేస్తున్నాం డ్రగ్స్, గంజాయి పండించినా, స్మగ్లింగ్ చేసిన వ్యక్తులపై కేసులతో పాటు ఆస్తులు సీజ్ చేసేందుకు కూడా చర్యలు చేపట్టాంరాష్ట్రంలో గంజాయిని జీరో కల్టివేషన్ స్థాయికి తీసుకువచ్చాం. అయితే పొరుగు రాష్ట్రాల నుంచి కొంతమేర అక్రమంగా రవాణా అవుతోంది. సోషల్ మీడియా ద్వారా తీవ్రస్థాయిలో వేధింపులు చేస్తున్నారు.వ్యక్తుల ప్రతిష్టను దెబ్బతీసేలా ప్రయత్నాలు జరుగుతున్నాయి ప్రపంచ వ్యాప్తంగా పేటియం బ్యాచ్ లను పెట్టి ఫేక్ ప్రచారం చేయిస్తున్నారు ఈ వ్యవహారంపై క్యాబినెట్ సబ్ కమిటీ వేశాం. ఫేక్ ప్రచారాలు చేసే నేరస్తులు ప్రపంచంలో ఎక్కడున్నా తీసుకువస్తామన్నారు. మహిళలపై కించపరిచేలా పోస్టులు పెట్టి వేధింపులకు పాల్పడుతున్నారు. ఈ తరహా నేరాలపైసీరియస్‌గా వ్యవహరిస్తాం.. అలాగే రాష్ట్రంలో సైబర్ ఫ్రాడ్స్‌తో కోట్లలో నష్ట పోతున్నారు.. బాగా చదువుకున్న వ్యక్తులు కూడా సైబర్ ఫ్రాడ్స్ ఉచ్చులో పడి నష్ట పోతున్నారు. ఇడి కస్టమ్స్ అనే పేరు చెప్పి డబ్బులు కాజేస్తున్న పరిస్థితి ఉంది.. సైబర్ క్రైమ్స్, ఫ్రాడ్స్‌పై మోసపోవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను.. సైబర్ క్రైమ్ నియంత్రణకు ప్రత్యేకంగా కార్యాచరణ చేపట్టాం.. ఫోరెన్సిక్స్ ను కూడా బలోపేతంచేస్తున్నాం.. తోట చంద్రయ్య హత్యకేసుపై సిఐడి దర్యాప్తునకు ఆదేశించాం .. బాపట్లలో అమర్నాథ్ గౌడ్‌ను కాల్చేసిన ఘటనపైనా దర్యాప్తు జరుగుతోందన్నారు.పౌరులు భద్రంగా ఉండాలంటే శాంతిభద్రతలు పటిష్టంగా ఉండాలి. గత పాలకుల హయాంలో జరిగిన అరాచకాలను ఇంకా జీర్ణించుకోలేకపో తున్నాం నేరస్థులను నియంత్రించి శాంతిభద్రతలను కాపాడుకోవాలి. ముఖ్యమంత్రిగా ఎప్పుడున్నా శాంతిభద్రతల విషయంలో ఎప్పుడూ రాజీ పడలేదు. రాష్ట్ర ప్రజలు, ఎన్డీఏ కార్యకర్తలు అంతా గత పాలకుల చేతుల్లో బాధితులే, శాంతిభద్రతల్ని పూర్తిస్థాయిలో నిర్వహించే బాధ్యత కూటమి ప్రభుత్వానిదే అన్నారు.

## అశాంతిని సృష్టిస్తారా?

>> సభ్యులు వెళ్లిపోతే.. ఆయన తనకు నెంబర్‌లేదని సభకు వచ్చి ప్రతిపక్షనేతగా రాజీనామా ఇచ్చేశారు. ఇప్పుడు నెంబర్ లేకుండా నాకెందుకు ఇవ్వరు అంటున్నారు. చివరకు నాపై హైకోర్టుకువెళ్లారు.... ఇప్పుడు సుప్రీం కోర్టుకు వెళ్లారు. నేను ఎక్కువ మాట్లాడలేను.. అయినా మాట్లాడాలి అనిపించింది. పిల్లల భవిష్యత్తు.. రాష్ట్ర భవిష్యత్త కోసం అందరూ పనిచేయాలి' అని స్పీకర్ వ్యాఖ్యానించారు. శాసనసభలో రాష్ట్రంలో శాంతి భద్రతలు అంశంపై చర్చను గురజాల ఎమ్మెల్యే యరపతి నేని శ్రీనివాసరావు ప్రారంభించారు. గత ప్రభుత్వ హయాంలో రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేశారని విమర్శించారు. సామాన్య ప్రజల ప్రాథమిక హక్కులను హరించారని మండిపడ్డారు. పల్నాడులో రాజకీయ కక్షతో హత్యలు చేశారని గుర్తుచేశారు. చంద్రయ్యను పట్టపగలు నడి రోడ్డుపై హతమార్చారని తెలిపారు. అందుకనే వైఎస్సార్సీ ప్రభుత్వాన్ని ప్రజలు మట్టి కరిపించారంటూ యరపతినేని వ్యాఖ్యలు చేశారు.

## వాయు గుండం

>> కేంద్రం పేర్కొంది. శనివారం వరకు భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. సముద్రం అలజడిగా మారిన నేపథ్యంలో ఆదివారం వరకు మత్స్యకారులు వేటకు వెళ్లరాదని హెచ్చరికలు జారీ చేసింది. మంగళవారం ఉదయం నుంచి బుధవారం ఉదయం వరకు శ్రీకాకుళం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు, విజయనగరం తదితర జిల్లాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసాయి. అత్యధికంగా శ్రీకాకుళం జిల్లాలోని రణస్థలంలో 89.7 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

## ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, సిఎం చంద్రబాబు
# తిరుమలేశుని దర్శనం

**తిరుమల, సెప్టెంబరు 25ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుప్రజలందరూ ఆరోగ్యంగా, సంతోషంగా, సంతృప్తిగా జీవించాలని ఆకాంక్షిస్తూ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని భారత ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్, సిఎం చంద్రబాబునాయుడు ప్రార్థించారు. తిరుమల పవిత్రతను కాపాడే ఆవశ్యకతను ప్రజల్లో విస్తరించాలన్నారు. ఇందుకు టిటిడితోబాటు శ్రీవారిసేవకులు కూడా ముందుండాలని సిఎం చంద్రబాబు కోరారు. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో రెండవరోజు గురువారం ఉదయం ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ దంపతులు, కుటుంబంతో కలసి సిఎం చంద్రబాబునాయుడు ఆలయం వద్దకు చేరుకున్నారు. ఆలయ మహద్వారం వద్ద టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, బోర్డుసభ్యులు భానుప్రకాశ్ రెడ్డి, దివాకర్‌రెడ్డి, నరేశ్, పనబాకలక్ష్మి, టిటిడి ఇఒ అనిల్‌కుమార్ సింఘాల్, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు ఆలయ సాంప్రదాయంతో ఇస్తికఫాల్‌తో స్వాగతంపలికారు. ఆలయం లోపలకు చేరుకున్న వీరివురూ తొలుత ధ్వజస్తం భానికి నమస్కరించారు. ఆనందనిలయంలో శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకులు మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, సిఎం చంద్రబాబు, ఇఒ సింఘాల్‌కలసి శ్రీవారితీర్థప్రసాదాలు అందజేశారు. స్వామివారి చిత్రపటం, శేషవస్త్రంతో సత్కరించారు. దేవదేవుని దర్శనంచేసుకోవడం ఆనందంగాఉందని రాధాకృష్ణన్ అనుభూతి చెందారు.

## అసెంబ్లీకి ఎమ్మెల్యేల గైర్హాజరుపై సిఎం సీరియస్

**విజయవాడ,సెప్టెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు కొనసాగుతున్నాయి. ఈ సమయంలో ఎమ్మెల్యేలు వ్యవహరిస్తున్న తీరుపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అసెంబ్లీ సమావేశాలకు లేటుగా హాజరై.. కొద్దిసేపు సభలో ఉండి.. ఆ వెంటనే ఎమ్మెల్యేలు తిరిగి వెళ్లిపోతున్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గమనించి.. వారిపై సీరియస్ అయ్యారు. గురువారం అసెంబ్లీ ప్రారంభమయ్యే సమయానికి.. సభలో కేవలం 30 మంది ఎమ్మెల్యేలు మాత్రమే ఉన్నారు. ఈ విషయాన్ని సిఎం చంద్రబాబు గమనించి.. ఎమ్మెల్యేల హాజరుపై చీఫ్ విప్ జివి ఆంజనేయులును ఆరా తీశారు. ఆయన వెంటనే అసెంబ్లీలోని విప్‌లను అప్రమత్తం చేశారు. దీంతో అప్పటికప్పుడు అసెంబ్లీకి హాజరుకావాలంటూ సుమారు 15 మంది ఎమ్మెల్యేలను ఆదేశించారు. అలాగే ఈ అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాని ఎమ్మెల్యేలకు సైతం విప్‌లు ఫోన్లు చేసి ఎందుకు హాజరు కాలేదంటూ ప్రశ్నిస్తున్నారు. ప్రజా సమస్యలు.. రాష్ట్రాభివృద్ధిపై చర్చించేందుకు అసెంబ్లీ చక్కటి వేదిక అని సిఎం చంద్రబాబు నాయుడు నమ్ముతారు. అందుకే ఆయన ఈ సమావేశాలకు క్రమం తప్పకుండా హాజరువుతారు. ఆ క్రమంలోనే అసెంబ్లీ సమావేశాలకు హాజరుకావాలంటూ వైఎస్సార్సీ అధినేతతోపాటు ఆ పార్టీ ఎమ్మెల్యేలకు ఆయన కీలక సూచన చేశారు. అలాంటిది ఎమ్మెల్యేలు సైతం అసెంబ్లీ సమావేశాలకు ఇలా వచ్చి అలా వెళ్లిపోవడం పట్ల ఆయన తీవ్ర అసహనం వ్యక్తంచేశారు.

## సిబిఎన్ అంటే డిఎస్సీ, డిఎస్సీ అంటే సిబిఎన్
### మెగా డిఎస్సీ నియామక పత్రాల అందజేత కార్యక్రమంలో మంత్రి లోకేష్

**విజయవాడ,సెప్టెంబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** మెగా డిఎస్సీ నియామక పత్రాల అందజేత కార్యక్రమం పండుగ వాతావరణంలో జరిగింది. సుమారు 15,941 మంది విజేతలకు నియామక పత్రాలు అందజేసిన ఈ కార్యక్రమంలో సిఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారా లోకేశ్ మాట్లాడుతూ మెగా డిఎస్సీని మెగా హిట్‌గా నిలిపిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. డిఎస్సీపై 106 కేసులు వేశారు. అయినా కేవలం 150 రోజుల్లోనే నియామక పత్రాలు అందించగలిగాం. ఇది కూటమి ప్రభుత్వ సంకల్పానికి నిదర్శనం" అని లోకేశ్ అన్నారు. ప్రతీ ఏటా డిఎస్సీ తప్పనిసరిగా నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. నవంబర్‌లో టెట్ పరీక్ష నిర్వహించనున్నట్టు ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్‌లో 15 డిఎస్సీలు జరిగితే అందులో 14 టిడిపి హయాంలోనే జరిగాయి. ఇప్పటివరకు 2 లక్షల మందికి పైగా టీచర్లను నియమించిన ఘనత మా పార్టీదే. అందుకే సిబిఎన్ అంటే డిఎస్సీ, డిఎస్సీ అంటే సిబిఎన్" అని లోకేష్ వ్యాఖ్యానించారు. యువగళం పాదయాత్ర సమయంలో నిరుద్యోగ యువతతో కలిసినప్పుడు డిఎస్సీ హామీ ఇచ్చామని, అధికారంలోకి వచ్చిన వెంటనే సిఎం చంద్రబాబు మొదటి సంతకం మెగా డిఎస్సీపై చేశారని గుర్తు చేశారు. మన దేశంలో ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి, ఫిన్లాండ్, సింగపూర్ వంటి దేశాలకు పంపి వారి విద్యా విధానాలను అధ్యయనం చేయించేలా సిఎం గారిని కోరాను. ప్రపంచానికి ఆదర్శంగా నిలిచేలా ఆంధ్ర మోడల్ ఎడ్యుకేషన్‌ను చూపిద్దాం" అని తెలిపారు. మెగా డిఎస్సీ విజయవంతం కావడానికి అధికారులు, ఉపాధ్యాయులు, మా టీమ్ అందరూ కష్టపడ్డారు. అందుకే ఇది మెగా హిట్ అయ్యింది. గత అయిదేళ్లలో ఒక్క టీచర్‌ని కూడా నియమించకుండా నిరుద్యోగుల మనోభావాలను వైఎస్సార్సీపీ దెబ్బతీసింది, కూటమి ఇచ్చిన హామీని నెరవేర్చింది" అని తెలిపారు. అంతకుమందు ఉపాధ్యాయులతో జరిగిన ముఖాముఖి కార్యక్రమంలో చంద్రబాబుతో కలిసి లోకేశ్ పాల్గొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా కొత్తగా నియామక పత్రాలు పొందిన టీచర్లతో ముఖాముఖి నిర్వహించారు. "రాష్ట్రంలో ఇప్పటివరకు ఎంతమంది ముఖ్యమంత్రులు ఉన్నా, ఇంతమంది టీచర్లను నియమించింది నేనే. విద్యా రంగాన్ని ఎప్పటికీ నిర్లక్ష్యం చేయలేదు" అని సిఎం స్పష్టం చేశారు. మొదటి సూపర్ సిక్స్‌లో భాగంగా యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలనే సంకల్పాన్ని గుర్తుచేశారు.

## యేటా డిఎస్సీ నోటిఫికేషన్

>> యాల కల్పన చేపడుతున్నామని తెలిపారు. టీచర్ల బదిలీల చట్టంతో పారదర్శకంగా ఒక్క ఫిర్యాదు కూడా లేకుండా బదిలీలు పూర్తి చేశామని గుర్తు చేశారు. తల్లికి వందనం కింద ఎంత మంది పిల్లలున్నా ప్రతి ఒక్కరికి రూ.15 వేలు చొప్పున ఇచ్చామని వెల్లడించారు. భవిష్యత్తులో విద్యా రంగంలో ఎలాంటి మార్పులు రాబోతున్నాయోననేది టీచర్లు ఊహించగలగాలని తెలిపారు. మారిన పరిస్థితులకు అనుగుణంగా టీచర్లు అప్డేట్ అవుతూ ఉండాలన్నారు. తాను నిత్య విద్యార్థినన్న చంద్రబాబు ఎప్పుడు కొత్త విషయాలు నేర్చుకుని ప్రజలకు ఉపయోగపడతా యనుకుంటే వాటిని అమలు చేస్తానన్నారు. 2019-24 మధ్య కాలం విద్యా వ్యవస్థకు ఓ శాపం అన్నారు. 10 లక్షల మంది పిల్లలు ప్రభుత్వ స్కూళ్ల నుంచి ప్రైవేట్ స్కూళ్లకు వెళ్లిపోయారని తెలిపారు. ఏపీ విద్యా రంగాన్ని 19వ స్థానానికి దిగజార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. సూపర్ సిక్స్ హామీల్లో మొదటి హామీ యువతకు 20 లక్షల ఉద్యోగాలివ్వడమే. దాంట్లో భాగంగా మెగా డిఎస్సీపై తొలి సంతకం చేశాను. మెగా డిఎస్సీని సూపర్ హిట్ చేశారు. ఉద్యోగం సంపాదించాలన్న మీకోరిక తీరింది... పేదరికం లేని సమాజం చూడాలనేది నా కోరిక. పేదరికంలేని సమాజాన్ని చూడాలంటే... విద్యతోనే సాధ్యం.. దాన్ని టీచర్లే నెరవేర్చాలి. మగవాళ్లకంటే మహిళలే మంచిగా చదువు చెప్పగలరు. ఇంటిని కూడా మహిళలే చక్కగా తీర్చిదిద్దుతారు. అందుకే సంక్షేమ కార్యక్రమాలు అందించే విషయంలో మహిళలకే ఎక్కువగా ప్రాధాన్యం ఇస్తున్నాం. మహిళలకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు తెచ్చాం. స్త్రీ శక్తి ద్వారా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాం. దీపం పథకం అమలు చేస్తున్నాం. తల్లికి వందనం కింద ఎంత మంది పిల్లలున్నా.. వారందరికీ రూ. 15 వేల చొప్పున తల్లుల ఖాతాల్లో డబ్బులు వేస్తున్నాం. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయింది. ప్రధాని సూపర్ జీఎస్టీ తెచ్చారు... ధరలు తగ్గించారు. దసరా, దీపావళి పండుగలను ఆనందంగా జరుపుకోవాలి. అభివృద్ధితో ఉద్యోగాలు వస్తాయి... ఆదాయం పెరుగుతుంది.. సంక్షేమం సజావుగా సాగించవచ్చు." అని చంద్రబాబు అన్నారు.విద్యా రంగాన్ని ఎప్పుడూ నిర్లక్ష్యం చేయలేదు. తొలిసారిగా సీఎం అయినప్పటి నుంచి విద్య పైనే ఎక్కువ శ్రద్ధ పెట్టాను. ఐటీ చదవమని ఆ రోజుల్లో చాలా మందికి చెప్పాను... కొందరు నా మాటపై నమ్మకంతో పట్టణాలకు వచ్చి చదువుకున్నారు. ఆరోజు చక్కగా చదువుకున్న వారు... ఇప్పుడు విదేశాలకు వెళ్లారు.. బాగా స్థిరపడ్డారు. రాష్ట్రంలో ముఖ్య మంత్రులందరూ కలిసి ఎంత మంది టీచర్లను నియమించారో... నేను ఒక్కడినే అంత మంది టీచర్లను నియమించాను. ఇదీ నేను విద్యా రంగానికి ఇచ్చే ప్రాధాన్యత. విద్యా రంగాన్ని నేను ఎప్పుడూ అశ్రద్ధ చేయలేదు.. నిర్లక్ష్యం చూపలేదు. టీచర్లుగా బాధ్యతలు తీసుకున్న మీరంతా బాగా పని చేయాలి... మంచి పేరు తీసుకురావాలి. విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తెచ్చేలా టీచర్లంతా పని చేయాలి. విద్యా రంగంలో సంస్కరణలు తెస్తున్నాం... సన్న బియ్యంతో రుచికరమైన మధ్యాహ్న భోజనం అందిస్తున్నాం. పేరెంట్‌టీచర్ మీటింగులు నిర్వహిస్తున్నాం. మన బడిమన భవిష్యత్ పేరుతో మౌలిక సదుపాయాల కల్పన చేపడుతున్నాం. టీచర్ల బదిలీల చట్టంతో పారదర్శకంగా ఒక్క ఫిర్యాదు కూడా లేకుండా టీచర్ల బదిలీలు పూర్తి చేశాం. నారా లోకేష్ నో బ్యాగ్ డే విధానం తెచ్చారు... ఇది వినూత్నంగా ఉంది. స్కూళ్లు తెరిచేలోగానే స్కూల్ కిట్లు, పుస్తకాలు ఇచ్చాం." అని ముఖ్యమంత్రి చెప్పారు.విలువలతో కూడిన విద్యను అందించేలా టీచర్లంతా పని చేయాలి. పిల్లల్లో నైతిక విలువలను పెంచేలా టీచర్లు పాఠాలు చెప్పాలి. పిల్లల్లో నైపుణ్యాలు పెంచే బాధ్యత టీచర్లు తీసుకోవాలి. భవిష్యత్తులో విద్యా రంగంలో ఎలాంటి మార్పులు రాబోతున్నాయోననేది టీచర్లు ఊహించగలగాలి. మారిన పరిస్థితులకు అనుగుణంగా టీచర్లు అప్డేట్ అవుతూ ఉండాలి. నేను నిత్య విద్యార్థిని... కొత్త విషయాలు నేర్చుకుంటాను.. ప్రజలకు ఉపయోగపడే అంశాలు ఉంటే వాటిని అమలు చేస్తాను. కూటమి ప్రభుత్వం వచ్చాకే విద్యా వ్యవస్థలో మార్పులు వచ్చాయి. నో అడ్మిషన్లు బోర్డులు పెట్టే స్థాయికి ప్రభుత్వ పాఠశాలలను తెచ్చారు... ఇది మరింతగా పెరగాలి. విద్యా శాఖ కఠినంగా ఉంటుందని చెప్పాను.. అయినా లోకేష్ ఛాలెంజ్ గా తీసుకున్నారు. ప్రాథమిక విద్య బాగుంటే ఉన్నత చదువులు అద్భుతంగా ఉంటాయి.. దీంతో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకెళ్తుంది." అని సిఎం వివరించారు.

ఏపీలో ఓ చేతకాని పక్షం ఉంది. ఆ చేతకాని పక్షం మంచి చేయదు. మంచి జరుగుతుంటే ఓర్వలేదు. డీఎస్సీని అడ్డుకునేందుకు 106 కేసులు వేశారు. కానీ ఇబ్బందులను అధిగమించి డీఎస్సీ నిర్వహించాం. పోస్టింగుల కోసం పైరవీలు చేసే పరిస్థితి గతంలో ఉండేది. కానీ టిడిపి ప్రభుత్వంలో ఎప్పుడూ ప్రతిభ ఆధారంగానే పోస్టింగులు ఇచ్చాం. 201924 మధ్య కాలం విద్యా వ్యవస్థకు ఓ శాపం. 10 లక్షల మంది పిల్లలు గత పాలకుల హయాంలో ప్రభుత్వ స్కూళ్ల నుంచి ప్రైవేట్ స్కూళ్లకు వెళ్లిపోయారు. ఏపీ విద్యా రంగాన్ని 19వ స్థానానికి దిగజార్చారు. ఇంగ్లిష్ మీడియం పేరుతో ప్రాథమిక విద్యా వ్యవస్థను నాశనం చేశారు. తెలుగు మీడియంను రద్దు చేశారు. ఇంగ్లిష్ మీడియం అంటూ కొంద రిని రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు. రాజకీయాల కోసం విద్యార్థుల జీవితాలతో ఆడుకున్నారు." అని ముఖ్యమంత్రి విమర్శించారు.

గతంలో జరిగిన కార్యక్రమాలన్నింటికంటే భిన్నంగా జరిగిన ఈ సభలో కొత్తగా నియమితులైన టీచర్లతో సిఎం ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తనను రాజకీయాల్లో ప్రోత్సహించిన ఎకనామిక్స్ ప్రొఫెసర్ డీఎల్ నారాయణను ముఖ్యమంత్రి గుర్తు చేసుకున్నారు. పిల్లలను ప్రోత్సహిస్తే.. ఎంతటి కష్టమైన పనిని అయినా... సులభంగా సాధిస్తారని సిఎం చెప్పారు.

## వారం - వర్జ్యం

26-09-2025, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆశ్వయుజ మాసం, దక్షిణాయణం
శరద్ ఋతువు, శుక్లపక్షం
చవితి ఉ.9.33
విశాఖ రా.10.09
వర్జ్యం : రా.2.38-4.26
దు.ఉ.8.23-9.11, మ.12.24-1.12
శుభసమయం : ఉ.6.30-7.15, సా.6.30-7.15
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** సుదూర ప్రాంతాలలోని మీ ఆత్మీయుల సహాయసహకారాలు అందుకుంటారు.

**వృషభం:** కుటుంబ అవసరాలను దృష్టిలో ఉంచుకొని పొదుపు పథకాలపై దృష్టి సారిస్తారు.

**మిథునం:** విమర్శలను లెక్క చేయక మీ ఆలోచనలకు రూపకల్పన చేస్తారు.

**కర్కాటకం:** జీవిత భాగస్వామితో సంయమనం పాటించడం వలన లాభ పడుతారు. ఫలితాలు కూడా లాభసాటిగానే ఉంటాయి.

**సింహం:** చేపట్టిన వ్యవహారాలలో నిదానం అవసరం. రుణాలు కొంతవరకు తీరుస్తారు.

**కన్య :** పెద్దలతో మాట్లాడేటప్పుడు సంయయనం పాటించండి. వివాహ యత్నాలు ఫలిస్తాయి.

**తుల :** ఉద్యోగులు అదనపు బాధ్యతలు మోయాల్సి ఉంటుంది. వాహనసౌఖ్యం పొందుతారు.

**వృశ్చికం:** కుటుంబసభ్యులతో కలిసి శుభకార్యాలలో పాల్గొంటారు. వస్తు, వస్త్రాల లాభాలు పొందుతారు.

**ధనుస్సు:** దూరపు బంధువుల రాక ఆనందం కలిగిస్తుంది. కళలు, రాజకీయ రంగాలలోని వారికి విదేశీ పర్యటనలు వుంటాయి.

**మకరం:** నూతన పెట్టుబడులకు అనుకూలంగా ఉంటుంది. అవకాశాలు వెతుక్కుంటూ వస్తాయి.

**కుంభం:** పాత మిత్రుల నుండి కీలక సమాచారం అందుకుంటారు. ఉద్యోగ యత్నాలు ఫలిస్తాయి.


**మీనం :** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. దూర ప్రాంతాల నుండి శుభవార్తలు అందుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## డిజిటల్‌బుక్ చూపిస్తాం

>> ఉపయోగపడే వైద్య కళాశాలలకు రూ.5వేల కోట్లు పెట్టేందుకు చంద్రబాబు తన దగ్గర డబ్బు లేదంటున్నారు'అని జగన్ దుయ్యబట్టారు. ఏడాదిన్నరలోనే ప్రజా వ్యతిరేకతను ఈ స్థాయిలో కూడగట్టుకున్న చంద్రబాబుకు ప్రజల్లోకి వెళ్లే పరిస్థితి లేదని,ఎన్నికలు సజావుగా జరిగితే డిపాజిట్లు కూడా రావని ఆయనకు తెలుసని వ్యాఖ్యానించారు. అందువల్లే ఎన్నికలను సజావుగా జరగనివ్వరని,కాబట్టి మీరంతా గట్టిగా నిలబడాలని పార్టీ నేతలకు సూచించారు. నియోజక వర్గ,గ్రామస్థాయి వరకు పార్టీ అనుబంధ విభాగాల కమిటీలను నియమించి,వాటిలో సభ్యులందరికీ సంక్రాంతి నుంచి గుర్తింపుకార్డులు ఇస్తామన్నారు. అధికారంలోకి రాగానే తొలుత వారందరికీ మంచి చేస్తామని జగన్ వెల్లడించారు. అన్ని స్థాయిల్లోనూ పార్టీని బలోపేతం చేయాలని, కమిటీలు ఏర్పాటు చేయాలని సూచించారు. సంక్రాంతి నాటికి పార్టీ ఐడి కార్డు అందరికీ అందిస్తామని చెప్పారు. పార్టీలో తన హోదా గురించి ప్రతి కార్యకర్త గర్వంగా చెప్పుకునేలా చేస్తామని అన్నారు. కార్యకర్తలందరి డేటా తన వద్ద ఉందని, పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత వాళ్లకు మంచి చేస్తామని, అందరికీ మేలు జరుగుతుందని అన్నారు. కష్టసమయాల్లో కార్యకర్తలు పార్టీని భుజాన వేసుకున్నారని వివరించారు. అలాంటి వారి గుర్తింపు కోసమే ఐడి కార్డులు ఇస్తున్నామని చెప్పారు. ప్రతి అభ్యర్థి గెలవాలన్న ధ్యేయంతో అందరూ పనిచేయాలని సూచించారు. అన్యాయాలను రికార్డు చేసేందుకు వైఎస్సార్సీ డిజిటల్ బుక్ అందుబాటులోకి వచ్చిందని వివరించారు. పోర్టల్, ఐవిఆర్ఎస్ పద్ధతిలో ఫిర్యాదు చేయొచ్చని, లేదా 040-49171718 నెంబరు ద్వారా రికార్డు చేయొచ్చని పేర్కొన్నారు. వైఎస్సార్సీ అధికారంలోకి రాగానే ఫిర్యాదులపై విచారించి చట్ట ప్రకారం కారకులను శిక్షిస్తామని, బాధ్యులు ఎక్కడున్నా వదిలిపెట్టబోమని, రిటైర్ అయినా రప్పిస్తామని హెచ్చరించారు. రెడ్‌బుక్ అనేవారికి డిజిటల్ బుక్ ఎలా ఉంటుందో చూపిస్తామని తెలిపారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమాలు కొనసాగుతాయని, బుద్ధి జ్ఞానం ఉంటే గవర్నమెంటు కళాశాలలను ప్రైవేటీకరిస్తారా? అని ప్రశ్నించారు. అమరావతిలో మొదటిదశ మౌలిక సదుపాయాలకు రూ.లక్ష కోట్లు ఖర్చవుతుందని చంద్రబాబు చెప్పారని, రెండోదశ మౌలిక సదుపాయాలకు మరో రూ.లక్ష కోట్లు ఖర్చవుతుందని అన్నారు. డబ్బులు లేకపోయినా రూ.లక్షల కోట్లు ఖర్చు చేస్తామని ప్రచారం చేస్తూ వెనుకబడిన ప్రాంతాలకు అన్యాయం చేస్తున్నారని పేర్కొన్నారు. అదే సమయంలో మెడికల్ కళాశాలలకు రూ.5 వేల కోట్లు ఖర్చు చేయలేమని అంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# జగన్ హయాంలో సినీ పరిశ్రమకు అవమానం
## ఎవరు మాట్లాడారు?: ఎమ్మెల్యే బాలకృష్ణ



**విజయవాడ,సెప్టెంబరు 25.ప్రభాతవార్తప్రతినిధి:** జగన్ హయాంలో సినీ ప్రముఖులకు అవమానం జరిగితే గట్టిగా ఎవ్వరూ అడగలేదని అసెంబ్లీలో ఎమ్మెల్యే, ప్రముఖ నటుడు నందమూరి బాలకృష్ణ వ్యాఖ్యానించారు.గత ప్రభుత్వం నుంచి తనకు ఆహ్వానం వచ్చినా తాను పట్టించుకోలేదన్నారు. అప్పట్లో సంస్కారం లేని వ్యక్తుల గురించి ప్రత్యేకంగా వివరించాల్సిన పని లేదన్నారు. అసెంబ్లీలో గురువారం హిందూపురం శాసన సభ్యుడు బాలకృష్ణ జగన్ ప్రభుత్వంలో సినీ ప్రముఖులకు అవమానం జరిగిందంటూ సభలో ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్‌చేసిన వ్యాఖ్యలను ఉద్దేశించి బాలకృష్ణ ఆవేశంగా ప్రసంగించారు. ఆ రోజు సినీ ప్రముఖులను జగన్ కలిసేందుకు ఇష్టపడకపోతే.. చిరంజీవి గట్టిగా ఆడిగాక జగన్ సినీ ప్రముఖులను కలిశారన్న కామినేని వ్యాఖ్యలతో బాలయ్య ఏకీభవించలేదు. కామినేని మాటలకు అభ్యంతరం వ్యక్తం చేసిన బాలకృష్ణ.. ఆ రోజు గట్టిగా అడిగిన వారెవ్వరూ లేరని సభకు స్పష్టం చేశారు. ఆ సైకోని కలిసేందుకు తనకు ఆహ్వానం వచ్చినా వెళ్లలేదన్న విషయాన్ని బాలకృష్ణ గుర్తు చేశారు. చిరంజీవిని అవమానించారని అనడం వరకూ వాస్తవమేనన్నారు.ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో నా పేరు తొమ్మిదో స్థానంలో ముద్రించారు. అది చూసిన వెంటనే నేను అభ్యంతరం వ్యక్తం చేశాను. ఎవరు ఈ విధంగా రాశారో కూడా ప్రశ్నించాను. ఏ తప్పు జరుగుతున్నా, అసెంబ్లీకి స్పష్టత ఇవ్వాలనే నేను స్పందించాను" అని తెలిపారు. అసెంబ్లీలో తన వ్యాఖ్యలను అపార్థం చేసుకోకూడదనే ఉద్దేశంతో ఏదైనా తప్పుగా మాట్లాడి ఉంటే క్షమించండి. నా ఉద్దేశం స్పష్టత ఇవ్వడం మాత్రమే" అని బాలకృష్ణ సభను కోరారు. ఈ వ్యాఖ్యలతో అసెంబ్లీలో వాతావరణం కాసేపు వేడెక్కింది. సినీ రంగానికి చెందిన సమస్యలను ఎప్పుడూ ముందుకు తెస్తానని ఆయన చెప్పకనే చెప్పారు. మొత్తం మీద, జగన్ పాలనలో సినీ ప్రముఖులకు జరిగిన అవమానం అసెంబ్లీలో మళ్లీ చర్చనీయాంశమైంది.

26-09Pg3exHMNWJQETCB 3RD GO_26-09Pg3exHMNWJQETCB.qxd 9/26/2025 12:01 AM Page 1



# తిరుమల సమాచారం

## భక్తులకు మరింత అదనపు వసతి సంతోషం

### సాంకేతికతతో క్యూలైన్లనిర్వహణ అభినందనీయం

వెంకటాద్రినిలయం, ఐసిసి కేంద్రం ప్రారంభోత్సవంలో ఉపరాష్ట్రపతి, సిఎం



**తిరుమల, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనంమ కోసం ప్రపంచ నలుమూలల నుండి విచ్చేస్తున్న భక్తుల సంఖ్య రెట్టింపవుతున్న సమయంలో టిటిడి అధికారులు భక్తులకు మరింత అదనపు వసతి కల్పించడం సంతోషనీయమని ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్, సిఎం చంద్రబాబునాయుడు అన్నారు. 102కోట్లతో అధునాతన సదుపాయాలతో నిర్మించిన పిఎసి 5(వెంకటాద్రినిలయం)ను గురువారం ఉదయం టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, రాష్ట్రమంత్రులు నారా లోకేశ్, అనగాని సత్యప్రసాద్, టిటిడి ఈఓ అనిల్‌కుమార్ సింఘాల్‌తో కలసి ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్, సిఎం చంద్రబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి ఎలాంటి ముందస్తు బుకింగ్ లేకుండా తిరుమలకు వచ్చిన భక్తులకు ఇక్కడ వసతి కల్పిస్తారన్నారు. ఒకేసారి నాలుగువేలమంది భక్తులకు ఉచిత సౌకర్యం కల్పిస్తారు. 16 డార్మిటరీలు, 2,400 లాకర్లు, 24గంటలూ వేడినీటి సదుపాయం తదితర సౌకర్యాలతో యాత్రికుల వసతిసముదాయం ఉందన్నారు.

1,400మంది భక్తులకు ఒకేసారి అన్నప్రసాదాలు వడ్డించే రెండు హాళ్ళు ,కల్యాణకట్ట సదుపాయం కల్పించారన్నారు. వసతి గృహం బుకింగ్ కౌంటర్‌లోకి వెళ్ళిన ఉపరాష్ట్రపతి, సిఎం అక్కడే ఓ భక్తురాలికి తొలి వసతి బుకింగ్ టోకెన్‌ను అందించారు. ఈ ప్రాంగణంలోనే ఏర్పాటుచేసిన వ్యర్థాల నుండి డబ్బువచ్చే యంత్రాన్ని వారిరువురూ పరిశీలించారు. టిటిడి ఏర్పాటుచేసిన విధానం బావుందని ఉపరాష్ట్రపతి అభినందించారు. తిరుమల పోటులోనూ సాంకేతిక ఆధారిత యంత్రాలు అందుబాటులోకి రావడంతో భక్తులకు నాణ్యత ప్రసాదాలు తక్కువ సమయంలో ఎక్కువ ప్రసాదాన్ని సిద్ధం చేసే వీలుకలిగిందన్నారు.

# గత ప్రభుత్వం పోలీసులను అతిగా ఉపయోగించింది

**- రాష్ట్రంలో నేరాలు 16 శాతం మేరకు తగ్గాయి**

**- రాజకీయ ముసుగులో ఉన్న నేరగాళ్లు సోషల్ మీడియాలో రెచ్చిపోతున్నారు**

**హోం మంత్రి అనిత**

**విజయవాడ,సెప్టెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** పోలీసులను గత ప్రభుత్వ హయంలో అతిగా ఉపయోగించండం జరిగిందని హోం మంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు.వారి దుర్మార్గ విధానాల కారణంగా నిదర్శనంగానే జగన్ మోహన్ రెడ్డి 151 నుంచి 11 సీట్లకు పడిపోయారని అన్నారు. వైనాట్ 175 అన్న వారికి ప్రతిపక్ష హోదాకు ప్రజలు ఇవ్వలేదన్నారు.రాజకీయ ముసుగులో ఉన్న నేరగాళ్లు సోషల్ మీడియాలో రెచ్చిపోతున్నారని, వారి ఉన్మాదం పరిశ్రమల అభివృద్ధికే అడ్డంకిగా మారిందన్నారు. సీఎం, డిప్యూటీ సీఎం పట్ల విద్వేష ప్రచారం జరుగుతోందని, కొందరు కులపేర్లు మార్చుకుని అసభ్య పోస్టులు పెడుతున్నారని తెలిపారు. పవన్ కళ్యాణ్ కుమార్తెపైనా అసభ్యంగా మాట్లాడటం దారుణమని చెప్పారు. ఈ తరహా సోషల్ మీడియా నేరాలను అరికట్టేందుకు చట్టాల్లో మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందని హోం మంత్రి హితవు పలికారు. ఆర్థిక నేరాలు, డిజిటల్ నేరాల నియంత్రణకు మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేశామని తెలిపారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని హోం మంత్రి స్పష్టం చేశారు. ఏపీ శాసనసభలో శాంతిభద్రతలపై స్వల్పకాలిక చర్చ సందర్భంగా హోంమంత్రి అనిత మాట్లాడుతూ.. సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రి లోకేష్‌తో పాటు పలువురుపైనా పోలీసులను ప్రయోగించారని గుర్తుచేశారు. చాలా మందికి తాము ఎందుకు జైలుకు వెళుతున్నామో కూడా తెలియని పరిస్థితి అప్పట్లో ఉండేదన్నారు. శాంతిభద్రతలను కాపాడడానికి ఎంతో ప్రయత్నించామని... ఈ ఏడాది రాష్ట్రంలో 16 శాతం నేరాలు తగ్గాయని వెల్లడించారు. బలహీన వర్గాలు, మహిళలపై నేరాల సంఖ్య రాష్ట్రంలో తగ్గిందని సభకు తెలియజేశారు. విపరీతంగా గంజాయి పెరిగిపోయిందని.. గతంలో గంజాయి ఎక్కడ దొరికినా దాని మూలాలు రాష్ట్రంలోనే ఉండేవని.. చివరకు స్కూళు బ్యాగుల్లోకి కూడా గంజాయి చేరిపోయిందన్నారు. గత అయిదేళ్ల ప్రభుత్వంలో నిఘా విఫలం అయ్యిందని చెప్పడానికి కారణం గంజాయి విపరీతంగా పెరిగిపోవడమని వెల్లడించారు. లిక్కర్ రేటు పెరిగిపోవడంతో గంజాయిని చాలా మంది మత్తు కోసం ఆశ్రయించారని హోంమంత్రి తెలిపారు. సెబ్‌ను రద్దు చేసి ఈగల్ అనే వ్యవస్థను ఏర్పాటు చేసి ఐపీఎస్ అధికారితో పర్యవేక్షణ చేస్తున్నామని చెప్పారు. ఈరోజు గాంజా కల్టివేషన్ రాష్ట్రంలో జీరోకి చేరిందని పేర్కొన్నారు. జనవరి 1 నుంచి ఈరోజు వరకు 32 వేల కేజీల గాంజాను సీజ్ చేశామని సభలో వెల్లడించారు.



శాసనసభలో మంత్రి అనిత

మెడికల్ షాపులలో డ్రగ్స్‌కు సంబంధించినవి దొరుకుతున్నాయని సభ్యులు తమ దృష్టికి తెచ్చారని.. దీనికి వ్యతిరేకంగా ఆపరేషన్ గరుడా, ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ అని నడిపామని తెలిపారు. 40 వేల బడ్డీలపై రైడ్ చేశామని... ఆపరేషన్ చైతన్య, సంకల్పలను పాఠశాలల్లో నిర్వహిస్తున్నామన్నారు. గత అయిదేళ్ల మహిళల క్యారెక్టర్‌ను దిగజార్చి మాట్లాడారని మండిపడ్డారు. ఉమెన్, ఛైల్డ్ సేఫ్టీకి ఒక మహిళా ఐపీఎస్‌ను పెట్టి శక్తి యాప్‌ను ఏర్పాటు చేశామని అన్నారు. ఒక అమ్మాయి..

ఇబ్బందుల వల్ల రైలు పట్టాలవైపు వెళుతుంటే అది చూసిన వారు శక్తి బృందానికి సమాచారం ఇచ్చారని.. ఆ బృందం వెళ్లి ఆ అమ్మాయిని రక్షిస్తే ఆమె ఇప్పుడు డీఎస్సీ రాసి ఉద్యోగం సాధించారని హోంమంత్రి అనిత తెలియజేశారు. రాష్ట్రంలో నేరాల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని హోం మంత్రి తెలిపారు.

## వీణాపాణిగా హంసవాహనంపై మలయప్ప

**తిరుమల,సెప్టెంబర్ 25 ప్రభాత వార్తప్రతి నిధి:** శ్రీవారి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో గురువారం రాత్రి మలయప్పస్వామి వీణాపాణిగా భక్తులకు దర్శనమిచ్చాడు. సరస్వతీదేవి అలంకారంలో స్వామి



వారిని విశేషాభరణాలతో తీర్చిదిద్దిన ఆలయ అర్చకులు సాయంత్రం వాహనమండపం వద్దకు వేంచేపు చేశారు. అక్కడ హంసవాహనంపై మలయప్పకు కర్పూరహారతులిచ్చారు. వాహనం ముందు గజరాజులు, అశ్వాలు ఠీవిగా నడుస్తుండగా భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తించారు. వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ టిటిడి ఈఓ బోర్డుసభ్యులు, సివిఎస్ఓ మురళీకృష్ణ, ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం తదితరులు పాల్గొన్నారు.

# మోహిత్ ముందస్తు బెయిల్ రద్దు చేయండి

**'తుడా' ఛైర్మన్‌గా అధికార దుర్వినియోగం:**

**హైకోర్టుకు వివరించిన సిఐడి**

**ఆయన్ని కస్టడీలోకి తీసుకుని విచారిస్తామని వెల్లడి**

**విజయవాడ,సెప్టెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం ముడుపుల సొమ్మును తరలించడానికి తిరుపతి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (తుడా) వాహనాన్ని వినియోగించి,ఆ సంస్థ ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని సీఐడీ ఏపీ హైకోర్టుకు వివరించింది. సీఐడి తరపున హైకోర్టులో వాదనలు వినిపించారు. మార్చి 3,5 తేదీలలో వాహనం తిరుపతి పరిసరాల్లో తిరిగినట్లు లాగ్‌బుక్‌లో నమోదు చేశారని, వాస్తవానికి ఆ రోజుల్లో వాహనం హైదరాబాద్ వెళ్ళినటువంటి టోల్‌ప్లాజా సీసీ కెమేరాల్లో నమోదైందని చెప్పారు. వాస్తవానికి ఆ రోజుల్లో వాహనం హైదరాబాద్ వెళ్ళినట్లు టోల్‌ప్లాజా సీసీ కెమేరాల్లో నమోదైందని చెప్పారు. మద్యం ముడుపుల సొమ్మును తుడాకు సంబంధించి అధికార వాహనంలోఓ తరలించినట్లు గన్‌మెన్ మరికొందరు వాంగ్మూలం ఇచ్చారన్నారు. మోహిత్‌రెడ్డిపై పలు కేసులు పెండింగ్‌లో ఉన్నప్పటికీ ఎన్నికల అఫిడవిట్‌లో తప్పుడు సమాచారం ఇచ్చారన్నారు. చెవిరెడ్డి భాస్కరరెడ్డి ఆయన కుటుంబ సభ్యులకు చెందిన కంపెనీలకు 2022 నుంచి భారీగా సొమ్ము చేరిందన్నారు. సొమ్ము లావాదేవీలపై మోహిత్‌రెడ్డిని కస్టడీలోకి తీసుకొని విచారించాల్సిన అవసరం ఉందని, ముందస్తు బెయిలు పిటీషన్‌ను కొట్టేయాలనికోరారు.

## కృత్రిమ మేధస్సుసాంకేతికతతో గంటకు 5,500మంది భక్తులకు దర్శనం

- క్యూలైన్ల నిర్వహణ ఐసిసి కేంద్రం ప్రారంభంలో సిఎం చంద్రబాబు



**తిరుమల,సెప్టెంబర్ 25ప్రభాత వార్తప్రతినిధి:** తిరుమలకు వచ్చిన భక్తులు శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి వేచివుండే సమయం తగ్గించేలా అత్యుత్తమ విధానాన్ని టిటిడి అనుసరించడం మంచిదని సిఎం చంద్రబాబునాయుడు తెలిపారు. దీనివల్ల గంటకు 5,500 మంది భక్తులకు స్వామివారి దర్శనం చేయించే అవకాశం కలుగుతుందన్నారు. ఇప్పుడు నాలుగువేలమంది భక్తులకు దర్శనం చేయిస్తున్న టిటిడి అధికారులు ఇకపై ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటం రెడీ అనలటిక్స్,మెషిన్ లర్నింగ్ సాయంతో స్వామి దర్శనం కోసం నిరీక్షణలో ఎంతమంది భక్తులు ఉన్నారో గుర్తించి,అందుకు అనుగుణంగా క్యూలైన్ నిర్వహణ చేపడతారన్నారు. తిరుమలలోని వైకుంఠమ్ 1 క్యూకాంప్లెక్స్‌లో ఏర్పాటుచేసిన ఏఐ సాంకేతికత ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని గురువారం ఉదయం ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్,టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, బోర్డు సభ్యులు, మంత్రి నారాలోకేశ్,ఆనంరామనారాయణరెడ్డితో కలసి సిఎం చంద్రబాబునాయుడు ప్రారంభించారు.

ఈ సెంటర్‌ను ఆయన పరిశీలించి సాంకేతిక నిపుణులతో మాట్లాడారు. తిరుమలకొండపైకి నిషేధిత వస్తువులు తీసుకురాకుండా కూడా ఈ కమాండ్ కంట్రోల్ కేంద్రం నుండి నిశితంగా గమనించడం జరుగుతుందని నిపుణులు సిఎంకు వివరించారు. పవిత్రత,ఆధ్యాత్మికతకు ప్రాధాన్యతనిచ్చేలా ఈ కేంద్రం చక్కగా సేవలందించాలని సిఎం చంద్రబాబు సూచించారు.

# చిన్నశేషునిపై గురువాయూరు శ్రీకృష్ణుడు

**తిరుమల,సెప్టెంబర్ 25 ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో రెండవరోజు గురువారం ఉదయం మలయప్పస్వామి గురువాయూరు శ్రీకృష్ణుడుగా భక్తులకు అభయమిచ్చాడు. చేతిలో బంగారుపిల్లనగ్రోవి ,మరోచేతిలో బంగారు వెన్నగిన్నె, తలపై నెమలిఫించం ధరించి మలయప్పస్వామి ఐదుతలల చిన్నశేషునిపై ఆలయ మాడవీదుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చాడు. ఎల్లప్పుడూ శేషునిమీద శయనించే స్వామి మళ్లీ ప్రీతితో రెండవసారి శేషవాహనంపై దర్శనమివ్వడం సంప్రదాయం. ఉదయం 8గంటలకు నిత్యకైంకర్యాలు ముగించుకుని వాహనమండపంవద్ద ఐదుతలల చిన్నశేషవాహనంపై వేంచేపుచేసిన శ్రీమలయప్ప ప్రత్యేక పూజలందుకుని అక్కడ నుండి భక్తులకు అభయమిచ్చేందుకు ముందుకు సాగారు. చిన్నశేష వాహనం వాసుకిగా భావిస్తారు. వాహనం ముందు గజరాజులు, అశ్వాలు ఠీవిగా నడుస్తుండగా భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తించారు. శేషవాహనాన్ని దర్శిస్తే దుష్టశక్తుల వల్ల కలిగే దుష్ఫలితాలు తొలగి భక్తులకు కుండలినీయోగ సిద్ధించి సుఖశాంతులతో ఆనంద పరవశులవుతారని విశ్వాసం.

**- ఉపరాష్ట్రపతి,సిఎం చిన్నశేషవాహనంలో:** తిరుమల పర్యటనలోనే ఉన్న భారత ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్, సిఎం చంద్రబాబునాయుడు గురువారం ఉదయం చిన్నశేషవాహనసేవలో పాల్గొన్నారు. ఆలయం ముందు స్వామివారి ఆశీస్సులందుకుని పరవశులయ్యారు. ఆలయం ముందు నిరీక్షిస్తున్న భక్తులకు చంద్రబాబునాయుడు అభివాదం తెలియజేశారు. ఈ వాహనసేవలో పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్ స్వామి, ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ దంపతులు, సిఎం చంద్రబాబునాయుడు,



టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి ఈఓ అనిల్‌కుమార్‌సింఘాల్, బోర్డు సభ్యులు, సివిఎస్ఓ మురళీకృష్ణ,ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం తదితరులు పాల్గొన్నారు.

## కాత్యాయని మహామాయే! నవరాత్రి వేడుకల్లో దుర్గామాతకు పూజలు



**తిరుపతి,సెప్టెంబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** మొగలిచెర్ల అవధూత దత్తాత్రేయ మందిరంలో దేవీ నవరాత్రి మహోత్సవాల్లో గురువారం ఉదయం దుర్గామాతను కాత్యాయని దేవి అలంకారంలో భక్తులకు దర్శనం కల్పించారు. ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలయ నిర్వాహకులు, అర్చకులు వ్యవస్థాపక ధర్మకర్త పవనినాగేంద్రప్రసాద్ ,పవని విష్ణుకౌశిక్ అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

## స్వామి సేవలో రెండవరోజు సిఎం చంద్రబాబు

**తిరుమల, సెప్టెంబర్ 25 ప్రభాతవార్తప్రతినిధి:** ఇష్టదైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిని గురువారం ఉదయం మరోసారి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దర్శించుకున్నారు. సాలకట్ల బ్రహ్మోత్స వాల్లో బుధవారం రాత్రి స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించి, తిరుమలేశుని ఆశీస్సులందుకున్నారు. గురువారం ఉదయం ఉపరాష్ట్రపతితో కలసి మరోసారి ఆయన శ్రీవారిని దర్శించుకుని, ఆనందంతో కనిపించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.ఛైర్మర్ బిఆర్‌నాయుడు ,ఈఓ సింఘాల్ శ్రీవారి తీర్థప్రసాదాలు ,స్వామివారి చిత్రపటం అందించారు. ఆలయం వెలుపల భక్తులకు నమస్కరిస్తూ అభివాదం చేశారు.



# సూపర్ 'సిక్స్' రగడ

**- వైఎస్సార్సీ ఎమ్మెల్సీ వ్యాఖ్యలపై మండలిలో దుమారం**

**- సిఎంను కుప్పం ఎమ్మెల్యే అనడంపై టిడిపి సభ్యుల ఆగ్రహం**

**- వైఎస్సార్సీ సభ్యులు క్షమాపణ చెప్పాలని మంత్రుల డిమాండ్**

**సచివాలయం,సెప్టెంబర్ 25,ప్రభాతవార్త :** సూపర్ సిక్స్ హామీలు నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని వైసీపీ సభ్యుడు రమేష్ యాదవ్ ఆరోపణ చేశారు.ఛాలెంజ్‌పై చర్చించేందుకు కుప్పం ఎమ్మెల్యే సిద్ధమేనా అని సవాల్ విసిరారు.దీనితో కూటమి సభ్యులు వైసీపీ సభ్యుడు రమష్ యాదవ్ క్షమాపణలు చెప్పాలని టిడిపి ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు. సీఎం గా ఉన్న చంద్రబాబును కుప్పం ఎమ్మెల్యేగా మాట్లాడటం సీఎంను అగౌరపరచడమేనని మంత్రి కొల్లు రవీంద్ర మండిపడ్డారు.విపక్షనేత బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ వైసీపీ సభ్యుడు రమేష్ యాదవ్ మాట్లాడిన మాటలను సమర్థించారుజగన్‌ను పులివెందుల ఎమ్మెల్యే అని అంటున్నారని,ఆయన మాజీ ముఖ్యమంత్రి అని టిడిపి సభ్యులకు తెలియదా అంటూ బొత్స పేర్కొన్నారు.గౌరవం అనేది ఇచ్చి పుచ్చుకోవాలని సూచించారు.బొత్స వ్యాఖ్యలేను మంత్రుల అభ్యంతరం వ్యక్తంచేశారు.మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ వైసీపీ సభ్యుడు సీఎం చంద్రబాబును కుప్పం ఎమ్మెల్యే అని సంబోధించారని రికార్డులు పరిశీలించి వైసీపీ సభ్యుడితో క్షమాపణలు చెప్పించాలన్నారు.మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు సభా నాయకుడని ఆ విషయాన్ని వైసీపీ సభ్యుల ఎలామరిచిపోతారన్నారు.చైర్మన్ కొయ్యే మోషన్ రాజు రికార్డుల పరిశీల కోసం శాసనమండలి నివాయిదా వేశారు.మండలి ఛైర్మన్ మాట్లాడుతూ సభ్యుడు రమేష్ యాదవ్ మాటలు అభ్యంతరకరంగా ఉన్నాయన్నారు.సభ్యుడు వ్యాఖ్యలను రికార్డుల నుండి తొలగిస్తామన్నారు.కొత్తగా వచ్చిన ఎమ్మెల్సీలకు శిక్షణ ఇప్పించే ఏర్పాట్లు చేస్తామన్నారు.సభా నియమాలు,నిబంధనలపై అవగాహన కల్పిస్తామన్నారు. భీమవరంలో అవగాహన సదస్సు పెడదామని మంత్రులు, సభ్యులు రావాలన్నారు.సభ్యులకు ఏదైనా తెలియకపోతే నేర్చుకోవడంలో తప్పులేదన్నారు.సభ్యులు గౌరవంగా వ్యవహరించాలని కోరారు.సూపర్ సిక్స్‌లపై లఘుచర్చ రేపటికి వాయిదా వేసారు.

# తమిళనాడుకు తరలిస్తున్న వంద కిలోల గంజాయి పట్టివేత

**- మదురైకు అక్రమ రవాణా - శాంతిపురం వాసులు అరెస్ట్**



తమిళనాడు పోలీసులకు పట్టుబడిన నిందితులు

**కుప్పం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త** తమిళనాడు రాష్ట్రం మధురైకు అక్రమంగా వంద కిలోల గంజాయిని తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను తమిళనాడు రాష్ట్రం కృష్ణగిరి పోలీసులు అరెస్ట్ చేశారు. తమిళనాడు పోలీసులకు పట్టుబడిన వారిలో ఇద్దరు శాంతిపురం మండల వాసులు మరో తమిళనాడు వ్యక్తి ఉన్నట్లు సమాచారం. తమిళ పోలీసులు నిందితులను అదుపులో తీసుకుని గంజాయి, వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. ఈసంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన మేరకు వివరాలిలా.. శాంతిపురం మండలం కడపల్లి పంచాయతీకి చెందిన వేణుగోపాల్ గంజాయి అక్రమ రవాణాకు పాల్పడేవాడన్నారు. ఇతనిపై ఇదివరకే ఒడిషా రాష్ట్రంలో కేసులు నమోదై జైలుకు సైతం వెళ్లి వచ్చాడన్నారు. మధురై నుంచి ఇతనికి వంద కిలోల గంజాయి ఆర్డర్ రావడంతో వేణుగోపాల్, కడపల్లికి చెందిన హరికృష్ణ, తమిళనాడుకు చెందిన వెల్లపాండి అనే ముగ్గురు ఓ టాటా సుమో వాహనంలో గంజాయి తరలిస్తూ మరో టువీలర్‌లో మధురైకు వెళ్తున్నట్లు తెలిపారు. మార్గమధ్యంలో తమిళనాడు రాష్ట్రంకృష్ణగిరి జిల్లాలోని మహరాజకడై ప్రాంతంలో కృష్ణగిరి పోలీసులు అరెస్ట్ చేశారు. వంద కిలోల గంజాయితో పాటు సుమోవాహనం, టువీలర్‌ను తమిళనాడు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

కాగా శాంతిపురం మండలం ఎద్దులపల్లికి చెందిన మరో వ్యక్తి సైతం గతకొన్ని నెలల క్రితం గంజాయి తరలిస్తూ ఒడిషా ప్రాంతంలో పోలీసులకు పట్టుబడినట్లు సమాచారం.

## చిలకలూరిపేట జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం

## తండ్రి కూతురు దుర్మరణం

**చిలకలూరిపేట,సెప్టెంబర్25,ప్రభాతవార్త:** మండలంలోని జాతీయ రహదారిపై తాతపూడి వద్ద బుధవారం ఆర్ధరాత్రి దాటిన తరువాత జరిగిన రోడ్డు ప్రమాదంలో తిరుపతికి చెందిన జనరల్ సర్జన్ డాక్టర్ కేదర వెంకటకిషోర్ (42) వారి కుమార్తె అశ్విత (7) మృతిచెందారు. వివరాలు ఇలా ఉన్నాయి. డాక్టర్ కేదర వెంకటకిషోర్ తన భార్య డాక్టర్ అన్నాశ్వేత, కుమార్తె అశ్విత, మరో ముగ్గురు పిల్లలలో కలసి తిరుపతినుంచి గుంటూరుకు బుధవారం రాత్రి బయలుదేరారు. కాగా బుధవారం వేకువఝామున సమయంలో తాతపూడి గ్రామం వద్ద కారు డివైడర్‌ను ఢీకొట్టిన సంఘటనలో డాక్టర్ వెంకటకిషోర్, ఆయన కుమార్తె అశ్విత సంఘటనాస్థలంలోనే మృతిచెందారు. ఈ ప్రమాదంలో కారు ముందుబాగం పూర్తిగా దెబ్బతిన్నది. కాగా కారులో ప్రయాణిస్తున్న వెంకటకిషోర్ భార్య డాక్టర్ అన్నాశ్వేత మరో ముగ్గురు పిల్లలకు గాయాలు అయ్యాయి.


**AMARAVATI DEVELOPMENT CORPORATION LIMITED (ADCL)**
(CIN Number: U93000AP2015SGC105535), Email: ccdmc.amaravati@gmail.com, Website: https://adcl.in
54-15-1, Venkateswara Nagar, Ring Road, Vijayawada, NTR Dist, Andhra Pradesh-520008.

**E-PROCUREMENT TENDER NOTICE**
**No.09/HOD/UG&F/ADCL/2025-26, Dt. 22.09.2025**

| S.No | Name of the work | ECV |
|---|---|---|
| 1. | Greenery on the Central median of NH-16 - Kanaka Durgamma Varadhi – Peddakakani (20 kms) and one year maintenance. | Rs. 648.35 Lakh |

The above bid from Sl.No.1 can be downloaded on "ap e-procurement" portal from 26.09.2025 to 10.10.2025, 3.00 PM and due date for submission of Bid on 10.10.2025 up to 3.30 PM, bid opening is on 10.10.2025 @ 4.00 PM. Please refer to www.apeprocurement.gov.in for details. For any further clarifications contact Joint Director (i/c), ADCL Limited, Vijayawada, Mobile Number: 7095599512.

Sd/- Chairperson & Managing Director
ADCL, Vijayawada


## కమాండ్ కంట్రోల్ రూంను పరిశీలించిన డిజిపి హరీష్‌కుమార్ గుప్తా

**విజయవాడ క్రైం,సెప్టెంబరు 25,ప్రభాతవార్త** రాష్ట్ర డిజిపి హరీష్‌కుమార్ గుప్తా గురువారం ఆధునికంగా ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా దసరా,విజయవాడ ఉత్సవ్ కార్యక్రమాలకు సంబంధించి బందోబస్తు ఏర్పాట్లపై పోలీస్ కమాండ్ కంట్రోల్ నుండి పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సిసి కెమేరాల ద్వారా బందోబస్తు ఏర్పాట్ల గురించి కొత్తగా ఎఐ ఆధారిత కెమేరాల ఏర్పాట్ల గురించి,రద్దీ పెరిగిన సమయంలో తీసుకునే చర్యల గురించి,హోల్డింగ్ ఏరియాల గురించి, ట్రాఫిక్,పార్కింగ్ ఏర్పాట్ల గురించి సిపి రాజశేఖరబాబు ఈ సందర్భంగా డిజిపి హరీష్‌కుమార్ గుప్తాకు వివరించారు. బందోబస్తు ఏర్పాట్లపై డిజిపి హరీష్‌కుమార్ గుప్తా సంతోషం వ్యక్తం చేశారు. అదే విధంగా ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా అప్రమత్తంగా వ్యవహరిస్తూ బందోబస్తు విధులు నిర్వహించే విధంగా చేయాలని సూచనలు చేశారు. దసరా,విజయవాడ ఉత్సవ్ కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు కృషి చేయాలన్నారు.



డిజిపి హరీష్‌కుమార్ గుప్తాకు వివరిస్తున్న దృశ్యం


**ZUARI FARMHUB LTD.**
Regd. Office: Jai Kisaan Bhawan, Zuarinagar, Goa - 403726, INDIA

**100% నీటిలో కరిగే ఎరువుల మిశ్రమాల నిలువ మరియు అమ్మకం గురించి సూచన**

FarmHUB

సాధారణ ప్రజానీకానికి మేము సంతోషిస్తూ తెలుపుతున్నదేమనగా, వ్యవసాయం మరియు రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ ద్వారా 24 అక్టోబర్ 2015 నాడు జారీచేసిన ఆర్డర్ నం.2900 (E) ప్రకారం మరియు దాని సవరణను రెఫర్ చేస్తూ జువారి ఫామ్ హబ్ (ZFL) వారు 100 శాతం నీటిలో కరిగిపోయే ఎరువుల మిశ్రమాల నిలువ ఇంకా అమ్మకం ఆంధ్రప్రదేశ్ లో ప్రారంభిస్తున్నారు.

| | Grades | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | Specification / Composition | NPKSMg with Micronutrients 20:10:10:02:02 | NPK with Micronutrients 10:0:40 | NPKSMg with Micronutrients 16:08:16:02:02 | NPK 18:46:0 | NPK 05:55:17 | NPKS with Micronutrients 18:12:15:02 | NPKS with Micronutrients 12:06:28:05 | PK 00:40:40 | PK 00:48:47 | PK 00:42:47 with Micronutrients | NPK 0:09:46 | NPK with Micronutrients 10:09:16 | NPK 10:15:35 | NPK 7.5:32:32 |
| 1 | Moisture per cent by weight, maximum | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 |
| 2 | Total Nitrogen per cent by weight, minimum | 20.0 | 10.0 | 16.0 | 18.0 | 5.0 | 18.0 | 12.0 | - | - | - | - | 10.0 | 10.0 | 7.5 |
| 3 | Water soluble Phosphorous (as P2O5) per cent by weight, minimum | 10.0 | 0.0 | 8.0 | 46.0 | 55.0 | 12.0 | 6.0 | 40.0 | 48.0 | 42.0 | 9.0 | 9.0 | 15.0 | 32.0 |
| 4 | Water soluble Potassium (as K2O) per cent by weight, minimum | 10.0 | 40.0 | 16.0 | - | 17.0 | 15.0 | 28.0 | 40.0 | 47.0 | 47.0 | 46.0 | 16.0 | 35.0 | 32.0 |
| 5 | Sodium (as Nacl) per cent by weight on dry basis, maximum | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 |
| 6 | Matter insoluble in water per cent by weight, maximum | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 |
| 7 | Sulphur (as S) per cent by weight, minimum | 2.0 | - | 2.0 | - | - | 2.0 | 5.0 | - | - | - | - | 2.0 | - | - |
| 8 | Magnesium (as MgO) per cent by weight, minimum | 2.0 | - | 2.0 | - | - | - | - | - | - | - | - | 2.0 | - | - |
| 9 | Calcium (as CaO) per cent by weight, minimum | - | - | - | - | - | - | - | - | - | - | - | 2.0 | - | - |
| 10 | Zinc (as Zn) per cent by weight, minimum | 0.0 | - | - | - | - | 1.0 | - | - | - | - | - | - | - | - |
| 11 | Iron (as Fe) per cent by weight, minimum | - | - | - | - | - | - | - | - | - | 2.8 | - | - | - | - |
| 12 | Boron (as B) per cent by weight, minimum | 0.1 | 0.5 | 0.5 | - | - | 0.2 | 0.1 | - | - | - | - | 0.003 | - | - |
| 13 | Molybdenum (as Mo) per cent by weight, minimum | - | - | - | - | - | - | - | - | - | - | - | 0.001 | - | - |
| 14 | Total chloride (as Cl) per cent by weight on dry basis, max | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 |
| 15 | Lead (as Pb) per cent by weight, maximum | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 |
| 16 | Cadmium (as Cd) per cent by weight, maximum | 0.0025 | 0.0025 | 0.025 | 0.025 | 0.025 | 0.025 | 0.025 | 0.025 | 0.025 | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 |
| 17 | Arsenic (as As) per cent by weight, maximum | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 |

వార్త

ఎవరు మహాబలశాలి అయినప్పటికీ, కోమల హృదయం కలిగి ఉంటాడో అతడే నిజమయిన మానవుడు, ధీరుడు.

- స్వామి వివేకానంద

# మిస్టరీగానే మిస్సింగ్ కేసులు!

దేశంలో రోజురోజుకు పెరిగిపోతున్న మిస్సింగ్ కేసుల పట్ల సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతున్నది. ఈ కేసుల దర్యాప్తులో పోలీసులు అంతగా శ్రద్ధ చూపడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వీటిపై పటిష్టమైన చట్టం లేకపోవడం కూడా మరో కారణంగా చెబుతున్నారు. అదృశ్యమైనవారిలో అధిక సంఖ్యలో పిల్లలు, మహిళలు ఉండడం తీవ్ర ఆందోళన కలిగిస్తున్నది. గత మూడేళ్లలో పది లక్షలకుపైగా మహిళలు అదృశ్యమయ్యారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి ఇటీవల రాజ్యసభలో వెల్లడించారు. జాతీయ నేరరికార్డుల బ్యూరో గణాంకాల ప్రకారం దేశవ్యాప్తంగా మూడేళ్ల కాలంలో రెండు లక్షల అరవైఒక్కవేల మంది బాలికలు, మహిళలు అదృశ్యం కాగా తెలంగాణలో ముప్ఫైనాలుగు వేల నాలుగు వందల మహిళలు, ఎనిమిదివేల మంది బాలికలు అదృశ్యమైనట్లు రికార్డులు స్పష్టం చేస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఇరవైరెండువేల రెండువందల మందికి పైగా మహిళలు, ఏడువేలతొమ్మిది వందల మంది బాలికలు అదృశ్యమయ్యారు. యేడాది యేడాదికి ఈ అదృశ్యాల సంఖ్య పెరిగిపోతున్నది. అయితే అదృశ్యమవుతున్నవారిలో అధికశాతం మంది తిరిగి ఇళ్లకు చేరుకుంటున్నారని, ఈ విషయం సంబంధిత వ్యక్తులు పోలీసులకు తెలియచేయకపోవడంతో రికార్డుల పరంగా అదృశ్యాలు అలాగే మిగిలిపోతున్నాయని పోలీసు ఉన్నత వర్గాలు భావిస్తున్నాయి. అదృశ్యమైనవారిలో కొందరు చిన్నారులు అక్రమ రవాణా ముఠాకు చిక్కుతుండగా మరికొందరు వ్యభిచార కూపంలో మగ్గిపోతున్నారు. మధ్యప్రదేశ్‌లో అన్నిరాష్ట్రాల కంటే ఎక్కువగా మహిళలు అదృశ్యమైనట్లు గణాంకాలు చెబుతున్నాయి. 2021నుంచి 2024వరకు ముప్ఫైఒక్క వేల మంది బాలికలు అదృశ్యమైనట్లు అధికారవర్గాలే వెల్లడించాయి. సగటున ఇరవైఎనిమిది మంది మహిళలు, ముగ్గురు బాలికలు రోజుకు అదృశ్యమవుతున్నట్లు ఆ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. అదృశ్యమైన కేసులను చేధించడంలో పోలీసులు అంత శ్రద్ధచూపడం లేదనే వాదనలకు జరుగుతున్న సంఘటనలు బలం చేకూరుస్తున్నాయి. పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకున్న దేశంలోని అనేక న్యాయస్థానాలు సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చిన సందర్భాలు కూడా ఉన్నాయి. కోర్టులు జోక్యంచేసుకున్నప్పుడు పోలీసులు ఆగమేఘాలపై ప్రత్యేక బృందాలతో దర్యాప్తు చేయించి తప్పిపోయిన వారిని న్యాయస్థానాల్లో హాజరుపరిచిన సంఘటనలు కూడా ఉన్నాయి. గత యేడాది కాకినాడ జిల్లాలో ఒక బాలిక అదృశ్యమైంది. ఆమె కుటుంబ సభ్యులు ఎందరి చుట్టూ తిరిగినా, ఎన్ని విజ్ఞప్తులు చేసినా ఫలితం లేకుండాపోయింది. ఈ విషయం ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ దృష్టికి రావడంతో ఆయన సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడంతో హుటాహుటిన ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసి దర్యాప్తు చేయడంతో ఆ అమాయక బాలిక జమ్మూలోఉన్నట్లు పోలీసులు గుర్తించి తీసుకువచ్చారు. దీంతో న్యాయస్థానాలైనా, లేక అధికారంలో ఉన్న పెద్దలైనా పట్టించుకుంటే తప్ప ఫలితం ఉండదనే విశ్వాసం సామాన్యుల్లో రానురాను పెరిగిపోతున్నది. అయితే పోలీసులు ఇటీవల తీసుకుంటున్న చర్యలుసాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని అదృశ్యమైన కొన్ని గంటల్లోనే నిందితులను అదుపులోకి తీసుకొని బాలబాలికలను విడిపిస్తున్న సంఘటనలు తరచుగా చోటుచేసుకుంటున్నాయి. అపహరిస్తున్న నిందితులపై పటిష్టమైన చర్యలు తీసుకొని మళ్లీమళ్లీ అలాంటి కిడ్నాప్‌లకు పాల్పడకుండా చర్యలు తీసుకోలేకపోతున్నారు. కోటి ఆశలతో అల్లారు ముద్దుగా పెంచుకుంటున్న చిన్నారులు ఆకస్మికంగా అదృశ్యమైతే కన్నవారికి క్షోభ మాటలకు అందదు. అలాగే ఇంటి ఇల్లాలు మిస్స్ అయితే ఆ కుటుంబంఅంతా ఎంతటి దుఃఖ సముద్రంలో మునిగిపోతుందో వేరే చెప్పక్కర్లేదు. తమ బిడ్డలు, కుటుంబ సభ్యులు ఎక్కడ ఎటువంటి అవస్థలు పడుతున్నారనే ఆందోళన వారిని నిరంతరం కలచివేస్తున్నది. దేశవ్యాప్తంగా ఎన్ని లక్షల కుటుంబాలు కళ్లల్లో ఒత్తులు పెట్టుకొని ఎదురుచూస్తున్నాయో చెప్పలేం. అనారోగ్యంతోనో, ప్రమాదంలోనో ఇతర కారణాలతో మరణిస్తే బాధ ఉంటుంది. కాలం గడిచేకొద్దీ ఆ వ్యక్తిలేని లోటును పూర్తిగా మరిచిపోతారని చెప్పలేం కానీ ఇతర పనుల ఒత్తిడితో క్రమేపీ ఆ బాధను కొంతవరకు మరిచిపోతారు. మృతిచెందిన వ్యక్తులకు సంబంధించిన జ్ఞాపకాలను అప్పుడప్పుడు నెమరవేసుకుంటూనే ఉంటారు. కొన్నివర్గాలు అయితే చనిపోయిన తిథిని, తేదీని గుర్తుంచుకొని పిండప్రదానం లాంటి కార్యక్రమాలు చేస్తుంటారు. మరికొందరు ప్రముఖులు, రాజకీయ నాయకులకైతే వర్ధంతి పేరున సభలు, సమావేశాలుపెట్టి వారి తీపి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటారు. కానీ ఆకస్మికంగా అదృశ్యమైతే నెలల తరబడి ఏళ్లతరబడి ఆచూకీ తెలియకపోతే ఆ కుటుంబం అనుభవిస్తున్న నరకయాతను మాటల్లో వర్ణించలేం. చనిపోయారో బతికిఉన్నారో తెలియదు. బతికి ఉంటే ఎలా ఉన్నారో, తిరిగి వస్తారా? రారా? తదితర ఆలోచనలతో కుటుంబం అనుభవించే మానసిక క్షోభ వర్ణనాతీతం. తెలంగాణలో ట్రాన్స్‌పోర్ట్ విభాగంలో అడిషనల్ కమిషనర్‌గా పదవీ విరమణ చేసిన ఉన్నతాధికారి ఇంటి నుండి వెళ్లి అదృశ్యమైపోయారు. రెండు దశాబ్దాలు దాటిపోయినా నేటికీ ఆయన ఆచూకీ కన్పించలేదు. కరీంనగర్ జిల్లాలో ఒక పోలీసు ఇన్‌స్పెక్టర్ ఆయనకుమారుడు అదృశ్యమైనారు. ఇప్పటికీ ఆచూకీ లేదు. ఇలా ఎందరో మిస్స్ అయ్యారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధచూపాలి. అవసరమైతేచట్టంలో మార్పులు చేసి మరింత పదును పెట్టాలి. పోలీసు శాఖలో దీనికో ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేయాలి.

ప్రవర్తన అనేది తెల్లకాగితం లాంటిది. ఒక్కసారి దాని మీద మరక పడితే మళ్లీ తెలుపు కావడం కష్టం.



బెంజమెన్ ఫ్రాంక్లిన్

పొగిడేవారు లేనప్పుడు, కష్టాలు చుట్టుముట్టినప్పుడు మనల్ని మనం బాగా తెలుసుకోగలం.



శామ్యూల్ జాన్సన్

## ప్రజావాక్కు



### టీ.ఇ.టి.పై పునఃసమీక్ష పిటిషన్

టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టీ.ఇ.టి.) గురించి సుప్రీంకోర్టు తీర్పుతో రాష్ట్రంలో కొత్త చర్చ మొదలైంది. ఈ తీర్పు వల్లఉపాధ్యాయ నియామక ప్రక్రియలో అనిశ్చితి ఏర్పడుతుందన్న భయంతో ప్రభుత్వంపునఃసమీక్ష పిటిషన్ దాఖలు చేయాలని నిర్ణయించుకోవడం సమంజసం. టీ.ఇ.టి. అనేది విద్యా నాణ్యతకు కీలకమైన పరీక్ష. అయితే అర్హత ప్రమాణాలు, రిజర్వేషన్ విధానం, మూల్యాంకనంపై ఎప్పటికప్పుడు వివాదాలు వస్తూనే ఉన్నాయి. ఇప్పుడు సుప్రీంకోర్టు తీర్పుతో వేలాది మంది అభ్యర్థుల భవిష్యత్తు అనిశ్చితంగా మారింది. రాష్ట్రం పిటిషన్ దాఖలు చేయడం ద్వారా స్థానిక పరిస్థితులు, సామాజిక న్యాయం, విద్యా అవసరాలకు ప్రాధాన్యం ఇవ్వాలని ప్రయత్నిస్తోంది.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

### ట్రంప్ నోబెల్ శాంతికెలా అర్హుడు?

రెండో ప్రపంచ యుద్ధాన్ని అడ్డుకోవడంలో నానాజాతి సమితి చేతులెత్తేసినసమయంలో ఐక్యరాజ్య సమితిని ఏర్పాటుచేసారు. ప్రపంచ దేశాలమధ్య ఘర్షణాత్మక వాతావరణంతలెత్తకుండా చూడటం, ప్రపంచశాంతి భద్రతలను పరిరక్షి ంచడం, స్నేహ సౌహార్ద్రాలతో మానవాళి యావత్తూసమిష్టిగాపురోగమించేలా చేయడంవంటివి ఐక్యరాజ్య సమితి లక్ష్యాలు. వాటిని సాధించడంకోసం నిర్దేశించుకున్న అంతర్జాతీయ కట్టుబాట్లను అమెరికా కాలదన్నిన ఉదంతాలు అనేకం. అలాంటి అమానవీయ అగ్రరాజ్యాధిపతి అంతర్జాతీయ శాంతినోబెల్‌బహుమతికి అర్హుడననడం ట్రంపు మానసిక అంధత్వానికి ప్రబల నిదర్శనం.

- డా.దన్నాన అప్పలనాయుడు, చీపురుపల్లి

### స్థానిక ఎన్నికలలో రిజర్వేషన్ కల్పించాలి

అతి త్వరలో తెలంగాణ రాష్ట్రంలో స్థానికసంస్థలలో ఎన్నికలు జరగనున్నాయి. భారత రాజ్యాంగం ప్రకారం ఎన్నికల కమిషన్ ఎస్సీఎస్టీబీసీ మహిళలకు జనరల్ స్థానాలలో ఆయా నియోజకవర్గాలను జనాభా నిష్పత్తి ప్రకారం ఓటర్ల సంఖ్యనుబట్టి రిజర్వేషన్ సౌకర్యం కల్పించినట్లుగానే వికలాంగులకుకూడా 5శాతంరిజర్వేషన్ కల్పించాలి. వికలాంగులు ఓటువేసే యంత్రాలు గానే కాకుండా ఎన్నికలలో పోటీ చేసి ప్రజా ప్రతినిధులుగా ఎన్నిక అయ్యే అవకాశాలు కల్పించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా

### అమెరికాకు భారత్ దూరమవుతుందా?

నరేంద్రమోడీ తనకు ప్రియ స్నేహితుడిని అంటాడు అమెరికా అధ్యక్షుడు ట్రంప్. అసలు స్నేహంలో గల లక్షణాలు ఆయనకు తెలిసినట్టు లేదు. తాను బాధపడుతున్నా స్నేహితుడికి కష్టాన్ని కలిగించకూడదనే ప్రాథమిక సూత్రం ఏ మాత్రం తెలియదు. తెలుసుకోవాలని లేదు. కొన్నిజీవితాలు అంతే. వారు బాగా బ్రతికేస్తారు. తెలియని మంచి విషయాలు తెలుసుకోవాలనే జిజ్ఞాస ఈ షన్మాత్రం కలుగదు. ట్రంప్ ఓ చిత్రమైన మనస్తత్వం గల వ్యక్తి. బహుశ ఇటువంటి చపలచిత్తుడైన అధ్యక్షుణ్ణి అమెరికా ఇంతవరకు చూసిఉండదేమో. సుంకాల మోత మోగుతూనే ఉంది. దీనికికారణం రష్యానుండి క్రూడ్‌ఆయిల్ భారత్ దిగుమతి చేసుకోవడం ట్రంప్‌కు ఇష్టంలేదు. భారత్ అమెరికా విదేశాంగమంత్రుల సమావేశంలో భారత్‌నువదులుకోబోమని మరొకసారి తెలియ జేయడం జరిగింది. ట్రంప్ వైఖరిలో మార్పు రాకపోతే భారత్‌ను దూరం చేసుకుంటున్నట్టే అనుకోవాలి.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### వందేభారత్‌లో స్లీపర్ క్లాస్

భారతీయ రైల్వేశాఖ కొత్తగా రెండు స్లీపర్ క్లాస్‌తో వందేభారత్ రైళ్లను ప్రవేశపెట్టనున్నట్లు ఆ శాఖ మంత్రివర్యులు ప్రకటించారు. వందే భారత్‌లో ఉన్న రెండు తరగతుల ధరను సామాన్యులే కాకుండా, అత్యవసరం కానిచో జీతగాళ్లు కూడా భరించే అవకాశం లేదు. ఐతే విమాన ప్రయాణం కన్నా ఈ ధర చాలా తక్కువ. ఈనేపథ్యంలో స్లీపర్ తరగతితో ఉన్న వందేభారత్ రైలు టికెట్ ఛార్జీ , ప్రయాణం చాలా ఉపయోగపడుతుంది. అత్యంత సాంకేతికతతో, సత్వరం గమ్యం చేరే సదుపాయం హెచ్చు ప్రయాణీకులకు సాధ్యమవుతూ రాబడి పెంచే బహుళ ప్రయోజనం. తొలి దశలో అటువంటి రైలు నడిచిన తర్వాత అన్నివిధాల అనుకూలమైతే ఇతర రాష్ట్రాలకు సాధ్యమైన మార్గాలకు విస్తరించవచ్చు.

- బొల్లోజు మేఘనాధం, విశాఖపట్నం

### మెడిసిన్‌లను కనిపెట్టాలి

ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన వ్యాధులైన క్యాన్సర్, బ్లడ్ ప్లెజర్, దయాబెటిస్, న్యుమోనియా, టైఫాయిడ్, థైరాయిడ్, డెంగీ , మలేరియా, తదితర దీర్ఘ కాలిక వ్యాధులకు తాత్కాలిక మెడిసిన్‌లకు బదులు ఆ వ్యాధుల పూర్తి నివారణకు మెడిసిన్‌లను ఫార్మాకంపెనీలు, శాస్త్రవేత్తలు కనిపెట్టాలి. తక్కువ సమయంలో పూర్తిగా నివారించే విధంగా మెడిసిన్‌లను కనిపెట్టాలి.

-డి. చాంద్ బాషా, కర్నూలు

మన వి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)


# ప్రపంచ దేశాల మధ్య అమెరికా వెనుకడుగు తప్పదా!

**రష్యా అమెరికాతో సఖ్యతచాలుఅన్నట్లు ఈమధ్యకాలంలో క్రమేపీదూరం జరుగుతుండడంతో ఇతర దేశాలు కూడా ఆలోచనల్లో పడ్డాయి. పాకిస్థాన్, భారత్‌తో ఘర్షణలకు దిగకుండా కొంత కాలం విదేశీ వ్యవహారాలల్లో స్థబ్దుగా ఉండే అవకాశాన్ని కూడా కాదనలేం. బలహీనపడుతున్న బంగ్లాదేశ్, నేపాల్, అఫ్ఘానిస్థాన్ లాంటి దేశాలూ, అరబ్ దేశాలతోసహా రష్యా, చైనా, భారత్ నాయకత్వంలో అమెరికాకు దూరంగా జరగటమే కాకుండా, తమ అవసరాలకోసం తలపడే అవకాశం ఉంది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తెలివి తక్కువగా అనవసరంగా ప్రపంచ రాజకీయాలను చిన్నాభిన్నంచేసి అనుభవరాహిత్యాన్ని చాటుకోవటంతో ఈ పరిస్థితులు దాపురించాయి. అన్నిదేశాలనూ, తమప్రయోజనాల కోసం ఆర్థికంగా దెబ్బకొట్టాలని అమెరికా భావిస్తే ఇతర దేశాలు చూస్తూ ఊరుకుంటాయా? రాజకీయాల్లో స్వలాభమే వ్యక్తికైనా దేశానికైనా పరిగణనలో ఉంటుంది. అందుకనే భవిష్యత్తు యు.యస్ బలహీనపడిన ఈ తరుణంలో ఏ విధంగా మల్చబడుతుందో కాకలు తీరిన నిపుణులు కూడా అంచనాలు వేయలేకుండా ఉన్నారు. అమెరికాకు మాత్రం తన మాట నెగ్గించుకొనే పరిస్థితి లేదని నిపుణులు ఖండితంగా చెప్తున్నారు.**



రావులపాటి సీతారాం రావు

నవ్వుకొనే విషయమే అయినా, ట్రంప్ దెబ్బకు అమెరికా వరుల గిరాకీ ఇండియాలో తగ్గిందన్న వార్త చేదునిజంగానే ఉంటుంది. షేర్ మార్కెట్ లాభాలూ నష్టాలతో మానవ సంబంధాలను ముడిపడేట్లు చేసిన డొనాల్డ్ ట్రంప్ చరిత్రలో చాలాకాలం మననంలో ఉంటారు. ఉరుము ఉరిమి మంగలం మీదపడ్డట్లు ట్రంప్ టారిఫ్‌ల దెబ్బ భారత్ ఆర్థిక స్థితిగతులను శాసించే చర్యగా ఉందని కొందరు ఆర్థిక నిపుణులు అంటున్నా, భారత ప్రధాని మాత్రం మన కాళ్లమీద మనం నిలబడే శక్తి కనీసం ఇప్పుడైనా తెచ్చుకోవాలని జ్ఞాపకం చేయటం అర్థవంతంగా ఆచరించే విధంగానే ఉంది. అంత మాత్రాన ప్రధాని మోడీతోసహా అంతకు మునుపు అధికారంలో ఉన్న నాయకులు భారత్ ఆర్థిక ప్రయోజనాలను పట్టించుకోలేదని విమర్శించటం హేతుబద్ధంగా ఉండదేమో! ఏ దేశ విధానాలైనా ఆదేశ అవసరాలకు అనుగుణంగా రూపుదిద్దుకుంటాయి. వలసవాదుల నుంచి విముక్తి పొందిన యు.యస్.ఏ (యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా) బహు తక్కువ జనాభాతో స్వతంత్ర దేశంగా అవతరించింది. అయినా ఎక్కువ విస్తీర్ణం గల భూభాగాన్ని ఆర్థికవనరులను ఉత్పత్తి చేసేవిధంగా కాలక్రమేణా మార్చుకుంది. అంతేగాదు మానవ వనరులు అభివృద్ధికి ముఖ్యమని భావించి, తమ దేశంలోకి అందరూ ఆహ్వానితులేఅన్న దార్శనికతో ఇతర దేశస్థులను నిండు మనసుతోఆహ్వానించి, తద్వారా దేశాభివృద్ధిని అన్ని విధాలా సాధించుకోగలిగింది. ముఖ్యంగా డాలర్‌ను సంపదకు ట్రేడ్ మార్కెట్‌గా గుర్తింపు తెచ్చుకొని ఇతర దేశాలు సహాయ సహకారాలతో అభివృద్ధి చెంది, సరైన నాయకత్వంతో శ్రమించి అగ్రరాజ్యంగా ప్రత్యేక స్థానాన్ని కొన్ని సంవత్సరాలలోనే సాధించుకోగలిగింది. అందుకు ఆ దేశ ప్రజలూ, నాయకులూ అందరూ అభినందనీయులే. అంతవరకు బాగానే ఉంది. అటు తర్వాతతమతో సమంగా కమ్యూనిస్టు దేశాలు మొదలు యుయస్‌యస్‌ఆర్, తర్వాత చైనా అగ్రరాజ్యాలుగా దాదాపు సమస్థాయిలో అభివృద్ధి చెందిన తర్వాత ప్రపంచ రాజ్యాధినేతగా అన్ని దేశాలనూ చెప్పుచేతల్లో ఉంచుకోవాలనే కాంక్షతో ఈ దేశాల మధ్య పోటీ ద్విగుణీకృతమైంది. అప్పుడే అలీన విధానంతో భారత్, జవహర్‌లాల్ నాయకత్వంతో కొన్ని ఆసియా, అరబ్ దేశాలతో జమకట్టి కోల్డ్‌వార్‌కు అడ్డుకట్ట వేయగలిగింది. ఎప్పుడైతే సోవియెట్ యూనియన్ చిన్నాభిన్నమైందో, అమెరికా పైచేయి సాధించటానికి అర్రులు చాచింది. చైనా కూడా ఆర్థికంగా బలపడి అటు అమెరికాకు, ఇటు బలహీనపడిన రష్యాకూ సవాలు విసిరే స్థాయికి ఎదిగింది. డోనాల్డ్ ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా ఎంపిక అయ్యేంతవరకు విభిన్న దేశాల మధ్య ఉన్న ఘర్షణలూ, పొరపొచ్చాలు (ఉదాహరణకు ఇజ్రాయిల్-పాలస్తీనా, ఇండియా-పాకిస్థాన్‌ల మధ్య ఘర్షణలు) అగ్రదేశాల మధ్య రాజకీయ పోరుకు దారి తీయలేదు. రష్యాతో విడిపోయిన ఉక్రెయిన్ అమెరికా పంచన చేరగానే అమెరికాకు ఉక్రెయిన్ గనుల మీద కన్ను పడింది. రష్యాతో ఘర్షణలతో సతమతమవుతున్న ఉక్రెయిన్‌ను అమెరికా దగ్గరకుతీసి అగ్రరాజ్యాల మధ్య ప్రచ్ఛన్న యుద్ధానికి దారి తీసింది. ఇజ్రాయిల్ కూడా అమెరికా అండ చూసుకొని గాజా భూభాగాన్ని ఆక్రమించుకొని పాలస్తీన్‌లను దెబ్బ తీసే ప్రయత్నంలో పడింది. ట్రంప్ చట్టాలను లెక్క చేయకుండానే కాంగ్రెస్‌ను ప్రత్యేకంగా హౌస్ ఆఫ్ రిప్రజెంటేటీవ్స్‌ను తన విధానాలకు అనుకూలంగా మార్చుకొనే ప్రయత్నాలు చేసుకోవటంలో కొంత విజయం సాధించారు.



స్పీకర్ ఆఫ్ ది హౌస్ కూడా అడుగులకు మడుగులొత్తే ధోరణి కనపరుస్తున్నట్లు అమెరికాలోని రాజకీయ వర్గాల భావన. అమెరికా దేశంలోని ప్రజలు ఇంకా ట్రంప్ నిష్ప్రయోజకత్వాన్ని పూర్తిగా అర్థం చేసుకున్నట్లు లేదు. ప్రపంచ అవనిక కొంచెం కొత్తగా, గజిబిజిగా కనపడుతున్న మాట నిజం. నిన్నమొన్నటి దాకా చైనా, పాకిస్థాన్‌కు అండగా ఉంటూ భారత్‌ను శత్రుదేశంగా దూరంచేసుకుంది. రష్యా, ఉక్రెయిన్‌తో తల ముక్కలయి, పాత స్నేహితుల ఇబ్బందులు పట్టించుకోలేని పరిస్థితిలో పడింది. అమెరికా ట్రంప్ అడ్డగోలు వ్యవహారాలతో మొదటిసారి అమెరికా విదేశాంగ విధానాన్ని ఎవరికీ అర్థంకాని రీతిలో తలకిందులు చేసి చిన్న పిల్లవాడు గెంతులేసినట్లు నేనే ఎన్నో యుద్ధాలను ఆపాను! నావల్లే చాలా మంది మరణావస్థ నుంచి తప్పించుకున్నారు. అందుకని నోబెల్ బహుమతి నాకు లభించినా ఎవరూ ఆశ్చర్య పడాల్సిన అవసరం లేదని బింకాలుపోతున్నాడు. రష్యా, చైనాలు ప్రపంచపరిస్థితుల్లో సమతుల్యత కోల్పోయిన విధానాన్ని ఇప్పుడు గమనించినట్లయింది. అందుకే ఆసియాలో గట్టిపట్టుతో అన్నివిధాలా అభివృద్ధి సాధిస్తున్న భారత్‌ను తమతో చేర్చుకొని అమెరికా అహంభావానికి అడ్డుకట్ట వేయాలని భావిస్తున్నది. అందుకు అనుగుణంగా రష్యా, చైనా, భారత్‌ల మీద ట్రంప్ విధిస్తున్న టారిఫ్‌లు అర్థం లేనివని, తగు మూల్యం చెల్లించకతప్పదని హెచ్చరికలు చేస్తున్నది. ట్రంప్ యధావిధిగా ఎంతో సహాయకారిగా ఉన్న తనను కాదని భారత్, రష్యా, చైనాల పంచన చేరి మోసానికి పాల్పడుతున్నదని యూరప్ దేశాల సహాయ సానుభూతులకోసం ప్రయత్నిస్తున్నారు. ఇజ్రాయెల్ గాజాతో యుద్ధాన్ని ఆపకుండా వెస్ట్‌బాంక్‌లో సెటిల్‌మెంట్స్ సంపాదించుకొనేందుకు ముందు ముందుకుపోతే, యూరప్ దేశాలు ఇజ్రాయెల్‌కు ఆయుధాలు ఆపేసే అవకాశం ఉంది. వెస్ట్‌బ్యాంక్‌ను ఆక్యుపై చేసుకోకుండా 'రెడ్‌లైన్'ను యూరప్ దేశాలు ప్రకటించొచ్చు కూడా. నెతన్యాహు, ఇజ్రాయెల్ అధినేత గోడ మీద రాతను చూడటం లేదు. అంతర్జాతీయంగా ఇజ్రాయెల్ ఒంటరి అయ్యే ప్రమాదం, అమెరికా బలహీనపడుతున్న ఈ తరుణంలో సంభవించే అవకాశం ఉంది. యుద్ధాలలో గెలుపు వాకిటనే ఓటమి కూడా ఉంటుంది. ఇజ్రాయెల్ ఎన్నో సాహసోపేతమైన ఘర్షణలను ఎదుర్కొని విజయాలను సాధించింది కానీ ఎల్లకాలమూ విజయం దక్కటం కష్టమే. గతంలో యూరప్, అమెరికాతో సహా ఇజ్రాయెల్‌కు అండగా నిల్చాయి. ఇప్పుడు ఆ పరిస్థితులు కనపడటంలేదు. ఫ్రాన్స్, ఇంగ్లండ్ దేశాలు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఒంటెద్దుపోకడలను సహించే స్థితి కనుమరుగవుతున్నది. ఆసియా దేశాలలో భారత్, చైనా ఒకటిగా ముందడుగు వేసే పరిస్థితులు తాత్కాలికమే అయినా, కనపడుతున్నాయి. రష్యా అమెరికాతో సఖ్యత చాలుఅన్నట్లు ఈ మధ్యకాలంలో క్రమేపీదూరం జరుగుతుండడంతో ఇతర దేశాలు కూడా ఆలోచనల్లో పడ్డాయి. పాకిస్థాన్, భారత్‌తో ఘర్షణలకు దిగకుండా కొంతకాలం విదేశీ వ్యవహారాలల్లో స్థబ్దుగా ఉండే అవకాశాన్నికూడా కాదనలేం. బలహీనపడుతున్న బంగ్లాదేశ్, నేపాల్, అఫ్ఘానిస్థాన్ లాంటి దేశాలూ, అరబ్ దేశాలతోసహా రష్యా, చైనా, భారత్ నాయకత్వంలో అమెరికాకు దూరంగా జరగటమే కాకుండా, తమ అవసరాల కోసం తలపడే అవకాశం ఉంది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తెలివి తక్కువగా అనవసరంగా ప్రపంచ రాజకీయాలను చిన్నాభిన్నం చేసి అనుభవరాహిత్యాన్ని చాటుకోవటంతో ఈ పరిస్థితులు దాపురించాయి. అన్ని దేశాలనూ, తమ ప్రయోజనాల కోసం ఆర్థికంగా దెబ్బకొట్టాలని అమెరికా భావిస్తే ఇతర దేశాలు చూస్తూ ఊరుకుంటాయా? రాజకీయాల్లో స్వలాభమే వ్యక్తికైనా దేశానికైనా పరిగణనలో ఉంటుంది. అందుకనే భవిష్యత్తు యు.యస్ బలహీనపడిన ఈ తరుణంలో ఏ విధంగా మల్చబడుతుందో కాకలు తీరిన నిపుణులు కూడా అంచనాలు వేయలేకుండా ఉన్నారు. అమెరికాకు మాత్రం తన మాట నెగ్గించుకొనే పరిస్థితి లేదని నిపుణులు ఖండితంగా చెప్తున్నారు. ●

# గర్భ నిరోధకతపై అవగాహన అవసరం

ఆర్. కిష్టయ్య

ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 26న ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే ప్రపంచ గర్భనిరోధక దినోత్సవం మహిళా ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, యువత శక్తి, సమాజ అభివృద్ధి గురించి అవగాహన పెంపొందించే ప్రధాన దినంగా గుర్తించబడింది. ఈ దినోత్సవం ప్రధానంగా గర్భనిరోధక పద్ధతుల సురక్షిత, సమర్థవంతమైన వినియోగం, వ్యక్తిగత జంట హక్కులపై దృష్టిసారించడం కోసం ఏర్పాటు చేయబడింది. గర్భనిరోధక పద్ధతుల అవగాహన కేవలం వ్యక్తిగత సమస్యలకు పరిమితం కాకుండా సమాజం, దేశ స్థిరత్వానికి కూడా కీలకంగా ఉంది. భారతదేశంలో కుటుంబ నియంత్రణకు సంబంధించిన అవగాహన ప్రాచీనకాలం నుంచే ఉంది. ఆయుర్వేద గ్రంథాలలో ఫర్టిలిటీ నియంత్రణ, మూలికల ఆధారిత గర్భనిరోధక పద్ధతులు వివరంగా వర్ణించబడ్డాయి. మహాభారత, రామాయణ వంటి ప్రాచీన కాలంలో కూడా కుటుంబ పరిమాణాన్ని నియంత్రించడంలో వ్యక్తిగత బాధ్యత, సమాజ పరిమితుల ప్రాధాన్యం ప్రస్తావించబడింది. 20వ శతాబ్దంలో, జనాభా విస్తరణ, మహిళాఆరోగ్యం, కుటుంబ సంక్షేమం ప్రధాన సమస్యలుగా మారడంతో, అంతర్జాతీయంగా గర్భనిరోధక అవగాహనపై ప్రత్యేక దృష్టిసారించడం ప్రారంభమైంది. 2007లో సెప్టెంబర్ 26ని ప్రపంచ గర్భనిరోధక దినోత్సవంగా ప్రకటించింది. గర్భ నిరోధక పద్ధతులు మూడు ప్రధాన వర్గాల్లో విభజించవచ్చు. హార్మోనల్ పద్ధతులలో గర్భనిరోధక పిల్‌లు, ఇంజెక్షన్‌లు, ఇంప్లాంట్‌లు ముఖ్యమైనవి, ఇవి హార్మోన్ల మార్పుల ద్వారా గర్భసాధ్యాన్ని నిరోధిస్తాయి. ప్రకృతి ఆధారిత పద్ధతులలో ఫర్టిలిటీ అవేర్‌నెస్, చక్రగణన, శరీర ఉష్ణోగ్రత పద్ధతులు ఉన్నాయి, వీటిని జాగ్రత్తగా ఉపయోగిస్తే గర్భనిరోధకత సాధ్యమవుతుంది. గణాంకాల ప్రకారం, ప్రపంచ వ్యాప్తంగా స్త్రీలలో సుమారు 60 శాతం మంది సురక్షి త గర్భనిరోధక పద్ధతులను ఉపయోగిస్తారు. అయితే అభివృద్ధి చెందని కొన్ని దేశాల్లో ఈసంఖ్య 30శాతం కన్నాతక్కువ. భారత్‌లో స్త్రీలలో సుమారు 58 శాతం మంది మాత్రమే సురక్షిత గర్భనిరోధక పద్ధతులను ఉపయోగిస్తున్నారు. 2015లో ఇది 50 శాతం మాత్రమే ఉండటం, క్రమంగా మార్పు జరుగుతున్నదని సూచిస్తుంది. గర్భనిరోధక పద్ధతులవినియోగం మహిళా ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, ఆర్థిక స్వావలంబన, యువత ప్రగతికి కీలకంగా మారింది. అసురక్షిత గర్భనిరోధకత, అనూహ్య గర్భస్రావాలు, గర్భపాతం వల్ల ఏర్పడే ఆరోగ్య సమస్యలు తగ్గుతాయి. పిల్లల సంఖ్యను నియంత్రించడం ద్వారా ప్రతి పిల్లకు సరైన పోషణ, విద్య, వైద్య సౌకర్యం లభిస్తుంది. అలాగే, కుటుంబ వ్యయం, వైద్య ఖర్చులు సమర్థవంతంగా విభజించవచ్చు. సురక్షిత గర్భనిరోధక పద్ధతులు యువతకు చదువు, కెరీర్ అవకాశాలను తగ్గకుండా పెంపొందిస్తాయి. భారతదేశంలో కుటుంబ సంక్షేమ, గర్భనిరోధక అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా కొనసాగుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత ఇంప్లాంట్, శిక్షణా వర్క్‌షాప్‌లు అందించడం జరుగుతుంది. ఆరోగ్య కేంద్రాలు, ఆయుష్, వైద్య పాఠశాలలు ద్వారా మహిళలు, యువతకు అవగాహన కల్పించబడుతుంది. అయినప్పటికీ, గ్రామీణ ప్రాంతాల లోపలి విద్య, సాంప్రదాయ పరిమితుల కారణంగా అవగాహన ఇంకా తక్కువగా ఉంది. ఈ కారణంగా, తల్లితనం రేటు, బాలికల ఆరోగ్యం, మహిళల ఆర్థిక స్వావలంబనపై ప్రతికూల ప్రభావం పడుతుంది. ప్రపంచ గర్భనిరోధక దినోత్సవం సందర్భంగా వర్క్‌షాప్‌లు, సదస్సులు, సామాజిక మీడియా ప్రచారాలు, పబ్లిక్ క్యాంపెయిన్‌లు జరుగుతాయి. యువత, మహిళలు, కుటుంబాలు, వృద్ధులు, సర్వసాధారణ ప్రజలకు సులభంగా, స్పష్టంగా సమాచారం అందించడానికి కృషి జరుగుతుంది. ఈ దినోత్సవం ద్వారా ప్రతి వ్యక్తికి అందించే ముఖ్య సందేశం, ప్రతి వ్యక్తి, ప్రతి జంట గర్భనిరోధక పద్ధతుల గురించి అవగాహన కలిగి, వాటిని సురక్షితంగా ఉపయోగించడం అనేది వారి హక్కు. ఇది మహిళా శక్తి, కుటుంబ సంక్షేమం, సమాజ అభివృద్ధికి మూలాధారం. ప్రపంచ గర్భనిరోధక దినోత్సవం కేవలం గుర్తింపు మాత్రమే కాదు. సురక్షి త, సమర్థవంతమైన, సులభంగా అందుబాటులో ఉండే గర్భనిరోధక పద్ధతులు సమాజానికి ప్రగతి, ఆరోగ్యం, మహిళా శక్తి, ఆర్థిక స్వావలంబన తీసుకొస్తాయి. ●

# పారిశ్రామికాభివృద్ధికి పెట్టుబడులను ఆకర్షించాలి

వి. వరదరాజు

ఆర్థిక సంస్కరణలు 1990లో ప్రవేశపెట్టాక విదేశీ పెట్టుబడులు వచ్చాయి. పారిశ్రామిక రంగం కొత్త చిగురు తొడిగింది. పరిశ్రమల ఆధునీకరణకు, సాంకేతిక సృజనలకు ద్వారాలు తెరుచుకొన్నాయి. దేశాన్ని ప్రపంచ విఫణితో కలిపాయి. ఈ కామర్స్, కంప్యూటర్ హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్ రంగాలకు విదేశీ పెట్టుబడులు భారీగా తరలివచ్చాక, ఈ రంగాలు బాగా విస్తరించాయి. అధిక స్థాయిలో నాణ్యమైన ఉద్యోగాల కల్పన జరిగింది. 2023 నాటికి నేరుగా 54 లక్షల ఉద్యోగాలు వచ్చాయి. పరోక్షంగా మరెన్నో అందించాయి. కానీ ఇటీవల విదేశీ పెట్టుబడుల ధోరణి మారింది. వాటి రాకకూడా తగ్గింది. ఇప్పటికీ ఇండియా పెట్టుబడులను ఆకర్షించగలుగుతోంది. కానీ వాటిలో అధిక భాగం తక్కువ కాలంలో ఎక్కువ లాభాలు ఆర్జించే రంగాల వైపు మరలుతున్నాయి. పారిశ్రామిక, సాంకేతిక రంగాలకు దూరంగా జరిగాయి. దేశీయ పారిశ్రామిక వేత్తలు కూడా విదేశాల్లో పెట్టుబడి పెట్టడానికి మొగ్గు చూపిస్తూన్నారు. ఈ ధోరణి దేశ పెట్టుబడి వాతావరణ ఆరోగ్యం క్షీ ణింప చేస్తోంది. ఇటీవల పెట్టుబడుల రాక ప్రోత్సహకరంగానే వుంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 81 బిలియన్ డాలర్లు వచ్చాయి. 2011 సంవత్సరంలో 46 బిలియన్లు వస్తే, అవి 2021 నాటికి 84.8 బిలియనల్లకు పెరిగాయి. ఇదే అత్యధిక పెట్టుబడిగా చెప్పవచ్చు. అప్పటి నుండి వీటి రాక మెల్లగా మందగించింది. 2023-24లో 71 బిలియన్లకు తగ్గింది. కోవిడ్ తరువాతి నాలుగేళ్ల కాలంలో స్థూల పెట్టుబడి సగటున 0.3 శాతం పెరుగుతూ వచ్చాయి. కానీ అదే కాలంలో డిజిన్వెస్ట్మెంట్, పెట్టుబడి తరలింపు బాగా పెరిగింది. సగటు తరలింపు 18 శాతం. పెట్టుబడులు రాక పోకల మధ్య అంతరం చాలా ఎక్కువగా వుంది. కరోనా తరువాతి కాలంలో ఇండియాకు 308 పైచిలుకు బిలియన్ డాలర్స్ వచ్చాయి. వచ్చిన దాంట్లో సగానికిపైగా మూలధనం వెనక్కి మరలిపోయింది. చాలా వేగంగా పెట్టుబడులు వెనుదిరుగుతుండడం వలన దీర్ఘకాల అభివృద్ధికి అవరోధమైంది. టాక్స్ ఆర్బిట్రేజ్, ట్రేడ్ బేస్డ్ మార్గాల్లో పెట్టుబడులు ఎక్కువగా మరలుతున్నాయి. ఆర్థిక సంస్కరణల తొలినాళ్లలో వచ్చిన మూలధనం ఎక్కువ కాలం నిలిచి పారిశ్రామికాభివృద్ధికి తోడ్పాడ్డాయి. ప్రస్తుతం వచ్చిన పెట్టుబడుల్లో ఆ కోవకు చెందినవి కేవలం 12 శాతంగా వున్నాయి. విదేశీ పెట్టుబడులు వేగంగా తరలిపోతున్నందున అర్థవంతమైన దేశాభివృద్ధికి బాటలు పడటం లేదు. పారిశ్రామీకరణ, మౌలిక సదుపాయాలు, సృజనలకు నిరంతర పెట్టుబడులు అందుబాటులో లేనందున దేశ అభివృద్ధికి అవరోధంకలుగుతోంది. అలాగే దేశీయ పెట్టుబడులు బయటకు తరలిపోవడంకూడా మరో పెద్ద అడ్డంకి. 2011-12లో 13 బిలియన్ డాలర్లు వెనక్కు మరలితే, 2024-25లో 30 బిలియన్లు వెనుదిరిగాయి.



ఇక్కడి రెగ్యులేటరీ అసమర్థతలు, మౌలిక వసతుల కొరత, అనూహ్యమైన విధానం వలనే మేం సరిహద్దులు దాటిపోవలసి వస్తుందని పారిశ్రామిక వేత్తల ముక్త కంఠ ఫిర్యాదు. మూలధనం బయటకు తరలిపోవడం వలన దేశ ఆర్థిక వ్యవస్థ బలహీనపడుతోంది. ఉద్యోగ కల్పన బలహీనంగా ఉందని 2024 ఐయల్‌ఓ నివేదిక పేర్కొంది. 2020 జులై నుండి 2024 జులై మధ్యకాలంలో 49 వేలకు పైగా ఎంస్‌ఎంఇలు మూటపడ్డాయి. 3లక్షల 18వేల మంది ఉపాధిపోయింది. ఆవిష్కరణలు మొగ్గ తొడగడం లేదు. అభివృద్ధికి ఇంజనైన పారిశ్రామీకాభివృద్ధి కుంటుపడుతోన్నది. ప్రభుత్వం సంస్కరణలు చేపట్టాక స్వేచ్ఛావ్యాపార రేటింగ్ మెరుగైంది. ఐనప్పటికి అస్పష్ట నియంత్రణ, న్యాయపరమైన చిక్కులు, పాలనా లోపాలు వంటి నిర్మాణాత్మక అడ్డంకుల వలన పెట్టుబడుల అస్థిరత పెరుగుదలకు కారణాలఔతున్నాయి. దేశ, విదేశీ పారిశ్రామికవేత్తల మధ్య పెరుగుతున్న ప్రవర్తన గమనిస్తే, ప్రభుత్వ విధానంలోలోతైన క్రమానుగుణ శూన్యత పొడసూపుతోంది. ఈ ధోరణిని ప్రభుత్వం త్రిప్పి కోట్టాలని భావిస్తే విధాన లోపాలను వేగంగా సరిదిద్దాలి. కేంద్రం దీర్ఘకాల పెట్టుబడులను ఆకర్షించేలా సంస్కరణలు చేయాలి. నియంత్రణలు సులభతరంకావింపు, సుస్థిర విధాన అవలంభన, మౌలికవనరులపై దృష్టి సారించాలి. ఇవే కాకుండా ఆధునిక పారిశ్రామిక అవరాలను తీర్చేలా యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వాలి. దేశ పారిశ్రామిక అభివృద్ధికి మేలిమి మానవ వనరుల అభివృద్ధి అత్యంత ముఖ్యమని నిపుణులు గత కొంత కాలంగా చెబుతున్నారు. డిజిన్వెస్ట్మెంట్ పెరుగుదల, పారిశ్రామికవేత్తల ప్రాధాన్యతల మార్పు, మూలధనం దేశ ఎల్లలు దాటిపోవడం అంటే దేశ ఆర్థిక దృక్పథంపై పెట్టుబడిదారులకు నమ్మకం సడలడమే కాదా ! సింగపూర్, మరిషస్‌లు అధిక పెట్టుబడులు ఎలా రాబట్టగలుగుతున్నాయి? ఆ దేశాలు పన్ను వ్యూహంద్వారానే అవి ఆర్థిక ఆధిపత్య కేంద్రాలుగా ఏదిగాయి. దేశ పారిశ్రామిక రంగానికి స్థిరంగా మూలధనం అందించే అమెరికా, జర్మనీ, యుకెలు నేడు ముఖం చాటేస్తున్నాయి. ఆర్థిక సేవలు, ఎనర్జీ పంపిణీ, హాస్పిటాలిటి రంగాలకు మాత్రమే పెట్టుబడులు వస్తున్నాయి. ఈ రంగాలు కూడా జీడీపీ పెరుగుదలకు తోడ్పాడతాయి. కానీ పరిశ్రమలు, మౌలిక వసతులు, ఆధునిక సాంకేతికతలు అత్యంత ముఖ్య రంగాలు. ఇవి బహుళ ప్రయోజనకారులు. ఇవి సుస్థిరాభివృద్ధి కావిస్తాయి. నేడు దేశ స్థూల ఆర్థిక వ్యవస్థ సుస్థిరత ఫ్.డి.ఐతో పెన వేసుకుంది. విదేశీ పెట్టుబడులు పలు ప్రయోజనాలు చేకూర్చుతాయి. ఇవి మూలధన వనరుగా నిలుస్తాయి, చెల్లింపుల సమతుల్యతా మద్దతు, ద్రవ్య పరిపూష్టి కలిగిస్తాయి. నికర విదేశీ పెట్టుబడులు క్షీణిస్తే ఆ ఖాతా నిర్వహణకు సంబంధించిన చిక్కులు, ద్రవ్య యాజమాన్య ఇబ్బందులు తలెత్తుతాయని రిజర్వ్‌బ్యాంకు హెచ్చరించింది. దేశానికి రావాల్సిన పెట్టుబడులు అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలు ఎగరేసుకుపోతున్నాయి. కారణాలు ఉన్నత స్థాయి పాలక, ఉద్యోగ వర్గాలకు తెలిసినవే. ఆయాదేశాల పన్నుల విధానం, మార్కెట్ సుస్థిరత, నైపుణ్య మానవ వనరులను కలిగి ఉండటమే. దశాభివృద్ధికి దోహదపడే పెట్టుబడులను ఆకార్షించే సుస్థిర విధానం అవసరం. ●

Main tab page 111_Main tab page 111.qxd 9/26/2025 12:00 AM Page 1



## రవిప్రియ మాల్‌లో జనసేననేతల సంబరాలు

**ఒంగోలు, ప్రభాతవార్త**



ఒంగోలులోని రవిప్రియ మాల్‌లో జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఓజి చిత్రం విడుదల సందర్భంగా ఒంగోలు నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు పర్వతరెడ్డి కిషోర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్‌ను ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ షేక్ రియాజ్, రవిశంకర్ గ్రూప్ అధినేత, ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ నాయకులు కంది రవిశంకర్ ముఖ్య అతిథులుగా విచ్చేసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా డీజే ఏర్పాటు చేయడం జరిగింది అలానే బాణాసంచా కాల్చడం జరిగింది. కార్యక్రమంలో నాయకులు వరికూటి నాగరాజు, చిట్టెం ప్రసాద్, చనపతి రాంబాబు, కళ్యాణ్ ముత్యాల, బొందిల శ్రీదేవి, కాసాని వాసు, పిల్లి రాజేష్, పల్ల ప్రమీల, గోవింద్ కోమలి, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పంటల మార్పిడిపై అవగాహన సదస్సు

**ఒంగోలు, ప్రభాతవార్త**



ఒంగోలు పొగాకు బోర్డు రీజినల్ మేనేజర్ ఎస్. రామారావు అధ్యక్షతన గురువారం ఒంగోలు-1, ఒంగోలు-2, వెల్లంపల్లి పొగాకు వేలం కేంద్రాల పరిధి లోని పొగాకు రైతులకు "ఎఫ్‌సివి పొగాకు పంటకు ప్రత్యామ్నాయ పంటలు" పంటల మార్పిడిపై అవగాహన సదస్సును ఒంగోలు1 పొగాకు బోర్డు ఆవరణలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా రీజనల్ మేనేజర్ ఎస్. రామారావు మాట్లాడుతూ వచ్చే సంవత్సరం ఎఫ్‌సివి పొగాకు విస్తీర్ణం కొంత తగ్గించుకొని ప్రత్యామ్నాయ పంటలపై కూడా దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పొగాకు రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన కెవికె, దర్శి వ్యవసాయ శాస్త్రవేత్త వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఎఫ్‌సివి పొగాకు పంటకు ఉన్న ప్రత్యామ్నాయ పంటలైన మిరప, పత్తి, శనగ, మినుము, పెసర, మొక్కజొన్న పంటలు, వాటి వంగడాలు, దిగుబడుల వివరాలు, వాటిని సాగు చేయు విధానం లో ఉత్తమ యాజమాన్య పద్ధతులు, పంటలపై వచ్చు తెగుళ్ళు, పురుగులు, వాటి నివారణ చర్యల గురించి రైతులకు వివరించారు. కార్యక్రమంలో ప్రకాశం జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, వ్యవసాయ సహాయ సంచాలకులు రమేష్ మాట్లాడుతూ పొగాకు పంట విస్తీర్ణమును తగ్గించుకొని ఇతర పంటలను కూడా వేసుకోవాలని, వారి పంటలను తప్పనిసరిగా ఈ క్రాపింగ్ చేయించుకోవాలని రైతులకు సూచించారు. ఒంగోలు1 పొగాకు బోర్డు వేలం నిర్వహణ అధికారి నివేష్ కుమార్ పాండే మాట్లాడుతూ వచ్చే సంవత్సరం ఎఫ్‌సివి పొగాకు పంట నియంత్రణ తప్పనిసరిగా పాటించాలని, పొగాకు బోర్డు ఇచ్చిన కోటాకు అనుగుణంగా పొగాకు సాగు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు-1, ఒంగోలు-2, వెల్లంపల్లి పొగాకు బోర్డుల పరిధిలోని వివిధ గ్రామాల పొగాకు రైతులు, పొగాకు బోర్డు సిబ్బంది పాల్గొన్నారు.

## 28న విశ్వబ్రాహ్మణ వివాహ పరిచయ కార్యక్రమం

**ఒంగోలు, ప్రభాతవార్త**

విశ్వకర్మ ఫౌండేషన్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘ సహకారంతో 28వ తేది ఆదివారం ఒంగోలు రంగారాయుడు చెరువు దగ్గర ఉన్న ఎల్బీజీ బిల్డింగ్‌లో విశ్వబ్రాహ్మణ వివాహ పరిచయ కార్యక్రమం జరుగుతుందని ప్రకాశం జిల్లా విశ్వ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు చెన్నుపల్లి శ్రీనివాసాచారి తెలిపారు. ఈ కార్యక్రమానికి విశ్వకర్మ ఫౌండేషన్ చైర్మన్ అండలూరి రవీంద్రచారి, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కోడూరు శేష బ్రహ్మచారి, డైరెక్టర్ చిలకపాటి మధుబాబు హాజరవుతున్నారన్నారు. తక్కువ సమయంలో ఎక్కువ పెళ్లి సంబంధాల సమాచారాన్ని అందించబడుతుందన్నారు. కావున పెళ్లి కావాల్సిన విశ్వబ్రాహ్మణ యువతీ యువకులు వారి తల్లిదండ్రులు హాజరై ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కుందుర్తి సీతారామాంజనేయులు పాల్గొన్నారు.

## పండిట్ దీన్ దయాళ్‌కి ఘననివాళి

**ఒంగోలు, ప్రభాతవార్త**



భారతీయ జనతాపార్టీ సిద్ధాంత కర్త పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలను ఒంగోలులోని డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ వికసిత భారత్ ట్రస్ట్ ఆఫీస్ లో జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సెల్స్ కో కన్వీనర్ డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి ఘననివాళులు అర్పించారు. పండిట్ దీన్ దయాళ్ అనేకమందికి ఆదర్శం అని, ఆయన జీవితం మొత్తం ప్రజాసేవకే అంకితం చేసిన గొప్ప వ్యక్తి అని కల్యాణ్ చక్రవర్తి అన్నారు. ఉత్తర్ ప్రదేశ్‌లో అతిసామాన్య కుటుంబంలో పుట్టిన ఆయన సంఘ్, బీజేపీ కోసం ఎంతో చేశారని గుర్తు చేసుకున్నారు. చిన్న వయసు నుంచే సమాజం, స్వదేశి, స్వధర్మం, దేశ సంస్కృతి లాంటి వాటికి ఆకర్షితులై, వాటిపై అధ్యయనాలు చేసి దేశం కోసం పాటుపడిన వ్యక్తి దీన్ దయాళ్ అని కల్యాణ్ చక్రవర్తి అన్నారు. బీజేపీని పటిష్టం చేసేందుకు ఆయన ఎంతో కృషి చేశాంన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి బొద్దులూరి ఆంజనేయులు, కార్యదర్శి శివాజీయాదవ్, జిల్లా కార్యదర్శి విజయరావు, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ దుంప కోటిరెడ్డి, జిల్లా ఐటీ కన్వీనర్ గుర్రం సత్యనారాయణ, గరికపాటి వంశీకృష్ణ, శ్రీలక్ష్మీ,సత్యవతి, కావూరి వాసు, సతీశ్, సాయి పాల్గొన్నారు.

## తల్లిదండ్రులను గౌరవించాలి

**ఒంగోలు, ప్రభాతవార్త**



ఒంగోలులోని సెయింట్ థెరీసా చర్చి నవదిన వేడుకలలో భాగంగా గురువారం తల్లిదండ్రులను గౌరవించడం అనే అంశంపై భోదించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రెవరెండ్ ఫాదర్ షడ్రిక్ మాట్లాడుతూ పిల్లలను కనిపించి విద్యాబుద్ధులు నేర్పించి ప్రయోజకులు చేసిన తల్లిదండ్రులను నేటి సమాజంలో వారి పిల్లలు వారి బాధ్యత మరిచి తల్లిదండ్రుల పట్ల అమర్యాదుగా మరియు కఠినంగా ప్రవర్తించుచున్నారు. అలా ఉండకుండా మంచి బిడ్డలుగా జీవించాలని అందుకు ఏసుక్రీస్తు బోధనలను మన జీవితంలో పాటించటం వలన మంచి బిడ్డలుగా సమాజంతో కీర్తింపబడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చర్చి ఫాదర్ డిఎస్ పాల్ సహాయక ఫాదర్ హృదయ రాజు, ఉపదేశి రాయప్ప కొనియాడ వనబడుతున్న మహేంద్ర నగర్ సంఘ పెద్దలు కే జోసఫ్ పాల్గొన్నారు. అనంతరం దివ్యబలి పూజ సమర్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలి

**కొండపి, ప్రభాతవార్త**




స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో ప్రజలంద అర్చూ భాగ్యస్వామ్యం కావాలని ఎంపీడీవో రామాంజనేయులు అన్నారు. గురువారం మండలంలోని కే ఉప్పలపాడు గ్రామంలో నిర్వహిస్తున్న స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రత ఆరోగ్యానికి భద్రత అని అన్నారు. స్థానిక సచివాలయంలో,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏక్ దిన్,ఏక్ గంట,ఏక్ సాత్‌లో భాగంగా వీధులను శుభ్రపరిచి శ్రమదానం చేశారు. ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ దయామని,ఎంపీటీసీ విజయలక్ష్మి,సెక్రటరీ పుష్పలత, సచివాలయం సిబ్బంది,జాతీయ గ్రామీణ ఉపాధి హామీ సిబ్బంది,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చామ పంటలో రకాలుని ఎంపిక చేసి దిగుబడులు పెంచుకోవాలి

**కొత్తపట్నం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**



రైతులు చా మ పంటలో రకాలను ఎంపిక చేసుకుని దిగుబడును పెంచుకోవాలని దర్శి ఉద్యాన పరిశోధన క్షేత్రం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ఎం రవీంద్ర బాబు అన్నారు. గురువారం ఈతముక్కల గ్రామం నందు ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో శ్యామ పంట రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి దర్శి ఉద్యాన పరిశోధన సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ఎం రవీందర్ బాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన రైతులు తోమాట్లాడుతూ చామ పంటలో నాణ్యమైన రకాలను ఎంచుకొని దిగుబడులు పెంచుకోవాలని అన్నారు. ఎరువులు యాజమాన్యం. సస్యరక్షణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి ఎన్ తేజ హెచ్ ఇ ఓ కొత్తపట్నం. వి ఏ ఏ లు ఈతముక్కల రైతులు పాల్గొన్నారు.

# ప్రకాశం



తెలుగు జాతీయ దినపత్రిక వార్త

## విమానాశ్రయానికి కేటాయించిన భూములను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

**కొత్తపట్నం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**



కొత్తపట్నం మండలం, ఆలూరు గ్రామ పరిధిలో విమానాశ్రయం ఏర్పాటులో భాగంగా ప్రతిపాదించిన భూములను జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణతో కలిసి పరిశీలించిన జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు. అల్లూరు ఆలూరు కనెక్టివిటీ రోడ్డు లో నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ వెంట ఇంచార్జి ఆర్డీఓ కళావతి, తహసిల్దార్ శాంతి కుమారి తదితరులు పాల్గొన్నారు.

## దిగివచ్చిన మందులు




*- భారీగా తగ్గిన ఔషధాల ధరలు*
*- ప్రాణాంతక మందులపై జీఎస్టీ ఎత్తివేత*
*- అందుబాటులో బీపీ, షుగర్ పరికరాలు*
*- ఎక్కడైనా తగ్గింపు రేట్లకు అమ్మకపోతే చర్యలు*

**ఒంగోలు, ప్రభాతవార్త**

వస్తు సేవల పన్ను జీఎస్టీ) ఎత్తివేయడంతో ఔషధాల ధరలు భారీగా తగ్గాయి. క్యాన్సర్, గుండె, లివర్ మానవ అవయవాల మార్పిడి, ఇతర ప్రాణాంతక వ్యాధులపై, అవసరమైన 36 ఔషధాలపై జీఎస్టీ ఎత్తివేయడంతో ధరలు తగ్గుముఖం పట్టాయి. కుటుంబ నియంత్రణకు ఉపయోగపడే గర్భనిరోధక మందులు, క్రిటికల్ కేర్‌కు ఉపయోగించే ఔషధాలు, శానిటరి న్యాప్‌కిన్‌లు, వంటివాటిపై జీఎస్టీ ఎత్తివేశారు. అలాగే కొన్ని రకాల వ్యాధినిరోధక టీకాలు, హైపటైటిస్ వ్యాధి నిర్ధారణ కిట్‌లు, అర్థోపెటిక్ ఉపకరణాలు, వీల్‌చైర్లు, ట్రై సైకిళ్లు, దివ్యాంగులకు కోసం ఉపయోగించే పరికరాలు, గుండె వ్యాధుల్లో వినియోగించే స్టంట్‌లు, శిశువుల బాల ఉత్పత్తులతో పాటు బీపీ, షుగర్ పరికరాలు కొన్ని ఔషధాలపై గతంలో 12 శాతం ఉన్న పన్ను రేటు ఇప్పుడు ఐదు శాతానికి తగ్గించారు. ధరలు ఈనెల 22 నుంచి అమల్లోకి వచ్చాయి. జిల్లా వ్యాప్తంగా సుమారు 3వేల ఔషధ దుకాణాలు ఉన్నాయి. ఇందులో హోల్‌సేల్ దుకాణాలు 400 వరకు ఉన్నాయి. ఒక్క ఒంగోలు నగరంలోనే సుమారు 800 ఔషధాల దుకాణాలు ఉన్నాయి. ఇందులో కార్పొరేట్ ఆసుపత్రులకు సంబంధించి ఉన్న ఔషధ దుకాణాల్లో ప్రతి రోజు రూ.5లక్షల నుంచి రూ.10లక్షల వరకు అమ్మకాలు జరుగుతుంటాయి. ఇక జిల్లా వ్యాప్తంగా ఉన్న దుకాణాలతో కలిపి మొత్తం ప్రతి రోజు 2.50కోట్ల ఔషధ రూపేనా వ్యాపారం జరుగుతుంటాయి. మొత్తం మీద జీఎస్టీ ఎత్తివేయడంతో ఔషధాల ధరలు రోగులకు మరింత అందుబాటులోకి వచ్చాయి. జిల్లాలో తగ్గిన ఔషధ ధరల ప్రకారం తప్పక అమ్మాలని, ఎవరైనా ఇందుకు విరుద్ధంగా పాత రేటుకు అమ్మితే చర్యలు తీసుకుంటామని ఔషధ నియంత్రణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. జీఎస్టీ కొత్త నిబంధనల ప్రకారం ఔషధాలు అమ్మాలని వ్యాపారులకు తెలియజేశాం. జీఎస్టీ ఎత్తివేసిన మందులకు అనుగుణంగా అమ్మకాలు చేయాల్సి ఉందని జిల్లా కెమిస్ట్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు జీవీ రెడ్డి తెలిపారు.

## గడువులోగా బీకేవీ ఎక్స్‌ప్రెస్ హైవే
## పనులు పూర్తిచేయాలి: కలెక్టర్ రాజాబాబు

**తాళ్లూరు, సెప్టెంబర్ 25,ప్రభాతవార్త**



బెంగుళూరు కడప విజయవాడ ఆరులైన్ల ఎక్స్‌ప్రెస్ హైవే పనులను నిర్దేశించిన గడువులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు,అధికారులను,కాంట్రాక్టర్లను ఆదేశించారు. గురువారం కలెక్టర్ రాజాబాబు, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాల కృష్ణతో కలిసి తాళ్ళూరు వద్ద జరుగుతున్న బీకేవీ ఎక్స్ ప్రెస్‌హైవే పనులను పరిశీలించారు. అధికారులు, సంబంధిత నిర్మాణ ప్రతినిధుల నుండి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నేషనల్ హైవే అధికారులు, బీ కే వీ నిర్మాణ కాంట్రాక్ట్ ప్రతినిధులతో కలెక్టర్ సమావేశమై ప్యాకేజీ వారిగా పనుల పురోగతిపై సమీక్షి ంచారు. ఈ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణ పనులు ప్రకాశం జిల్లా పరిధిలో మొత్తం 5 ప్యాకేజీల్లో 110 కిలో మీటర్ల మేర పనులు జరుగుతున్నాయి. 2026 మే నెలాఖరు నాటికి ఈ పనులు పూర్తి చేయాల్సి ఉందని, ఈ రోడ్డు నిర్మాణానికి సంబంధించి భూ సేకరణ ప్రక్రియ పూర్తి కావడం జరిగిందని నేషనల్



హైవే పీడీ, కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని రోజు వారీ లక్ష్యాలను నిర్దేశించుకొని నిర్ణీత సమయంలోపు ఎక్స్ ప్రెస్ వే పనులను పూర్తి చేయాలన్నారు. నిర్మాణానికి సంబంధించి క్షేత్ర స్థాయిలో ఏమైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని, నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్, నిర్మాణ కాంట్రాక్ట్ ప్రతినిధులకు సూచించారు. కార్యక్రమంలో నేషనల్ హైవే పీ డీ అనిల్ కుమార్, ఇన్ చార్జ్ ఆర్డీఓ కళావతి, తహసీల్దార్ బచ్చుల వెంకట రమణారావు, ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, జెడ్పీటీసీ మారం వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీ ఐ. వెంకటేశ్వర రెడ్డి, సర్పంచ్ మేకల చార్లెస్ సర్జన్,టీడీపీ మండల అధ్య క్షుడు మేడగం వెంకటేశ్వర రెడ్డి,నాయకులు గొల్లపూడి వేణు బాబు, రామయ్య,డీటీ ఫణీంద్ర, రీ సర్వే డీటీ ప్రశాంత్, ఆర్ఐ సుధీర్‌బాబు, మండల సర్వేయర్ మహేష్, వీఆర్వో చంద్రశేఖర్‌రావు, రోడ్డునిర్మాణ కాంట్రాక్ట్ ప్రతినిధులు, తదితరులు

## వైకాపా హయాంలో నకిలీ మద్యంతో
## ప్రాణాలు కోల్పోయారు

*- ఇసుక దందా మీ ప్రభుత్వ హయాంలో జరగలేదా..*
*- భూకబ్జాలకు పాల్పడింది మీ నేతలే..*
*- మార్కాపురం నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ కందుల రామిరెడ్డి*

**మార్కాపురం,సెప్టెంబర్ 25 ప్రభాతవార్త**




వైకాపా ప్రభుత్వ హయాంలో నకిలీ మద్యం తాగి వేల మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారని, ఈ విషయాన్ని వైకాపా నాయకులు గుర్తించుకోవాలని మార్కాపురం నియోజకవర్గం పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జ్ కందుల రామిరెడ్డితీవ్రంగా విమర్శించారు. మార్కాపురం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గత ప్రభుత్వ విధానాలను తీవ్రంగా విమర్శించారు. 2021 వ సంవత్సరం మే నెలలో అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 17 కాలేజీ లతోపాటు మార్కాపురం కాలేజీ కూడా వర్చువల్ గా శంకుస్థాపన చేశారని కానీ ఈ 17 కాలేజీల్లో కేంద్ర ప్రభుత్వం 5 కాలేజీలకే అనుమతి ఇచ్చారన్నారు. ఆ సమయంలో శంకుస్థాపన చేసిన మార్కాపురం మెడికల్ కాలేశాలను తిరిగి కుటుంబ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేంతవరకు ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. అప్పటి వైసిపి ప్రభుత్వం జిల్లాకు ఒక వైసిపి పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకున్నారే తప్ప మెడికల్ కళాశాల గురించి పట్టించుకోలేదన్నారు. ఆనాడు మెడికల్ కళాశాల నిర్మాణం గురించి పూర్తిగా వదిలేసిన వైకాపా ప్రభుత్వం నేడు అసత్య ప్రచారాలు చేస్తూ పబ్బం గడుపుకోవడం మంచి సమంజసం కాదన్నారు. రాయవరంలో మెడికల్ కాలేజీ ఏర్పాట్లు చేస్తున్నట్లు ముందే తెలిసి భూములు కొనుగోలు చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసి కోట్లు గడించారన్నారు. మార్కాపురం ప్రాంతానికి మెడికల్ కాలేజీ ఎంతో అవసరమని ఈ ప్రాంత ప్రజలు వైద్యం కోసం సుదీర్ఘ ప్రాంతాలైన గుంటూరు విజయవాడ,హైదరాబాదు కు వెళ్లాల్సి వస్తుందని గతంలో శాసనసభ్యులుగా పనిచేసిన తమరు ప్రభుత్వంపై ఒత్తిడి చేసి మెడికల్ కాలేజీని ఎందుకు పూర్తి చేయలేకపోయారో సమాధానం చెప్పాలన్నారు ఇసుక మాఫియా వైకాపా హేయములోనే నడిచిందని 2014-19వ సంవత్సరంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో టన్ను ఇసుక 950 రూపాయలకే సరఫరా చేస్తే, 2019 2024 మధ్య రాష్ట్రంలో వైసిపి పాలన సాగిందని మార్కాపురం మార్కెట్ యార్డులో ఇసుక టన్ను ముక్కు పిండి 1650 రూపాయలు వసూలు చేసిన విషయము మరిచారా! ఇప్పుడు ఇసుక దాదాపు 250 కిలోమీటర్ల దూరం నుంచి తీసుకురావాల్సి వస్తుందని రవాణా చార్జీలు భారీగా పెరిగాయని , దీనికి తోడు డీజిల్ రేట్లు అధికం కావడంవల్ల గతంతో పోల్చుకుంటే ఇప్పుడు టన్ను ఇసుక ధర 1150 రూపాయలకే సరఫరా చేస్తున్నామన్నారు. వైకాపా ప్రభుత్వ హయాంలో జరిగిన నకిలీ మద్యం అమ్మకాలతో వేల సంఖ్యలో జనాలు ప్రాణాలు కోల్పోయిన విషయం మర్చిపోవద్దన్నారు. మార్కాపురం ప్రాంతంలో కూడా వందల సంఖ్యలో బాధితులు ఉన్నారని, మద్యం స్కామ్ లో ఈడీ విచారణలో మీ నేతల పేర్లు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయని దీనికి మీరు సమాధానం చెప్పగలరా అని ప్రశ్నించారు. మీ చుట్టూ తిరిగే నేతలే భూకబ్జాలకు పాల్పడ్డారన్నారు. 2014-19 మధ్య తెలుగుదేశం పరిపాలనలో 1450 కోట్ల రూపాయలు వెలుగొండ ప్రాజెక్టుకు ఖర్చు పెట్టడం జరిగిందని, కానీ 2019 24 మధ్యకాలంలో వైసిపి పాలనలో కేవలం 950 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు చేశారని,దీన్నిబట్టి ఎవరికీ వెలుగొండ ప్రాజెక్టుపై చిత్తశుద్ధి ఉందో తెలుసుకోవాలని అన్నారు. ప్రాజెక్టు పూర్తయిందని గత ముఖ్యమంత్రి గారు పైలాన్ వేసి ప్రజలను నిలువునా దగా చేశారని నిర్వాసితులకు ఆర్ఆర్ ప్యాకేజీ ఇవ్వకుండా పూర్తికాని వెలుగొండ ప్రాజెక్టును పూర్తయిందని సంబరాలు చేసుకోవడం సిగ్గుచేటున్నారు. విలేకరుల సమావేశంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో
## వైభవంగా శ్రీ దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలు

*- శ్రీ కాత్యాయని దేవి అలంకరణతో భక్తులకు దర్శన భాగ్యం కలిగించిన అమ్మవారు*
*- 108 పట్టు చీరల అలంకారంతో భక్తులను అనుగ్రహించిన వాసవి అమ్మవారు*

**చీమకుర్తి,ప్రభాతవార్త**



చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో శ్రీ దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి నాలుగవ రోజు గురువారం పార్వతీ దేవి అమ్మవారు శ్రీ కాత్యాయనీ దేవి అలంకరణతో భక్తులకు దర్శనం ఇచ్చారు. శ్రీ దేవీ శరన్నవరాత్రి వేడుకలు సందర్భంగా శ్రీ హరిహర క్షేత్రంలో వేంచేసి ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమశ్వరి అమ్మవారికి శిద్దా లక్ష్మీపద్మావతి ఆధ్వర్యంలో 108 పట్టుచీరల అలంకారం భక్తి పారవశ్యం పెల్లుబికింది. మహిళా భక్తులు పెద్ద ఎత్తున హాజరై అమ్మవారికి పట్టు చీరలు సమర్పించి స్వయంగా అలంకరించడం విశేషంగా నిర్వహించారు. వినూత్నంగా జరిగిన అమ్మవారి పట్టుచీరల అలంకారం చూడటానికి భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. శుక్రవారం శ్రీ మహాలక్ష్మీదేవి అలంకారం 5 లక్షలతో కరెన్సీ నోట్ల అలంకారంతో భక్తులకు అమ్మవారు దర్శన భాగ్యం కలిగిస్తారని శిద్దా లక్ష్మీపద్మావతి తెలిపారు. శిద్దా వెంకటేశ్వర్లు, వెంకట సుబ్బమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శిద్దా పాండురంగారావు దంపతులు, శిద్దా సుధాకర్ దంపతులు, శిద్దా సాయి బాబా దంపతులు చలువాది బదరీ నారాయణ, కొణిజేటి సువర్ణ,గాదంశెట్టి లక్ష్మి, చలువాది మాధవి, కూరపాటి ధనలక్ష్మి, దాట్ల సువర్చల, ఏ.అరుణ, మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఈత సరదా మృత్యు
## పరదా కాకూడదు - జిల్లా ఎస్పీ

**ఒంగోలు, ప్రభాతవార్త**



దసరా సెలవుల్లో సరదా కోసం ఈతకు వెళ్లి ప్రాణాల మీదకు తెచ్చుకోని మీ కుటుంబ సభ్యులకు గర్భశోకాన్ని కల్గించవద్దని ప్రకాశం జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు అన్నారు. పిల్లలు ఈతకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల ప్రకాశం జిల్లాలోని వాగులు, వంకలు, చెరువులు, కుంటలు, కాలువలు పూర్తిగా నిండిపోయాయి. నీటి మట్టం పెరగడం వల్ల అనేక చోట్ల ప్రమాదకర పరిస్థితులు ఏర్పడినట్లు గమనించబడింది. దసరా సెలవుల నేపథ్యంలో గ్రామాలు, పట్టణాల శివార్లలో ఉన్న చెరువులు, బావులు, కాలువల్లో పిల్లలు,యువకులు ఈతకు వెళ్లడం వల్ల ప్రమాదకరమైన ఘటనలు జరగొచ్చని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. చిన్నారులు, విద్యార్థులు, యువకులు తమ విలువైన ప్రాణాలను సరదా కోసం ప్రమాదంలోకి నెట్టుకోకూడదని ఆయన అన్నారు. జిల్లా లోని అన్ని చెరువులు, జలాశయాలు, నీటి ప్రవాహ ప్రాంతాల్లో పోలీసులు ముందస్తు భద్రతా చర్యలు తీసుకోవాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలు ఎక్కడికి వెళ్తున్నారో గమనించి, ఈతకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఈత రాకున్నా ఇతరుల ఒత్తిడికిలోనై నీటిలోకి దిగకుండా అడ్డుకోవాలని సూచించారు.

## మందు వికటించి
## ఆర్ఎంపి వైద్యుని చేతిలో వ్యక్తి మృతి

**కొండపి, ప్రభాతవార్త**



వైద్యం ఉంటే ఏమిటో వారికి తెలియదు అయినా వైద్యులుగా చాలామంది అవుతున్న ఆర్ఎంపీలు చేస్తున్న వైద్యం వలన ప్రజల ప్రాణాలు నిలువన పోతున్నాయి బుధవారం కొండపిలో ఆర్.ఎం.పి వైద్యుడు చేసిన వైద్యం వికటించి ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన కొండకులో కలకలం రేపింది వివరాల్లోకి వెళితే మరిపూడి మండలం ధర్మవరం గ్రామానికి చెందిన మూడే రమణారెడ్డి 50 అని వ్యక్తి జ్వరం, విరోచనాలు వలన వైద్యం కోసం కొండ పి లోని ఎన్టీఆర్ బొమ్మ సమీపంలో ఒక ఆర్.ఎం.పి వైద్యశాలకు వెళ్ళాడు అందులోని ఆర్.ఎం.పి వైద్యుడు అది ప్రమాదకరమైన వ్యాధిగా వారికి చూపించి సంబంధం లేని మందు ఇంజక్షన్ రూపంలో రోగికి అందించగా వెంటనే మందు ఒకటి నుంచి విరోచనాలు ఎక్కువ అక్కడే పడిపోయాడు అతని పరిస్థితి విషమంగా మారి కామాలోకి వెళ్లాడని రోగి బంధువులు తెలి వెంటనే ఆర్ఎంపి వైద్యుడు ప్రమాదాన్ని గుర్తించి దాని నుండి తప్పించుకునేందుకు మెరుగైన వైద్యం పేరుతో పొదిలి రోడ్లోని మరోవైద్యశాలకు రోగిని పంపించేశారు పంపించాడు ఆయా వైద్యశాలలో పేషెంట్ పరిస్థితి చూసిన ఆ పాస్టర్ హాస్పిటల్ లో డాక్టర్లు ఇక్కడ కుదరమని ఒంగోలు తీసుకెళ్లాలని వారు సూచించడంతో అపస్మార్క స్థితిలో ఉన్న రోజుని ఓ ప్రైవేటు అంబులెన్స్ లో ఒంగోలు ప్రైవేట్ వైద్యశాలలో వైద్యశాలకు తీసుకువెళ్లారు అక్కడున్న వైద్యులు పరిశీలించి అతని చనిపోయినట్లుగా తెలిపారని మృతుని బంధువులు తెలిపారు తెలిపారు తెలిసి తెలియని వైద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఆర్ఎంపీల చర్యలు తీసుకోవాలని మృతుని తల్లిదండ్రులు కోరారు

6_6.qxd 9/26/2025 12:14 AM Page 1



## నార్కోటిక్ డ్రగ్స్‌కు విద్యార్థులు దూరంగా ఉండాలి

### - డ్రగ్ ఇన్స్పెక్టర్ ఉషారాణి





**మార్కాపురం ప్రభాతవార్త**
నార్కో టిక్ డ్రగ్స్‌కు విద్యార్థులు దూరంగా ఉండాలని మార్కాపురం డ్రగ్ ఇన్స్పెక్టర్ ఉషారాణి కోరారు. జార్జి ఫార్మసీ కళాశాలలో వరల్డ్ ఫార్మసిస్ట్ డే సందర్భంగా వాలెడిక్టరీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులను ఉద్దేశించి డ్రగ్ ఇన్స్పెక్టర్ ఉషారాణి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకోవాలన్నారు. ఫార్మసిస్టులు సమాజసేవలో ముందుండాలన్నారు. నాణ్యమైన ఫార్మసీ విద్యతో భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలన్నారు. ఫార్మర్ ఫార్మసీ విద్యార్థులకు మంచి అవకాశాలు లభిస్తాయన్నారు. ఫార్మసిస్టుల పాత్రబాధ్యతలను ఆమె వివరించారు. నేషనల్ ఫార్మకోవిజిలెన్స్ వీక్ వాలెడిక్టరీ ప్రోగ్రామ్‌కు ప్రత్యేక అతిథిగా హాజరైన ఒంగోలు జి.జి.హెచ్ ఫార్మకాలజీ విభాగానికి చెందిన డా. గోకుల్ మాట్లాడుతూ ఫార్మసీ విద్యార్థులు సమాజాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలన్నారు. సెమిస్టర్ లాంచ్ ప్రోగ్రామ్‌కు ఆంధ్ర కేసరి యూనివర్సిటీ డీన్ డా.జి.రాజమోహన్‌రావు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. అడ్వర్స్ డ్రగ్ రియాక్షన్స్ ఎడిఆర్) ఎడిఆర్ ఫారమ్ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. డా. రాజమోహన్‌రావు ఫార్మసిస్టుల ప్రాముఖ్యతను వివరిస్తూ, విద్యార్థులు సమాజ సేవలో ముందుండాలని సూచించారు. కళాశాల డైరెక్టర్ డా. ఆదిమూలపు సతీష్ మాట్లాడుతూ, ఫార్మసిస్టులు ఆరోగ్యరంగంలో పోషించే కీలక పాత్రను వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. డి.ప్రసన్నకుమార్, అధ్యాపకులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## బిఎస్ఎన్ఎల్ పెన్షనర్స్ సమస్యలు పరిష్కరించాలి



**మార్కాపుర,సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**
భారత సంచార నిగమ్ లిమిటెడ్ (బిఎస్ఎన్ఎల్) పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశం గురువారం పూలసుబ్బయ్య శాంతిభవనంలో నాయకులు ఎమ్ .కృష్ణారావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా బి. బ్రహ్మానందరెడ్డి, ఆర్ నాగేశ్వరరావులు హాజరై మాట్లాడుతూ పెన్షనర్స్ సమస్యలు పరిష్కరించాలని, కొత్తగా వచ్చే పే కమిషన్ లో పెన్షనర్స్ కు వర్తించదని, అలాగే కొత్తగా అనౌన్స్ చేసే డిఏలో పెన్షనర్స్ ను కలపమని కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రస్తావించడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. పే రివిజన్ బెన్ఫిట్స్ కొత్తగా ప్రకటించే డిఏలు పెన్షనర్స్ కూడా వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా ఎం. కృష్ణారావు కార్యదర్శిగా ఎస్ ఏ సలీం, కోశాధికారిగా పి. శంకర్రావులు ఎన్నికయ్యారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ నాయకులు అందే నాసరయ్య, నియోజకవర్గ సిపిఐ ఎస్కే కాసిం, నాయకులు మంగయ్య, హుస్సేన్ పీరా, సుభాని, వీరయ్య, జాకోబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిని ఉన్నత పాఠశాలకు కేటాయింపు

### - కలెక్టర్‌కు సబ్‌కలెక్టర్ త్రివినాద్ ప్రతిపాదనలు



**మార్కాపురం ప్రభాతవార్త**
మార్కాపురం మండలం పెద్ద యాచవరం గ్రామములోని ప్రాథమికోన్నత పాఠశాలను 2023 సంవత్సరములో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలగా అప్ గ్రేడ్ చేశారు. 215 మంది విద్యార్థులకు కేవలం నాలుగు తరగతి గదులు మాత్రమే ఉండడం వల్ల నిత్యం విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. సరిపడు తరగతి గదులు లేక విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు మార్కాపురం సబ్ కలెక్టర్ వినతి పత్రం అందజేశారు. ఆ అభ్యర్థన మేరకు సర్వే నెం. 201ది2 నందు గల 5 ఎకరములు ప్రభుత్వం భూమిని ఉన్నత పాఠశాలకు కేటాయిస్తూ సబ్ కలెక్టర్ త్రివినాద్ జిల్లా కలెక్టర్ రాజబాబుకు ప్రతిపాదనలు పంపనన్నారు. సబ్ కలెక్టర్ బి.సహదిత్ వెంకట త్రివినాగ్ గురువారం ప్రభుత్వ భూమి పరిశీలించారు. పాఠశాలకు అనువైన స్థలంగా భావిస్తున్న ఆ స్థలాన్ని పాఠశాల కేటాయించేలా. సంబంధిత ప్రతిపాదనలు జిల్లా కలెక్టర్ కి పంపిస్తున్నట్లు సబ్ కలెక్టర్ తెలిపారు. సబ్ కలెక్టర్ వెంట తహసీల్దార్ చిరంజీవి, గ్రామ రెవెన్యూ అధికారి, గ్రామ సర్వేయర్, గ్రామ సర్పంచ్ ఉన్నారు.

## సిపిఐ జాతీయ సమితి సభ్యులుగా రావులపల్లి రవీంద్రనాథ్




**మార్కాపురం ప్రభాతవార్త**
భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐలో మార్కాపురం ప్రాంతానికి చెందిన రావులపల్లి రవీంద్రనాథ్ కు పార్టీలో అరుదైన గౌరవం దక్కింది. ఆ పార్టీ జాతీయ మహాసభలు ఈనెల 21 తేదీ నుండి 25 వ తేదీ వరకు పంజాబ్ రాష్ట్ర రాజధాని చండీఘర్ లో అత్యంత ఉత్సాహపూరితమైన వాతావరణంలో జరిగాయి. ఈ సందర్భంగా పార్టీ మహాసభలో జాతీయ సమితిని ప్రతినిధులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అందులో భాగంగా రావులపల్లి రవీంద్రనాథ్ జాతీయ సమితి సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈయన స్వర్గీయ సిపిఐ నాయకులు రావులపల్లి చెంచయ్య కుమారుడనే విషయం అందరికీ తెలిసిందే. రవీంద్రనాథ్ చిన్నప్పటినుండి వామపక్ష భావజాలాన్ని పుణికి పుచ్చుకున్నారు. ఈయన వామపక్ష విద్యార్థి సంఘమైన ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, జాతీయ ఉపాధ్యక్షులుగా బాధ్యతలను నిర్వహించారు. అలాగే ప్రస్తుతం రాష్ట్రంలో కార్మిక వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఏఐటియుసికి రాష్ట్ర అధ్యక్షులుగా పనిచేస్తున్నారు. సిపిఐ జాతీయ సమితి సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా రవీంద్రనాథ్‌కు పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాసంఘాల ప్రతినిధులు అభినందనలు తెలిపారు.

## చుండూరి దంపతులకు గార్లపాటి దంపతుల సత్కారం



**అద్దంకి , సెప్టెంబరు 25 ,ప్రభాతవార్త**
సింగరకొండలోని శ్రీప్రసన్నాంజనేయస్వామి పాలకమండలి అధ్యక్షులుగా చుండూరి మురళీ సుధాకరరావును నియమించారు. ఈ నేపద్యంలో మురళీ సుధాకరరావు దంపతులను స్థానిక శ్రీకన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో పూజల అనంతరం పట్టణ టిడిపి సీనియర్ నాయకులు గార్లపాటి శ్రీనివాసరావు ఆయన సతీమణి శివకుమారీలు ఘనంగా సత్కరించి, అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు.

## వృత్తి విద్యా కోర్సుల ద్వారా విద్యార్థులకు ఉపాధి అవకాశాలు

### - హెచ్ఎం అంజనీ దేవి



**కొరిశపాడు , సెప్టెంబరు 25 ,ప్రభాతవార్త**
వృత్తి విద్యా కోర్సుల ద్వారా ఆధునిక సాంకేతికతలను నేర్చుకోవడంతో విద్యార్థిని విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కలుగుతాయని మేదర మెట్ల జడ్పీహెచ్ స్కూల్ హెచ్ఎం అంజనీదేవి తెలిపారు. గురువారం పాఠశాలలో జరిగిన సమావేశంలో ఆమె ఒకేషనల్ ట్రైనర్ రమ్యలతో కలిసి వైద్య విద్య మీద పదో తరగతి విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. రోగులపట్ల చూపించవలసిన శ్రద్ధ వారికి అందించే సేవల గురించి సవివరంగా వివరించారు. ఈ వైద్య విద్య ద్వారా భవిష్యత్తులో ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని కూడా తెలిపారు. ఈ కార్యక్రమంలో పీహెచ్సీ డాక్టర్ జి లిల్లీబాబు, డాక్టర్ శ్రావణి, డాక్టర్ మెర్సీ జోసెఫ్, వైద్య మరియు సర్వ శిక్ష అభియాన్ సిబ్బంది పాల్గొన్నారు.

## 4వ రోజున అన్నదాన సత్రంలో పూజలు



**అద్దంకి, సెప్టెంబరు 25 ప్రభాతవార్త**
సింగరకొండలోని వాసవీ నిత్య అన్నదాన సత్రంలో దేవీ నవరాత్రుల సందర్భంగా 4వ రోజైన గురువారం కాత్యాయని దేవి అలంకారంలో, కాశీ అన్నపూర్ణ దేవి సమేత కాశీ విశ్వేశ్వరస్వామి అలంకారం చేసి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాతలు చిన్ని శ్రీమన్నారాయణ, ధర్మపత్ని సీతాదేవి దంపతులు, పులిపాటి శ్రీనివాసరావు దంపతులు, చామర్తి మల్లికార్జునరావు దంపతులు, సత్రకమిటీ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. తదుపరి ప్రసాద వినియోగం, అన్నప్రసాద్ వితరణ జరిగింది.

## బిఆర్‌కెకి పలువురు సత్కారం



**అద్దంకి ,సెప్టెంబరు 25 ,ప్రభాతవార్త**
అద్దంకి న్యాయస్థానాల ప్రభుత్వ న్యాయవాదిగా నియమితులైన బత్తుల రామకోటయ్యను గురువారం పలువురు కలిసి సత్కరించి, అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. బిఆర్‌కె ని అభినందించిన వారిలో అద్దంకి పట్టణానికి చెందిన జగన్నాధం రాజు, వంగపాటి మహేంద్రకుమార్, అద్దంకి ఉపేంద్ర, వేజెళ్ల అనిల్‌కుమార్, కోఫూరి రవివర్మ, పరుచు ప్రేమ్ స్వరూప్, తదితరులు వున్నారు.

## మంత్రిని కలిసిన ప్రసన్నాంజనేయస్వామి పాలకమండలి సభ్యులు



**అద్దంకి , సెప్టెంబరు 25 ,ప్రభాతవార్త**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన సింగరకొండలోని శ్రీ ప్రసన్నాంజనేయస్వామి పాలకమండలిని ప్రభుత్వం నియమించింది. ఆమేరకు పాలకమండలి సభ్యులు రాష్ట్రవిద్యుత్‌శాఖమంత్రి, అద్దంకి శాసన సభ్యులు గొట్టిపాటి రవికుమార్‌ను ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయనను సత్కరించి, బోకే అందజేశారు. మంత్రిని కలిసిన వారిలో చైర్మన్ చుండూరి సుధాకరరావు, పాలకమండలి సభ్యులు ఆకుల కోటేశ్వరమ్మ, బత్తుల చంద్రశేఖర్, నూతి లక్ష్మీ ప్రసాద్, మద్దా సునీత, ఎల్చూరి వెంకట నారాయణమ్మ, ధూళిపాళ్ల వెంకటరత్నం, గొర్రెపాటి పద్మజ, అరబోలు నాగమ్మ, దేవరపల్లి సురేష్‌బాబు, కోనేటి సుబ్బారావు తదతరులు వున్నారు.

## చింతలపూడిని కలిసిన పులికం



**అద్దంకి , సెప్టెంబరు 25 ప్రభాతవార్త**
అద్దంకి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి ఆశోక్‌కుమార్‌ను అద్దంకి ఎఎంసి మాజీ చైర్మన్ పులికం కోటిరెడ్డి గురువారం పిడుగురాళ్ళలోని సమన్వయకర్త స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట ఎఎంసి మాజీ వైస్ చైర్మన్ కోయి అంకరావు తదితరులు వున్నారు.

## 27న ప్రభుత్వ న్యాయవాదిగా బిఆర్‌కె భాద్యతలు స్వీకరణ



**అద్దంకి, సెప్టెంబరు 25, ప్రభాతవార్త**
అద్దంకి న్యాయస్థానాల ప్రభుత్వ న్యాయవాదిగా కూటమి ప్రభుత్వంచేప్రజాన్యాయవాది బత్తులరామకోటయ్య నియమితులైన విషయం విధితమే. ఈ నేపద్యంలో ఆయన ఎజిపిగా ఈ నెల27వ తేది శనివారం భాద్యతలు స్వీకరించనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి వెలువడిన ఉత్తర్వుల మేరకు, బాపట్ల జిల్లా కలెక్టర్‌నుండి కూడ బిఆర్‌కె ఎజిపి నియామకం, బాధ్యతల స్వీకరణ కొరకు అవరమైన ఉత్తర్వులు అన్నింటినీ గురువారం విడదల చేశారు. ఈ నేపద్యంలో బిఆర్‌కె ఎజిపిగా 27న భాద్యతలు తీసుకోనున్నట్లు ప్రభాతవార్తకు వెల్లడించారు.

## రాజీవ్‌కాలనీ సమీపంలో ప్రమాదం - ఇరువురికి గాయాలు



**అద్దంకి , సెప్టెంబరు 25,ప్రభాతవార్త**
అద్దంకి పట్టణంలో రాజీవ్‌కాలనీ సమీపంలో గురువారం సాయంత్రం ఒక ద్విచక్రవాహనాన్ని కంటైనర్ ఢీకొట్టింది. ఈ సంఘటనలో బాపట్లకు చెందిన సురేంద్రనాధ్, కెవిఎస్ నాగరాజు ద్విచక్రవాహనంపై అద్దంకి నుండి బాపట్లకు వెళుతున్నారు. ఈ నేపద్యంలో ద్విచక్ర వాహనాన్ని కంటైనర్ ఢీకొట్టగా బైక్‌పై వెళుతున్న సురేంద్రనాధ్‌కు తలకు బలమైన గాయం కాగ, అదే వాహనంపై ప్రయాణిస్తున్న కెవిఎస్ నాగరాజుకు చేతికి బలమైన గాయమైయింది. వీరిని 108 వాహనంలో వైద్యశాలకు తరలించారు.

## ప్రసన్నాంజనేయస్వామి పాలకమండలి డైరెక్టర్‌కు సత్కారం



**అద్దంకి , సెప్టెంబరు 25, ప్రభాతవార్త**
సింగరకొండలోని శ్రీప్రసన్నాంజనేయస్వామి దేవస్థాన పాలకమండలి డైరెక్టర్‌గా ఏల్చూరి వెంకటరమణ నియమితులు అయ్యారు. ఈ నేపద్యంలో గురువారం అద్దంకి పట్టణంలోని విశ్వబ్రహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఆలయ ట్రస్టీ ఏల్చూరి వెంకటరమణ, ఏల్చూరి గోపిల దంపతులను విశ్వబ్రహ్మణ సంఘం నేతలు ఘనంగా సత్కరించారు.

## స్వాతి నక్షత్రం సందర్భంగా సింగరకొండలో ప్రత్యేక పూజలు



**అద్దంకి , సెప్టెంబరు 25 ,ప్రభాతవార్త**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన సింగరకొండ పై వెంచేసియున్న శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో గురువారం స్వాతి నక్షత్ర సందర్భంగా ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో పాలకమండలి చైర్మన్ గుంజిశ్రీనివాసరావు దంపతులు, పాలకమండలి సభ్యులు కూడ కుటుంబ సమేతంగా పూజలలో పాల్గొన్నారు. ఆలయ ఇఒ మద్దినేని శ్రీనివాసరావు, పూజా కార్యక్రమాల నిర్వాహణను పర్యవేక్షించారు. ఈ నెల 29న సోమవారం మూలనక్షత్రం ప్రారంభసందర్భంగా నాలుగు రోజుల పాటు స్వామివారి గ్రామోత్సవాలు జరుగుతాయని ఇఒ తెలియజేశారు.

## చుండూరి దంపతులకు కన్యకాపరమేశ్వరి ఆలయ పాలకమండలి సత్కారం



**అద్దంకి, సెప్టెంబరు 25,ప్రభాతవార్త**
సింగరకొండ శ్రీప్రసన్నాంజనేయస్వామి ఆలయ పాలకమండలి అధ్యక్షులుగా చుండూరి మురళీ సుధాకరరావును నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఈనేపద్యంలో అద్దంకి పట్టణంలోని శ్రీచక్ర సహిత శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థాన పాలకమండలి చుండూరి దంపతులను ఆలయ వద్ద ఘనంగా సత్కరించారు. వీరిని సత్కరించిన వారిలో ఊటుకూరి రామకోటేశ్వరరావు, చిన్ని లక్ష్మీశ్రీనివాసరావు, అరవపల్లి హనుమంతరావు, పోకూరి శ్రీనివాసరావు, నేరేళ్ళ శ్రీనివాసరావు, గార్లపాటి శ్రీనివాసరావు తదితరులు వున్నారు.

## మణికేశ్వర ఆలయంలో ఎంపిడిఒ పూజలు



**అద్దంకి , సెప్టెంబరు 25 ,ప్రభాతవార్త**
చినకాశిగా పేరుగాంచిన మణికేశ్వరంలోని శ్రీ భ్రమరాంభ మల్లేశ్వరస్వామి ఆలయంలో అద్దంకి ఎంపిడిఒ వరూధిని పూజలలో పాల్గొన్నారు. అనంతరం స్మార్ట్ రేషన్‌కార్డుల పంపిణీ, స్వచ్ఛభారత్ సేవా కార్యక్రమాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో షేక్ కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పండిట్ దీన్ దయాల్ జయంతి వేడుకలు



**అద్దంకి ,సెప్టెంబరు 25,ప్రభాతవార్త**
ప్రధానమంత్రి పుట్టినరోజు సందర్భంగా మొదలుపెట్టిన సేవా పక్షోత్సవాల కార్యక్రమాల్లో భాగంగా గురువారం పండిట్ దీన్ దయాల్ జయంతి జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం బాపట్ల జిల్లా కొరిసపాడు మండలం మేదరమెట్ల గ్రామంలో సాతులూరి భావన్నారాయణ రాష్ట్ర కార్యవర్గ కిసాన్ వారి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ మల్లికార్జునరావు సీనియర్ నాయకురాలు దమయంతి, మండల సెక్రెటరీ ఈమని వెంకట్ , పి.హరికోటేశ్వరరావు, బాపట్ల జిల్లా మహిళ ఉపాధ్యక్షురాలు మాజీ విజయ రాణి, హరిరావు, పద్మ, కళావతి, బి.రాణి పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగింది.

## గొట్లగట్టులో ఉచితంగా టీబీజీ 104 మినుము విత్తనాలు పంపిణీ



**కొనకనమిట్ల, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**
మండలంలోని గొట్లగట్టులో రైతులకు అపరాల ఆదర్శ గ్రామ పథకం కింద 350 ఎకరాల్లో సాగు చేసుకునేందుకు టీబీజీ 104 మినుము రకం విత్తనాలను రైతులకు ఉచితంగా దర్శి కేవీకే ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కృషి విజ్ఞాన కేంద్రం, ఫోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ జి.రమేష్, డాక్టర్ టి.వెంకటేశ్వరరెడ్డిలు మాట్లాడుతూ టీబీజీ 104 మినుము రకం పంట కాలం 80-85 రోజులు ఉంటుందన్నారు. ఎకరాకి 6 నుంచి 8 క్వింటాలు దిగుబడి వస్తుందని, పల్లాకు తెగులుని తట్టుకుంటుందని తెలిపారు. మినుము పంటలో తీసుకోవాల్సిన సమగ్ర పంట యాజమాన్య పద్ధతులను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి విక్రం, గ్రామ వ్యవసాయ సహాయకులు మని కృష్ణ, మల్టిపుల్ వ్యవసాయ విస్తరణ అధికారి రసూల్, నాయకులు పరిటాల సుబ్బయ్య, తిరుపతయ్య, ఆయా గ్రామంలోని రైతులు పాల్గొన్నారు.

## నేటి నుండి సర్పంచ్‌లు, కార్యదర్శులు, ఇంజనీరింగ్ డిజిటల్ అసిస్టెంట్లకు ప్రత్యేక శిక్షణ

**సంతనూతలపాడు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**
సంతనూతలపాడు మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 26,27వ తేదీల్లో గల రెండు రోజుల పాటు మండల స్థాయిలో సర్పంచ్‌లు, కార్యదర్శులు, డిజిటల్ ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు ప్రత్యేక శిక్షణ జరగనున్నట్లు ఎంపీడీవో డీఎస్‌వీ ప్రసాద్ గురువారం నాడు తెలిపారు. ఈ శిక్షణకు అందరూ హాజరు కావాల్సిందిగా ఆయన కోరారు.

## శ్రీ వైష్ణవి దేవీ అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవారు

### - ప్రాంగణం అంతా అమ్మవారి నామాలతో పరవశించిన భక్తులు



**మార్కాపురం, సెప్టెంబర్ 25 ,ప్రభాతవార్త**
ప్రకాశం జిల్లా మార్కాపురం పట్టణం పదో వార్డులోని విజయ థియేటర్ సమీపంలో ఉన్న శ్రీ నాగేంద్ర కనకదుర్గమ్మ సమేత మల్లికార్జున స్వామి వారి దేవస్థానం లో దసరా శరన్నవరాత్రుల నాల్గవ రోజు ఉత్సవాలు ఘనంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా అమ్మవారు శ్రీ వైష్ణవి దేవి అవతారంలో భక్తులకు దివ్యదర్శనమిచ్చారు. ప్రధాన అర్చకులు పోచంబొట్ల ఉదయ్ కిరణ్ శర్మ మరియు అప్పలాచార్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, విశేషఅలంకారాలు నిర్వహించబడ్డాయి. ఉదయం అభిషేకం, అలంకారం, నైవేద్యం, దీపారాధన వంటి పూజలు భక్తిమయంగా నిర్వహించ బడ్డాయి. పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయాన్ని సందర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ప్రాంగణమంతామంగళవాయిద్యాలు, ఖైజై దుర్గా మాతఖి నినాదాలతో మార్మోగిపోయింది. స్థానిక మహిళలు సంప్రదాయబద్ధంగా కుంకుమార్చనలు నిర్వహించగా, సాయంత్రం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. చిన్నారులు పాటలు, నృత్యాలు, శ్లోకాలతో అమ్మవారిని ఆరాధించగా, పెద్దల సహకారంతో పోటీలు సజావుగా నిర్వహించబడ్డాయి. అన్ని ఏర్పాట్లూ దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో శ్రద్ధతో చేయబడ్డాయి. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పానీయం, ప్రసాదం, మరియు వరుసలలో సజావుగా దర్శనవ్యవస్థ అమలు చేస్తున్నారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో, పూలతో శోభాయమానంగా అలంకరించారు. ఈ సందర్భంగా దేవస్థానం అధ్యక్షులు చదలవాడ అల్లూరిరెడ్డి, కార్యదర్శి భోదనపు వెంకటరెడ్డి, కోశాధికారి పబ్బిశెట్టి ఆదినారాయణ, గురుభవానులు మేడా రంగ సత్యనారాయణ, దాసరి హరిబాబు తదితర కమిటీ సభ్యులు మాట్లాడుతూ"ఈ నవరాత్రుల సందర్భంగా ప్రతి రోజు అమ్మవారికి ప్రత్యేక అలంకారాలు, విశేష పూజలు జరుగుతాయి. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులవ్వాలి" అని కోరారు.

## పరిసరాలను ప్రతి ఒక్కరూ పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### - ఐ.సి.డి .ఎస్.సి.డి.పి.ఓ. పరిమళ

**దొనకొండ,సెప్టెంబర్ 25,ప్రభాతవార్త**
ప్రతి ఒక్కరు కూడా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని దర్శి ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిని శ్రీమతి పరిమళ పేర్కొన్నారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో దర్శి మండల పరిధిలోని అంగన్ వాడి సూపర్ వైజర్ లు అంగన్ వాడి కార్యకర్తలతో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా వారి వారి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని. ఇటీవల కురుస్తున్నటువంటి వర్షాలకు సంభవించే అంటువ్యాధులను అరికట్టేందుకు ప్రతిఒక్కరు కూడా పరిశుభ్రత పాటించాలన్నారు. వర్షాకాలంలో ప్రతి ఒక్కరూ వేడిచేసిన మంచినీళ్ల త్రాగాలని సూచించారు. అంటు వ్యాధులు ప్రబల కుండ ఆరోగ్యశాఖ వారు ఇచ్చే సూచనలు తప్పకుండా పాటించాలని. ఆశ వర్కర్లకు సహకరించాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలోఅంగన్‌వాడి సూపర్‌వైజర్‌లు ఆర్.ఆనందలత. రమాదేవి. మండలం లోని అందరూఅంగన్ వాడి కార్యకర్తలు ఐసిడిఎస్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం



**పొన్నలూరు,సెప్టెంబర్ 25,ప్రభాతవార్త**
మండల కేంద్రమైన పొన్నలూరులో గురువారం ఎంపిడివో పి.సుజాత ఆధ్వర్యంలోస్వచ్ఛతాహి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమములో భాగంగా గ్రామపంచాయతీ భవన పరిధిలోని వీధులలో అధికారులు, పంచాయతీ సిబ్బంది శ్రమదానం చేశారు. అదే విధంగా క్లాప్ మిత్రలకు హెల్త్ క్యాంప్ నిర్వహించి పలు రకాల టెస్టులు నిర్వహించారు. ఈ కార్యక్రమములో పంచాయతీ కార్యదర్శి ఎం.నారాయణ, గ్రామనాయకులు మండవ మురళి, సచివాలయ సిబ్బంది ,అంగన్వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## పోషకాహారంపై అవగాహన కల్పించాలి



**పొన్నలూరు,సెప్టెంబర్ 25,ప్రభాతవార్త**
పోషకాహారం ఆవశ్యకతను అంగన్వాడీ సిబ్బంది తమపరిధిలోని మహిళలు, గర్భిణులు, చిన్నపిల్లల తల్లులకు అవగాహన కల్పించాలని సిడిపివో బి.సుశీల దేవి కోరారు. పోషణ పక్వాడలో భాగంగా గురువారం పొన్నలూరులో ఏర్పాటు చేసిన అంగన్వాడీల సెక్టార్ సమావేశంలో ఆమె మాట్లాడుతూ గర్భిణులు, చిన్నపిల్లలతల్లులు, కిశోర బాలికలకు పోషకహారంలో ఉండే పోషకాల గురించి అవగాహన కల్పించాలని, తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు ఉన్న ఆహార పదార్థాల గురించి తెలియజేయాలన్నారు. చిరుధాన్యాలు, పప్పుదినుసులు, ఆకు కూరలు, నెయ్యి, నూనె, గ్రుడ్లు, పాలు వంటి వాటి గురించి వివరించాలని సూచించారు. ముందుగా గ్రామంలో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ విక్టోరియా , అంగన్వాడీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఫార్మసీ డే వేడుకలు




**సింగరాయకొండ, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**
మండలంలోని కనుమళ్ల పంచాయతీ పరిధిలో నిమలినేని లక్ష్మయ్య ఫార్మసీ కళాశాలలో గురువారం ఫార్మసీ డేను ఘనంగా నిర్వహించారు. స్థానిక కందుకూరు రోడ్డు సెంటర్ నుండి బస్టాండ్ వరకు ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ వైద్యుడు వంశీధర్ ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగాకళాశాల విద్యార్థులు, ఫార్మసిస్టులు ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. అనంతరం మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా. సిహెచ్. సాయిబాబు, మలినేని కాలేజెస్ డైరెక్టర్ డా. ఏ. గోపాల కృష్ణమూర్తి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పి. వెంకటేశ్వర్లు, అధ్యాపక వర్గం సభ్యులు పాల్గొన్నారు.

## గ్రామ స్వచ్ఛతకు ప్రజలు ముందుకు రావాలి

### - ఏపీ జి.బి డైరెక్టర్ ఏపీ వేల్పుల శింగయ్య



**సింగరాయకొండ, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**
గ్రామాలను స్వచ్ఛంగా మార్చే బాధ్యత అందరిదేనని రాష్ట్ర గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ వేల్పుల శింగయ్య స్పష్టం చేశారు. మండలంలోని సోమరాజుపల్లి గ్రామ పంచాయతీలో గురువారం స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమాన్ని మండల అభివృద్ధిఅధికారి జయమణి పర్యవేక్షించారు. ఈసందర్భంగా శింగయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామ పంచాయతీల అభివృద్ధికి కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నా ప్రజల భాగస్వామ్యం లేకుండా స్వచ్ఛ గ్రామ పంచాయతీ సాధ్యం కాదని చెప్పారు. పర్యావరణ పరిరక్షణ, పారిశుద్ధ్యానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఎంపిడీఓ జయమణి మాట్లాడుతూ గ్రామీణఅభివృద్ధి, మౌలిక సదుపాయాలు, సంక్షేమ పథకాలకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ప్రజలు కూడా ప్రభుత్వ పథకాల సద్వినియోగం చేసుకొని గ్రామ స్వచ్ఛతకు తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ వేల్పుల శింగయ్య, డిప్యూటీ ఎంపిడీఓ రమేష్ బాబు, గ్రామ కార్యదర్శి శ్రీనివాసరావు, స్వచ్ఛ భారత్ మండల సమన్వయకర్త చిమట సుధాకర్, ఎన్డీఎ నాయకులు శీలం చంటి, ప్రసాద్, నాసిర్ తదితరులు పాల్గొన్నారు.

## యడవల్లి, గంటవానిపల్లిలో పొలం పిలుస్తోంది



**పెద్దదోర్నాల, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**
పెద్దదోర్నాల మండలంలోని యడవల్లి, గంటవానిపల్లి గ్రామాలలోవ్యవసాయశాఖ ఆధ్వర్యం లో గురువారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాదికారి డి.జవహర్ లాల్ నాయక్ పాల్గొని గ్రామంలో సాగులో ఉన్న మిరప, పత్తి పంటలను సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులకు యూరియా అవుట్ రీచ్ గురించి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. అలాగే రసాయన ఎరువులు పంటకు అవసరం మేరకు మాత్రమే వాడాలని, యూరియా సంబంధించిన ఎరువులు వాడకం తగ్గించాలని, నానో యూరియాను పై పాటుగా పంటపై పిచికారి చేసుకోవాలని తెలిపారు. అలాగే పీఎండీఎస్ ద్వారా కూడా పంటలకు కావాల్సిన పోషకాలు పంటకు అందుతుంది కాబట్టి రైతులు మనకు అందుబాటులో ఉండే 8-10 రకాలైన విత్తనాలను పొలంలో చల్లుకొని 30-35 రోజులలో భూమిలో కలియదున్నినట్లయితే మొక్కకు కావాల్సిన సేంద్రియ కర్బణం అందుతుందని కాబట్టి ఈ విధంగా చేసుకొని యూరియా సంబంధించిన ఎరువులను తగ్గించాలని తెలిపారు. అలాగే పొగాకు పంట ప్రభుత్వం వారు నిషేధం చేయడం జరిగింది. కాబట్టి పొగాకు పంటకు బదులుగా మినుము, మొక్కజొన్న, జొన్న, అలసంద, రబి, కంది, శనగ, సోయాచిక్కుడు పంటలు రబి కాలంలో రైతులు సాగు చేయాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీహెచ్ఏ కృష్ణవేణి, ఏపీసీఎన్ఎఫ్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

7_7.qxd 9/26/2025 12:16 AM Page 1



## మంత్రి నిమ్మల కుమార్తె వివాహానికి హాజరైన కదిరి పార్థసారథి



**సీఎస్‌పురం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కుమార్తె శ్రీజ, పవన్ కుమార్‌ల వివాహ వేడుక బుధవారం పాలకొల్లులో జరిగింది. ఈ వివాహ వేడుకలో కదిరి బాబురావు వ్యవసాయ కళాశా సెక్రటరీ, కరస్పాండెంట్ కదిరి పార్థసారథి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీడీఎంఐ జాతీయ అధ్యక్షుడు చందన రామేశ్వరరావు, సాయినార్ ల్యాబ్ డైరక్టర్ తాతారావు, ఎస్‌వీ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**వెలిగండ్ల, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**
స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా మండలంలోని మరపగుంట్ల పంచాయతీలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కేలం ఇంద్ర భూపాల్‌రెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ భాషా ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బంది, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, గ్రామస్తుల భాగస్వామ్యంతో భారీ ఎత్తున మరపగుంట్ల పంచాయతీలో స్వచ్ఛత ర్యాలీ నిర్వహించి సచివాలయ, గ్రామ పరిసరాలను శుభ్రం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ భాషా, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కేలం ఇంద్రభూపాల్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవడం వలన ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండడం జరుగుతుందని తెలిపారు. అనంతరం స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన వెలిగండ్ల పంచాయతీలో ప్రత్యేక శ్రమదానం కార్యక్రమాలు చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సచివాలయం చుట్టు పక్కల ఉన్న పిచ్చి మొక్కలను తొలగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ భాషా, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కేలం ఇంద్రభూపాల్‌రెడ్డి, ఎంపీటీసీ చిలకల వెంటేశ్వర్‌రెడ్డి, వెలిగండ్ల మాజీ సర్పంచ్ చౌడారెడ్డి, మండల కోఆర్డినేటర్ అన్నపురెడ్డి కృష్ణారెడ్డి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు టీకాలు వేయించాలి



**వెలిగండ్ల, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**
పశువులకు గాలికుంటు టీకాలు సకాలంలో వేయించాలని పశుసంవర్ధకశాఖ జేడీ బి.రవికుమార్ ఆదేశించారు. మండలంలో జరుగుతున్న గాలికుంటు టీకాల కార్యక్రమాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. గురువారం మండలంలో మరపగుంట్ల గ్రామాన్ని సందర్శించి అక్కడ రైతులతో మాట్లాడి సకాలంలో టీకాలు వేయించుకోవాలని, సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. అదే విధంగా సిబ్బంది పనితీరు గురించి ఆయన ఆరా తీశారు. అనంతరం సిబ్బందికి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. టీకాలు రోజు ఉదయం 6.30గంటలకు ప్రారంభించాలని జేడీ ఆదేశించారు. వీరి వెంట కనిగిరి, హనుమంతునిపాడు, సీఎస్‌పురం మండల ఏఈలు శ్రీనివాసులరెడ్డి, నరేంద్రరెడ్డి, రమేష్, వీఏఎస్‌లు హనుమాన్, రాజశేఖర్‌రెడ్డిలు, ఏహెచ్‌ఏలు ఉన్నారు.

## స్వచ్ఛతాహి సేవలో చెత్తను తొలగించిన ఎంపీడీవో



**హనుమంతునిపాడు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**
పరిసరాలు పరిశుభ్రంగా ఉంచటం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎంపీడీవో రంగ సుబ్బరాయుడు అన్నారు. స్వచ్ఛతాహి సేవ 2025లో భాగంగా ఏక్ దిన్- ఏక్ ఘంటా- ఏక్ సాత్ కార్యక్రమం గురువారం మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రంగ సుబ్బరాయుడు ప్రారంభించి సిబ్బందితో కలిసి కార్యాలయ ఆవరణలో చెత్తను తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తిగత శుభ్రత ఎంత ముఖ్యమో పరిసరాల పరిశుభ్రత అంతే ముఖ్యమని అన్నారు. అనంతరం స్వచ్ఛతాహి సేవ గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో కే.ప్రకాష్‌బాబు, పంచాయతీ సెక్రటరీ చాందు భాష, కార్యాలయ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో పత్తి కూలీలకు గాయాలు



**కంభం, సెప్టెంబరు 25, ప్రభాతవార్త**
కూలీ పనుల నిమిత్తం పత్తి కూలీలు వెళ్తున్న ఆటో ప్రమాదవశాత్తు అదుపుతప్పి బోల్తాపడిన సంఘటన మండలంలోని చిన్న కంభం గ్రామ సమీపంలో గురువారం చోటుచేసుకుంది. అందిన సమాచారం మేరకు బేస్తవారిపేట నుండి రాచర్ల మండలం అనుములపల్లె గ్రామానికి వెళ్తున్న కూలీల ఆటో బోల్తా పడింది. ఈ ఘటనలో ఆటో నుజ్జునుజ్జుకాగా ఆటోలో ప్రయాణిస్తున్న 6మంది పత్తి కూలీలకు తీవ్రగాయాలయ్యాయి. సమాచారమందుకున్న కంభం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదం తీరును పరిశీలించారు. అనంతరం క్షతగాత్రులను అంబులెన్స్‌లో కంభం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## ముమ్మరంగా అంబచెరువు అభివృద్ధి పనులు



**రాచర్ల, సెప్టెంబర్ 25 ,ప్రభాతవార్త**
మండలంలోని జేపీ చెరువు గ్రామంలోగల అంబచెరువులో అభివృద్ధి పనులు గురువారం ముమ్మరంగా నిర్వహించారు. చెరువులో చిల్ల చెట్లు పెరిగి పూడిపోవడం లాంటి పరిస్థితుల వలన చెరువులో నీరు నిలబడక గ్రామ ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండగా సమస్యను స్థానిక నాయకులు ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన ఆయన సంబంధిత అధికారులతో మాట్లాడి చిల్లచెట్ల తొలగింపు, పూడికతీత పనులకు ఆదేశించారు. ఆయన ఆదేశాలతో ఆయకట్టు చైర్మన్ పసుపులేటి జమాలయ్య గురువారం అభివృద్ధి పనులు ప్రారంభించారు. దీంతో గ్రామ రైతులు ఎమ్మెల్యే అశోక్‌రెడ్డికి, అధికారులకు, నాయకులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.


## వైద్యశిబిరంలో 120 మందికి చికిత్సలు

### - అనుములవీడు వైద్యాధికారి డాక్టర్ కె.రమేష్



**రాచర్ల, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**
స్వస్త్ నారి స్వశక్త్ పరివార్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఎడవల్లి గ్రామంలో అనుములవీడు వైద్య సిబ్బంది గురువారం ఏర్పాటు చేసిన వైద్యశిబిరంలో 120మందికి చికిత్సలు నిర్వహించినట్లు వైద్యాధికారి డాక్టర్ కె రమేష్ తెలిపారు. రామాపురం సొసైటీ బ్యాంక్ చైర్మన్ భవనం పుల్లారెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనదే అన్నారు. ప్రభుత్వం మన ఆరోగ్యం కోసం ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి గ్రామీణ ప్రాంతాలకు వైద్యం అందిస్తోందని ప్రభుత్వ సేవలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అధిక ప్రోత్సాహం ఇస్తుందని దానిని సద్వినియోగం చేసుకుని పూర్తి ఆరోగ్యాన్ని పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది రంగనాయకులు, ప్రసాద్, వీరా కుమారి, శ్రీనివాసులు, షమీం, లక్ష్మి. సిహెచ్‌ఓలు, ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల శుభ్రతపై అవగాహన



**టంగుటూరు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**
టంగుటూరు మండలం ఆలకూరపాడు గ్రామంలో స్వచ్ఛతాహి సేవ గురువారం నిర్వహించారు. ఎంపీడీఓ రామసుబ్బారావు ఆధ్వర్యంలో రోడ్లు శుభ్రం చేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో అమలు చేస్తే అంటు వ్యాధులను నివారించవచ్చని ఎంపీడీవో చెప్పారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి సునీల్, సచివాలయ సిబ్బంది, ఆశా వర్కర్లు, టీడీపీ నాయకుడు నార్ని మోహన్‌రావు పాల్గొన్నారు.

## దీనదయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుక



**టంగుటూరు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**
టంగుటూరులోని బీజేపీ కార్యాలయంలో మండల ఉపాధ్యక్షులు బెల్లం కోటేశ్వరరావు ఆధ్వర్యంలో దీన దయాళ్ ఉపాధ్యాయ పుట్టిన రోజు వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పేద బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేసి అందరికి కూడా సంక్షేమఫలాలు అందాలనేదే ఆయన ధ్యేయంఅని బెల్లం కోటేశ్వరరావు అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు బెల్లం కోటేశ్వరరావు,చిల్లరసురేష్,ముప్పల సురేష్‌బాబు,బెల్లం ప్రసాద్,కాండ్ర భాస్కర్,తదితర నాయకులు పాల్గొన్నారు.

## మెగా వైద్య శిబిరంలో 153 మందికి చికిత్సలు



**సంతనూతలపాడు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**
స్వస్థనారీ - సశక్త్ పరివార్ అభియాన్ కేంద్ర ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా ప్రధాని నరేంద్రమోడీ,ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాలను అనుసరించి సంతనూతలపాడు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పర్యవేక్షణలో సంతనూతలపాడు మండలంలోని పి.గుడిపాడు సచివాలయంఒ గురువారం జరిగిన మెగా వైద్య శిబిరంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బి.సుధామణి, వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో 153 మంది రోగులకు చికిత్సలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా షుగర్, బీపీ, క్యాన్సర్,డెంగ్యూ, మలేరియా పరీక్షలను ప్రజలకు చేశారు.ప్రభుత్వం అందిస్తున్న ఈ మెగా వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగపరుచుకోవాలని మెడికల్ ఆఫీసర్ సుధామణి కోరారు. ఈ సందర్భంగా పరివార్ అభియాన్ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. తదుపరి ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలపై ప్రతిజ్ఞ చేయించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషక పదార్థాలతో కూడిన స్టాల్‌ను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో సీహెచ్‌ఓ సీహెచ్ మాధవరావు, పీహెచ్‌ఎన్ ఎం.వీరమ్మ, సచివాలయం కార్యదర్శి జ్యోతి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సావిత్రి, వైద్య ఆరోగ్య సిబ్బంది అంజనీ దేవి, శ్రుతలేఖ, కృష్ణ, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిబ్బంది తీవ్ర కొరతతో సమస్యలతో నిండిపోయిన రెవెన్యూ కార్యాలయం

### - కోర్టు కేసులు, సమస్యలతో పేరుకుపోయిన రెవెన్యూశాఖ

### - తగు సిబ్బంది లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్న తహాశీల్దార్

### - డిప్యూటేషన్లు, ప్రమోషన్లతో ఖాళీ అయిన రెవెన్యూశాఖ కార్యాలయం






**సంతనూతలపాడు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**
సంతనూతలపాడు రెవెన్యూ కార్యాలయం ముఖ్యంగా సిబ్బంది డిప్యూటేషన్‌లు, ప్రమోషన్లతో ఉద్యోగులు తరలి వెళ్లడంతో కార్యాలయం బోసిపోయింది. ముఖ్యంగా సిబ్బంది కొరతతో సమస్యల పట్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం సంతనూతలపాడు రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ ఎస్‌ఎల్ నారాయణరెడ్డి ఒక్కరే అన్నీ తానై పని చేయాల్సి వస్తుంది. కార్యాలయంలో తహసీల్దార్, జూనియర్ కంప్యూటర్ అసిస్టెంట్ ఇరువురు మాత్రమే పని చేస్తున్నారు. ఇక్కడ డిప్యూటీ తహసీల్దారుగా పని చేసిన ఎస్‌కే రఫీ ప్రమోషన్‌పై ఒంగోలు ఆర్డీఓ కార్యాలయానికి డీఏఓగా బదిలీ అయి వెళ్లారు. జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న ఎంవీఎస్ సుధీర్ కుమార్ తాళ్లూరు రెవెన్యూ కార్యాలయంనకు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా ప్రమోషన్‌పై బదిలీ అయి వెళ్లారు. సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న శ్రీధర్‌రెడ్డి డిప్యూటేషన్‌పై ఒంగోలు ఆర్డీఓ కార్యాలయంలో పని చేస్తున్నారు. రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్‌గా పని చేస్తున్న శ్రీనివాస్ ఒంగోలు కలెక్టరేట్ కార్యాలయానికి డిప్యూటేషన్‌పై వెళ్లారు. ఇద్దరు అటెండర్లో ఒక అటెండర్ కొండయ్య ఒంగోలు ఆర్డీఓ కార్యాలయానికి డిప్యూటేషన్‌పై వెళ్లారు. ప్రస్తుతం కార్యాలయంలో జేఏ సీఏఓ గా పని చేస్తున్న సందీప్ కుమార్ గ్రూపు 2 కు ఎంపికయ్యారు. త్వరలో ఆయన కూడా కార్యాలయం నుండి బదిలీ కానున్నారు. వీఆర్వోలు కూడా డిప్యూటేషన్‌పై ఒంగోలు కలెక్టర్ కార్యాలయానికి వెళ్లారు. మండలంలో పలు గ్రామాలకు వీఆర్వోలు కొరత కూడా అధికంగా ఉంది. కొన్ని గ్రామాలకు ఇన్‌చార్జి వీఆర్వోలు పని చేస్తున్నారు. సంతనూతలపాడు రెవెన్యూ కార్యాలయంలో జిల్లా, హైకోర్టులలో 20 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ముఖ్యంగా ఒంగోలు సమీపంలో పేర్నమిట్ట ఏరియాలో కోర్టు కేసులు అధికంగా ఉన్నాయి. అధికారులు తరచూ కోర్టు కేసులు నిమిత్తం వెళ్తుండడంతో రెవెన్యూ కార్యాలయం ఎక్కడి సమస్యలతో అక్కడే నిలిచిపోతుంది. ఇద్దరు ఉదోయగులు ప్రమోషన్‌పై మరొక ముగ్గురు ఉద్యోగులు డిప్యూటేషన్‌పై వెళ్లడంతో సంతనూతలపాడు రెవెన్యూ కార్యాలయం మరింతగా బోసిపోయింది. దీని వల్ల సమస్యలతో సంతనూతలపాడు రెవెన్యూ కార్యాలయం పేరుకుపోయింది. ఇకనైనా ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు స్పందించి సంతనూతలపాడు రెవెన్యూ కార్యాలయంలో ఉద్యోగుల కొరతతను భర్తీ చేసి ఈ మేరకు సమస్యలను పరిష్కరించాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు.

## నేడే సిండికేట్ సొసైటీ సర్వసభ్య సమావేశం


**సంతనూతలపాడు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**
సంతనూతలపాడులోని సిండికేట్ రైతు సేవా సహకార సంఘం నందు ఈనెల 26న శుక్రవారం మధ్యాహ్నం 3గంటలకు రైతు సొసైటీ 59వ సర్వసభ్య సమావేశం జరగనున్నట్లు సొసైటీ చైర్‌పర్సన్ కూకట్ల విజయమ్మ, మేనేజింగ్ డైరక్టర్ ఎం.శంకర్ ప్రసాద్ గురువారం నాడు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో 2024-25 సంవత్సరం వార్షిక జమా ఖర్చులు పరిశీలించి ఆమోదించుట, అదే విధంగా ఎరువుల వ్యాపార పట్టిక, లాభ నష్టములు పట్టిక, 2025 మార్చి 31 నాటికి ఆస్తి బాధ్యతలు పట్టిక తదితర వాటిపై సర్వసభ్య సమావేశంలో ప్రధాన ఎజెండాగా సమీక్షించనున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ సమావేశానికి సొసైటీ పరిధిలోని సభ్యులు హాజరు కావాల్సిందిగా చైర్మన్ విజయమ్మ, మేనేజింగ్ డైరక్టర్ శంకర్ ప్రసాద్‌లు కోరారు.

## ఏఎంఆర్ కంటైనర్లు ధ్వంసం



**బల్లికురవ, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్టోబర్ 1 నుండి గ్రానైట్, ఇసుక, కంకర, ఎర్రమట్టి, గ్రావెల్, సీనరీ వసూలు బాధ్యతలు, ఏఎంఆర్ సంస్థకు కట్టబెట్టింది. ఇందుకోసం ఆ సంస్థ ప్రభుత్వానికి నెలకు రూ.47 కోట్లు రాయల్టీని ఆ సంస్థ చెల్లిస్తుంది. బల్లికురవ గ్రానైట్ క్వారీల సమీపం నుండి తరలి వెళ్లే ప్రధాన కూడలిలోనూ, అదే విధంగా కంకర ఎర్రమట్టి ఇసుక తరలి వెళ్లి ప్రధాన రహదారుల్లోనూ చెక్‌పోస్టుల ఏర్పాటు కోసం కంటైనర్లు ఏర్పాటు చేసింది. బల్లికురవ, అద్దంకి రహదారిలో ధర్మవరం వద్ద కంకర, ఎర్ర గ్రావెల్ వందల సంఖ్యలో లారీల్లో తరలి వెళ్లుంటుంది. ఇక్కడ కూడా కంటైనర్ ఏర్పాటు చేశారు. అయితే అక్రమార్కులు దీనిని ధ్వంసం చేసి ఏఎంఆర్ సంస్థకు హెచ్చరిక జారీ చేశారు.

## ఘనంగా పండిట్ దీనదయాల్ ఉపాధ్యాయ వేడుకలు



**కొనకనమిట్ల, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**
మండలంలోని సిద్దవరంలో జనసంఘ్ వ్యవస్థాపకులు ఏకాత్మ మానవవాద సిద్ధాంతకర్త పండిట్ దీనదయాల్ ఉపాధ్యాయ 109వ జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సమాజంలో అట్టడుగున ఉన్న వ్యక్తికే ప్రభుత్వ ప్రయోజనం చేకూరాలన్న అంత్యోదయ ప్రేరణతో భారత సమగ్రాభివృద్ధికై కృషి చేసిన స్ఫూర్తిప్రదాత, జాతీయవాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అలుపెరగని కృషి చేసిన దార్శనికుడని ఆయన సేవలను నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మన్నెం సురేష్, కళ్ళం సుబ్బారెడ్డి, జిల్లా బీజేపీ నాయకులు, మాజీ మండల అధ్యక్షుడు కిలారి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఇశ్రాయేలీయుల సమాజ నిర్మాణం గోత్రాల ఆధారంగా ఏర్పడింది

### - దైవ సేవకులు సదస్సులో పాస్టర్ ఎజ్రా



**పెద్దదోర్నాల, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**
ఇశ్రాయేలీయుల 12 గోత్రాలలో లేవీ గోత్రం ప్రత్యేకమైనదని, వీరు యాజక సేవకు నియమించబడి, దేవాలయ సేవలకు నిమగ్నమయ్యారని అందులో మనం ప్రత్యేకంగా ఏర్పర్చిన గోత్రమని పాస్టర్ ఎజ్రా ఉద్బోధించారు. పెద్దదోర్నాల మండలం చిన్న దోర్నాలలో తంగిరాల రమేష్ సహకారంతో పాస్టర్ బొప్పూరి ప్రభుదాస్ అధ్యక్షతన గురువారం దైవ సేవకుల సదస్సు జరిగింది. ఈ సదస్సులో పాస్టర్ ఎజ్రా మాట్లాడుతూ సమాజ నిర్మాణం గోత్రాల ఆధారంగా ఏర్పడిందని, యాకోబుకు 12 మంది కుమారులు ఉండగా వారి సంతతులే 12 గోత్రాలుగా ఏర్పడ్డాయని, ఈ గోత్రాలకే ఇశ్రాయేలీయుల పన్నెండు గోత్రాలు అనే పేరు ఏర్పడిందని ఈ గోత్రాలలో లేవీ గోత్రం ప్రత్యేకమైనదని వివరించారు. పరిశుద్ధ గ్రంథంలో ప్రధాన గోత్రాలు రూబేను, సీమ్యాన్, లేవీ, యూఏదా, దాన్, నఫ్తాలి, గాద్, ఆశేరు, ఇస్సాకారు, జెబులూన్, యోసేపు, బెన్యామీను గోత్రాలను వివరించారు. గోత్రాలు కేవలం వంశ పరంపరను సూచించడమే కాకుండా దేవుడు తన ప్రజలతో చేసిన వడంబడికను గుర్తు చేస్తాయని వివరించారు. ఈ కార్యక్రంలో దైవ సేవకులు తంగిరాల యాకోబు, బుట్టి, అగస్టీన్, ఎలకపాటి ఇమ్మానియేల్, దర్శనం యోబు, శాతి వర్ధన్, అబ్రహం నాయక్, టి.సురేష్, పూర్ణకంటి, జేమ్స్ పలువురు పాస్టర్లు పాల్గొన్నారు.

## దేశాయిపేట పంచాయతీ నందు స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం



**వేటపాలెం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**
స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా ఏక్ దిన్ ఏక్ గంట శానిటేషన్ ప్రోగ్రాం దేశాయిపేట గ్రామ పంచాయతీ ఆమోదగిరిపట్నం నందు మండల అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చెత్త డిబ్బలను శుభ్రం చేసి, బ్లీచింగ్ చల్లించి, ముళ్ళ పొదలను తొలగించారు. చీరాల శాసనసభ్యులు మాలకొండయ్య ఆదేశాల మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా నీకంతో కలిసి పంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాత్యాయని దేవిగా భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు



**రాచర్ల, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**
రాచర్లలోని స్థానిక పట్టాభి రామాలయం దేవస్థానంలో దసరా శరన్నవరాత్రుల్లో భాగంగా నాల్గవ రోజైన గురువారం అమ్మవారు కాత్యాయని దేవి ఆలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు కట్ట సతీష్ శర్మ ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేకంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమాల్లో మహిళలు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారికి పూజలు నిర్వహించారు. గత సోమవారం నుండి ప్రారంభమైన నవరాత్రి ఉత్సవాలు అక్టోబర్ రెండవ తేదీ వరకు కొనసాగుతాయని, అమ్మవారు వివిధ అలంకారాల్లో భక్తులకు దర్శనమిస్తారని ఆలయ పూజారి సతీష్ శర్మ తెలిపారు.

### శ్రీ గజలక్ష్మీదేవి అలంకారంలో దర్శనమిచ్చిన శ్రీ కోటాసత్యమాంబ దేవి అమ్మవారు



**కంభం, సెప్టెంబరు 25, ప్రభాతవార్త**
దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కంభంలో నాల్గవ రోజు గురువారం శ్రీ కోటా సత్యమంబా దేవి ఆలయంలో అమ్మవారు శ్రీ గజలక్ష్మి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ నిర్వాహకులు అమ్మవారిని 100, 200 రూపాయల నోట్లతో అలంకరించారు. ఈ సందర్భంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే కంభం పట్టణంలో వెలసియున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి అమ్మవారు గురువారం శ్రీ లలితా దేవి (శ్రీ రాజరాజేశ్వరి) అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆయా దేవాలయాల పరిసరాలలో రాత్రి తొమ్మిది గంటలకు ఏర్పాటు చేసిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి.

## యోగానంద లక్ష్మీ నారసింహ క్షేత్రం అభివృద్ధి పనులకు శ్రీకారం



**సింగరాయకొండ, సెప్టెంబర్ 25,ప్రభాతవార్త**
మండలంలోని దక్షిణ సింహాచలంగా ప్రసిద్ధి చెందిన శ్రీ యోగానంద లక్ష్మీ నారసింహ స్వామి ఆలయంలో అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి. రాష్ట్ర పర్యాటకశాఖ, పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్, దేవాదాయ ధర్మాదాయశాఖల సమన్వయంతో ఈ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.ఇటీవల పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డా.నూకసాని బాలాజీ, సాంకేతిక అధికారి సుబ్రహ్మణ్య రాజు ఆలయాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా భక్తులు, అర్చకులు, ఆలయ అధికారులు, సిబ్బందితో సమావేశమై అభివృద్ధి పనులపై సమీక్ష జరిపారు. ఈ నేపథ్యంలో గురువారం దేవాదాయ ధర్మాదాయ శాఖ, పర్యాటక శాఖ ఇంజనీరింగ్ అధికారులు ఆలయ ప్రాంగణంలో కొలతలు చేపట్టి ప్రతిపాదిత పనులను ప్రారంభించారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి పాతకోటు కృష్ణవేణి సమన్వయంతో అధికారులు అవసరమైన సూచనలు పొందారు.అభివృద్ధి కార్యక్రమాలు సజావుగా సాగేందుకు దేవాదాయశాఖ స్థపతులు, పర్యాటకశాఖ సిబ్బంది సహకారం కీలకమని, అందరి సహకారంతో పనులు వేగవంతం అవుతాయని అధికారులు వెల్లడించారు.

## కాత్యాయనీ దేవిగా కనువిందు చేసిన అమ్మవారు





**బల్లికురవ,సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**
శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుద్ధ చవితి గురువాం అమ్మవారు కాత్యాయని దేవిగా భక్తులకు కనువిందు చేశారు. పంచామృతాభిషేకాల అనంతరం బ్రాహ్మీ ముహూర్త సమయంలోనే అమ్మ వారిని కాత్యాయనిదేవిగా అలంకరించారు. బల్లికురవ, కొండాయపాలెం, గుంటుపల్లి, గొర్రెపాడు, కొప్పెరపాడు గ్రామాలలో శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. పూర్వం 'కత' అనే మహర్షికి దేవీ ఉపాసన వల్ల ఒక కుమారుడు జన్మిస్తాడు. చిన్నతనం నుండి తండ్రి నుండి దైవభక్తిని అలవర్చుకొని తపస్విగా మారాడు. ఆ మహా తపస్వే కాత్యాయనుడు. ఇతను దేవి భక్తుడు. దేవికనే పుత్రికగా పొందదల్చి గొప్ప తపస్సు చేస్తాడు.దేవి ప్రసన్నురాలై మహర్షికి పుత్రికగా జన్మిస్తుంది. కాత్యాయనుడి పుత్రిక కనుక ఆ తల్లిని కాత్యాయనీ దేవిగా పిలిచారు. కాత్యాయని దేవి భక్తుల పాలిట కల్పవల్లిగా ప్రసిద్ధి చెందింది. ఆ తల్లిని ఆరాధించడం వల్ల చతుర్విధ పురుషార్థాలు సిద్ధిస్తాయి. రోగాలు, భయాలు, ఆమెను ఆరాధించే ఇంట్లో కంటికి కనిపించవు.ఆయురారోగ్యాలతో ఆ ఇల్లు వర్ధిల్లు తుంటాయని వేద పండితులు వివరించారు.సాయంత్రం వేళ ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహణ కొనసాగింది.

## ఎమ్మెల్యే ఏలూరి కృషితో సీసీ రోడ్ల, కల్వర్టుల నిర్మాణానికి నిధులు మంజూరు

### - రూ.2.57 కోట్లు విడుదల చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు




**మార్టూరు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**
గ్రామాల అభివృద్దే ధ్యేయంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక కృషితో పర్చూరు నియోజకవర్గానికి ప్రత్యేకంగా రూ.2.57 కోట్లు నిధులు మంజూరు అయ్యాయి. పర్చూరు నియోజకవర్గంలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, కల్వర్టుల నిర్మాణానికి కలెక్టర్, డీపీసీ ఎంఎన్‌ఆర్‌ఈజీఎస్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ ఆమోదం తెలిపి ఉత్తర్వులు జారీ చేశారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఎంఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధుల కింద మొత్తం రూ.2.57 కోట్ల వ్యయంతో ఈ పనులు చేపట్టనున్నట్లు అధికారిక ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కలెక్టర్ వినోద్ కుమార్ పర్చూరు నియోజకవర్గ పర్యటనలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. దీంతో స్పందించిన కలెక్టర్ తక్షణమే నిధులు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పలు గ్రామాలలో గత ఐదేళ్లు రోడ్లు నిర్వహణ లేక కొత్త రోడ్లు నిర్మాణం లేక ప్రజలు తీవ్ర అవస్థలు ఎదుర్కొన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో గ్రామాలలో ప్రజా అవసరాలకు అనుగుణంగా ప్రాధాన్యత క్రమంలో కోట్లాది రూపాయల వ్యయంతో రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు వెల్లడించారు. ప్రజలకు గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలు మెరుగుపడటమే కాకుండా ప్రజలకు శాశ్వత ఉపశమనం లభిస్తుందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు.

**పనుల వివరాలు :**
అడుసుమల్లి గ్రామంలోని అంబేద్కర్ నగర్లో కల్వర్టులతో సీసీ రోడ్డు నిర్మాణం రూ.50 లక్షలు, అడుసుమల్లి గ్రామంలో న్యూ ఎస్టీ కాలనీ, సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం రూ.50లక్షలు, అడుసుమల్లి గ్రామంలో ప్రధాన రహదారి సీసీ రోడ్లు, సైడు డ్రెయిన్లు నిర్మాణం రూ.50లక్షలు, మార్టూరు టీచర్స్ కాలనీలో పెట్రోల్ బంకు నుండి స్వాతి హౌస్ వరకు సీసీ రోడ్డుతో డ్రెయిన్ రూ.12 లక్షలు, చిమ్మిరిబండలో ఎస్సీ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణం రూ.15లక్షలు, మార్టూరు గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణం రూ.10లక్షలు, పోపూరి శ్రీనివాసరావు హౌస్ నుండి నాగరాజుపల్లి రోడ్డు మార్టూరు వరకు సీసీ రోడ్డుతో డ్రెయిన్ రూ.21లక్షలు, ఇంకొల్లు మండలంలో గొల్లపాలెం, సీసీ రోడ్డు- రూ.6లక్షలు, ఇంకొల్లు మండలంలో నక్కలపాలెం గ్రామం సీసీ రోడ్డు రూ.6లక్షలు, ఇంకొల్లు మండలంలో హనుమోజిపాలెం గ్రామం సీసీ రోడ్డు రూ.7లక్షలు, చిన్నగంజాం మండలం కడవకుదురు గ్రామ ఎస్సీ కాలనీ సీసీ రోడ్డు రూ.10లక్షలు, చిన్నగంజాం మండలం పెద్దగంజాం(పాత గొల్లపాలెం), గ్రామం సీసీ రోడ్లు, డ్రెయిన్లు రూ.20లక్షలు.

## కుటుంబ సమేతంగా వైఎస్ జగన్‌ను కలిసిన దద్దాల నారాయణ

### - నిషితకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించిన వైఎస్ జగన్







**కనిగిరి, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**
కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి దద్దాల నారాయణయాదవ్ కుటుంబ సమేతంగా గురువారం తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. సందర్భంగా కుటుంబ సభ్యులు స్నేహపూర్వక వాతావరణంలో పాల్గొని సంతోషం వ్యక్తం చేశారు. దద్దాల నారాయణయాదవ్ చిన్న కుమార్తె దద్దాల నిషిత పుట్టిన రోజు సందర్భంగా వైఎస్ జగన్‌కు రాధాకృష్ణ విగ్రహం, పూలబొకేలను అందజేశారు. ఈ క్రమంలో నిషితను వైఎస్‌జగన్ ఆప్యాయంగా ముద్దాడి,కేక్ తినిపించి ఆశీర్వదించారు. ఆమె నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. వైఎస్ జగన్ యొక్క ఈ హృదయపూర్వక ఆత్మీయత దద్దాల కుటుంబ సభ్యులను ఆనందపరిచింది. ప్రత్యేకంగా పిల్లల పట్ల ఆయన చూపిన మమకారం, ఆప్యాయత అక్కడ ఉన్న ప్రతి ఒక్కరిని కదిలించింది. ఈ కార్యక్రమంలో దద్దాల నారాయణయాదవ్ సతీమణి దద్దాల మంజు భార్గవి, మితికాల పద్మావతి, దద్దాల రాములు, వేల్పుల ప్రసాదు, దద్దాల పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

8_8.qxd 9/26/2025 12:17 AM Page 1



## కలెక్టర్ రాజాబాబును కలిసిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ

**- హైవే నిర్మాణం పనులతో రైతులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు**



**తాళ్లూరు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**
జిల్లా కలెక్టర్ రాజాబాబును దర్శి నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ్మ,డాక్టర్ కడియాల లలిత్ సాగర్‌లు గురువారం మండల పర్యటనకు వచ్చిన కలెక్టర్‌ను తహసీల్దార్ కార్యాలయంలో కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా దర్శి నియోజకవర్గ సమస్యలపై డాక్టర్ లక్ష్మి కలెక్టర్‌తో పలుఅభివృద్ధి విషయాలుచర్చించారు. ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు దర్శి పర్యటన సందర్భంగా ఇచ్చిన హామీలను త్వరగా పరిష్కరించాలని కోరారు.దర్శిపట్టణంలో వాటర్ స్కీం ఫిల్టర్ బెడ్ల సమస్య సీఎం తెలియజేయగా,వాటర్ స్కీం ఫిల్టర్ బెడ్ల నిర్మాణానికి మూడున్నర కోట్ల నిధులు మంజూరైనట్లు లక్ష్మి కి వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, కలెక్టర్‌కి లక్ష్మి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వెంటనే పనులు ప్రారంభిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. దర్శి పట్టణంలో ఫిల్టర్ బెడ్లను నిర్మాణం పూర్తి చేస్తే తాగునీటి సమస్య కొంతవరకు పరిష్కారం అవుతుందన్నారు. తూర్పు వీరాయపాలెం గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పన,పట్టాల పంపిణీ,రోడ్డు నిర్మాణం.బ్రిడ్జి నిర్మాణం పనులను వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈకార్యక్రమంలో ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు,టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు మేడం వెంకటేశ్వర్‌రెడ్డి, నాయకులు గొల్లపూడి వేణు బాబు,నవూలురి విద్యాసాగర్, కే. రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఓజీ సినిమా అద్భుతంగా ప్రజలను ఆకట్టుకునే విధంగా ఉంది

**- డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, డాక్టర్ కడియాల లలిత్ సాగర్**



**దర్శి, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**
ఓజీ మూవీ రిలీజ్ సందర్భంగా బుధవారం రాత్రి దర్శి పట్టణంలో శ్రీనివాస థియేటర్‌లో దర్శి టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, టీడీపీ యువ నాయకులు డాక్టర్ లలిత్ సాగర్, కుమారుడు అక్షయ్‌లు కుటుంబ సమేతంగా సినిమాను తిలకించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ ప్రజా సేవలోనే కాకుండా తన సహజ శైలిలో సినిమా రంగంలో ప్రజలకు ఒక అద్భుతమైన సినిమాని అందించారు. దసరా పండుగను ముందే ప్రజలకు ఓజీ ద్వారా తెచ్చారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్‌కి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఓజీ సినిమాలో పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ కేరింతల మధ్య డాక్టర్ లక్ష్మి- లలిత్ సాగర్, కుమారుడు అక్షయ్‌లు సినిమాని తిలకించి ఫ్యాన్స్‌ను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు, మున్సిపాలిటీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, తహసీల్దార్ ఎం.శ్రావణ్‌కుమార్, మున్సిపాలిటీ కమీషనర్ వై.మహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## చీపురు పట్టి చెత్తను ఊడ్చిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ

**- మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుంది - డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ**



**దర్శి, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**
ఏక్ దిన్ ఏక్ గంట ఏ సాత్ స్వచ్ఛహిత సేవా కార్యక్రమాలలో భాగంగా గురువారం ఉదయం దర్శి స్థానిక ప్రభుత్వ వైద్యశాల నందు దర్శి తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, టీడీపీ యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ చీపురు పట్టి చెత్తను ఊడ్చి పరిసరాల పరిశుభ్రతపై ప్రజల్లో చైతన్యం కలిగించారు.ప్రజా భాగస్వామ్యంతోనే పరిశుభ్రత సాధ్యమని ప్రధానమంత్రి వర్యులు నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఈ మహోత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని డాక్టర్ లక్ష్మి వివరించారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, మన ఇంటి పరిసరాలు పరిశుభ్రతతో సమాజం ఆరోగ్యంగా ఉంటుందని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో దర్శి తహసీల్దార్ ఎం.శ్రావణ్ కుమార్, దర్శి ఎంపీడీఓ పి.కల్పన, మున్సిపాలిటీ కమీషనర్ వై.మహేష్, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి మార్కెట్ యార్డు చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు, దర్శి టౌన్ పార్టీ అధ్యక్షులు చిన్న, ప్రభుత్వ వైద్యశాల డాక్టర్స్, సిబ్బంది, స్వచ్ఛంద సేవా సంస్థలు,ప్రజలు, టీడీపీ, జనసేన, బీజేపీ ప్రజా ప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

## నీటి కుంటలో పడి ఇద్దరు చిన్నారులు మృతి

**- పరామర్శించిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ**



**దర్శి, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**
దర్శి మండలంలోని లంకోజనపల్లి గ్రామ పంచాయతీలోని లూతగిరి కాలనీకి చెందిన అఖిల్, నిఖిల్‌లు 12 సంవత్సరాల చిన్నారులు గురువారం జగనన్న కాలనీలో ఉన్న నీటి గుంతలో నీట మునిగి మృతి చెందడం చాలా బాధాకరమని దర్శి తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో మృతుల కుటుంబాలను పరామర్శించారు. వారికి ఆర్థిక సాయం అందజేసి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. గ్రామానికి చెందిన నిరుపేద వ్యవసాయ కుటుంబానికి చెందిన గంగుల నాగరాజు, ప్రమీల దంపతుల కుమారుడైన అఖిల్, నిఖిల్‌లు దసరా సెలవులకు అమ్మమ్మ వచ్చుల కోటయ్య ఇంటికి వచ్చి ఇలా మృతి చెందడం నాకెంతో బాధ కలిగిస్తుందని, అదే విధంగా జగనన్న కాలనీల విషయమై ఇంజనీరింగ్ అధికారులు తక్షణమే స్పందించి నీటి కుంటలను, గుంతలను తక్షణమే పూడ్చివేయాలని తెలిపారు. వర్షాకాలంలో వాగులు, చెరువులు, కుంటలు, కాలువల వైపు పిల్లలను పంపించవద్దని అప్రమత్తంగా ఉండాలని పలు సార్లు విజ్ఞప్తి చేశారు. ప్రమాదకర చెరువులు, వాగులు, వంకలు, కాలువల వద్ద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసి గ్రామ కార్యదర్శి, వీఆర్వోలు మండల రెవెన్యూ అధికారులు, పోలీసు అధికారులు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డాక్టర్ లక్ష్మి కోరారు.

## ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన మండల టీమ్



**ముండ్లమూరు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**
ముండ్లమూరు మండలంలోని పెద్ద ఉల్లగల్లు గ్రామంలో శ్రీ లక్ష్మీ ట్రేడర్స్, యశ్వంత్ కుమార్ ట్రేడర్స్‌ను మండల ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్ తనిఖీ చేయడం జరిగింది.ఈ తనిఖీలు తహసీల్దార్ లక్ష్మీనారాయణ,మండల వ్యవసాయ అధికారి తిరుమలరావు పాల్గొన్నారు. ఎరువుల డీలర్లు మీ దగ్గర ఉన్న ఎరువుల వివరాలు స్టాక్ రిజిస్టర్‌లో ఎంటర్ చేయాలి. మండలంలో ఎరువుల కొరత సృష్టించే అటువంటి డీలర్లపై తగు చర్యలు తీసుకోబడునని తెలిపారు.

## పండిత్ దీన్ దయాల్‌కు ఘన నివాళి




**దర్శి, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**
దర్శి పట్టణంలో స్థానిక పార్టీ ఆఫీసు నందు జన సంఘ వ్యవస్థాపకులు పూజ పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ 110 జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి మాడపాకుల శ్రీనివాసులు మాట్లాడుతూ సమాజంలో అట్టడుగులో ఉన్న వ్యక్తికి తొలి ప్రభుత్వ ప్రయోజనం చేకూరాలని అంత్యోదయ ప్రేరణలో భారత సమగ్ర అభివృద్ధికై కృషి చేసిన విధానాన్ని రూపొందించిన ప్రపంచంలోనే పార్టీగా అవతరించిన బీజేపీకి పునాదులు వేసిన పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ అని నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో దర్శి పట్టణ అధ్యక్షుడు వల్లభ వరపు అమరేశ్వర రావు, మాడపాకుల నారాయణమ్మ, వెంకట సుబ్బయ్య, అచ్యుత గురువర్ధన్‌రావు, అనిల్ పాల్గొన్నారు.

## మారెళ్ల పోస్టాఫీసులో పోస్టుమాన్ నిర్లక్ష్యం



**ముండ్లమూరు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**
మారెళ్ల గ్రామంలో పోస్టాఫీసులో ఖాతాదారుల డబ్బులు మాయం అవుతున్నాయంటూ గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. అధికారులు స్పందించి పోస్టాఫీసులో అకస్మాత్తుగా తనిఖీలు నిర్వహించారు. పోస్టుమాన్ ఇంట్లో రెండు గోతాల పోస్ట్ పత్రాలు దొరకడంతో అతన్ని వెంటనే సస్పెండ్ చేసి పంచని పోస్టులను ఒంగోలు హెడ్ ఆఫీసుకు తరలించారు. గ్రామస్తులు పోస్టాఫీసు వద్ద ఆగ్రహం వ్యక్తం చేశారు.



## కనిగిరి పట్టణంలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ భారత్ కార్యక్రమం



**కనిగిరి, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**
కనిగిరి మున్సిపాలిటీ 16,17వ వార్డులో గురువారం స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని స్థానిక ఆంధ్ర బ్యాంక్ రోడ్డులో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ పట్టణ టీడీపీ అధ్యక్షుడు తమ్మినేని శ్రీనివాసరెడ్డి, సీనియర్ నాయకులు మనోహర్‌రావు, వెన్న శ్రీనివాసులు,తిరుపాలు,కాటం అరుణమ్మతదితరులు పాల్గొన్నారు . నగరపరిశుభ్రత, శుభ్రతపైప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## దద్దాల నిషిత పుట్టిన రోజున దివ్యాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ



**కనిగిరి, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**
కనిగిరి వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో గురువారం నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ చిన్న కుమార్తె దద్దాల నిషిత పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు దద్దాల నిషిత నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో సుఖంగా సంతోషంగా ఉండాలని దీవించారు. ఈ సందర్భాన్ని పురష్కరించుకుని దద్దాల చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో 8 మంది దివ్యాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ చేశారు. కనిగిరి మండలం గురువాజీపేట, విశ్వనాథపురం గ్రామాలకు చెందిన కుమ్మరికుంట కొండయ్య, ఎండ్లూరి నవమ్మ, పీసీపల్లి మండలం చింతలపాలెం, పిల్లివారిపల్లి గ్రామాలకు చెందిన మాగులూరి ప్రతాప్, సిద్ధమూర్తి చిన్న తిరుపాలు రెడ్డి, పామూరు మండలం చిలంకూరు, పామూరు టౌన్‌లకు చెందిన గంధం ప్రేమ్ కుమార్, వంకదారి మనోజ్ కుమార్, వెలిగండ్ల మండలం పాపాయిపల్లి గ్రామానికి చెందిన నాగం చిన్న అంజయ్య, సీఎస్‌పురం మండలం డీజీపేటకు చెందిన ఆలూరి చిన్న కొండయ్యలు లబ్ధిదారులుగా నిలిచారు. పార్టీనాయకులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఇలాంటి సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు తోడుగా నిలుస్తూ మానవత్వానికి ప్రతీకగా ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ కొనసాగుతున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, జడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, ఒకేరెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి, భువనగిరి వెంకటయ్య, మితికాల గురవయ్య, కటికల వెంకటరత్నం, గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి, డాక్టర్ ఆవుల కృష్ణారెడ్డి, రాచపూడి మాణిక్యరావు, గూడూరి అబ్రహం లింకన్, రామనబోయిన శ్రీనివాసులు, తడికమల్ల వెంకటేశ్వర్లు, దరిశి వెంకటసుబ్రహ్మణ్యం, సిరుపగోవర్ధన్‌రెడ్డి, గుజ్జుల వెంకటరెడ్డి, తాతపూడి సురేష్, తాతపూడి నాని, మితికాల వెంకట్, ఈర్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి చేతుల మీదుగా డీఎస్సీ నియామక పత్రాలు అందజేత



**కనిగిరి, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**
అమరావతిలో గురువారం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన మెగా డీఎస్సీ నియామక పత్రాల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది అభ్యర్థులు తమ నియామక పత్రాలను స్వీకరించి ఉపాధ్యాయులుగా కొత్త భవిష్యత్తు వైపు అడుగులు వేశారు. ఈ సందర్భంగా కనిగిరి నియోజకవర్గానికి చెందిన అభ్యర్థికి నియామక పత్రాన్ని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి స్వయంగా అందజేశారు. అభ్యర్థి నియామక పత్రాన్ని స్వీకరించగా, అక్కడి కుటుంబ సభ్యులు, బంధువులు ఆనందభాష్పాలతో హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తోందని, ఉపాధ్యాయుల నియామకాల ద్వారా పాఠశాలల్లో నాణ్యమైన బోధనకు మార్గం సుగమమవుతుందని అన్నారు. యువతకు ఉపాధి అవకాశాలను కల్పిస్తూ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు అభినందనీయమని పేర్కొన్నారు. అదే విధంగా నియామక పత్రం అందుకున్న అభ్యర్థి ఈ అవకాశాన్ని కల్పించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో తన వంతు కృషి చేస్తానని సంకల్పబద్ధత వ్యక్తం చేశారు.

## దివాకరపల్లిలో సీబీజీ ప్లాంట్ నిర్మాణ పనులు పరిశీలించిన కలెక్టర్ రాజాబాబు



**కనిగిరి(పీసీపల్లి), సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**
పీసీపల్లి మండలం దివాకరపల్లి గ్రామంలో రిలయన్స్ కంపెనీ నిర్మిస్తున్న కంప్రెషర్ బయోగ్యాస్(సీబీజీ) ప్లాంట్ నిర్మాణ పనులను బుధవారం జిల్లా కలెక్టర్ రాజాబాబు, డిప్యూటీ కలెక్టర్ గోపాలకృష్ణ కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్లాంట్ ప్రతినిధులతో సమావేశమై పనుల పురోగతి, కేటాయించిన భూముల వినియోగం, సాగు భూముల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్లాంట్ పూర్తి అవ్వడానికి పట్టే సమయం, పరిసర ప్రాంతాల్లో ప్రభుత్వ భూముల లభ్యతపై నివేదిక సిద్ధం చేయాలని ఆర్డీఓ, తహసీల్దార్‌కు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ప్లాంట్ త్వరితగతిన పూర్తి చేసి ఉత్పత్తి ప్రారంభించాలనే సూచనలు కలెక్టర్ ప్లాంట్ ప్రతినిధులకు ఇచ్చారు. ఈ పర్యటనలో ఆర్డీఓ కేశవర్ధన్‌రెడ్డి, తహసీల్దార్ స్వాతి, స్థానిక సర్పంచ్, గ్రామస్తులు పాల్గొన్నారు. అదే విధంగా టీడీపీ నాయకులు మండల పార్టీ అధ్యక్షులు వేమూరి రామయ్య, పువ్వాడి నాగరాజు, పులి ప్రతాప్, విరపనేని పెద్దన్న చౌదరి, వెంగళయపల్లి మాజీ సర్పంచ్ కోమటి గుండ్ల చిన్నయ్య, కరణం తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆరోగ్యంతోనే ఆరోగ్య సమాజం



**పామూరు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**
పామూరులోని అంకాలమ్మ ప్రాంతంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాల మేరకు స్వస్థ నారీ-సశక్త్ పరివార్ కార్యక్రమం ప్రభుత్వ వైద్యులు రవళి, కనిగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యారవ రమా శ్రీనివాసులు అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా యారవ రమా శ్రీనివాసులు మాట్లాడుతూ ఇంట్లో మహిళలు ఆరోగ్యం ఉంటేనే సమాజం ఆరోగ్యంగా ఉంటుందని మహిళలందరూ గర్భాశయ, రొమ్ము, నోటికి క్యాన్సర్ గురించి అవగాహన కలిగి ఉండాలని ఆరోగ్యపరమైన తగిన జాగ్రత్తలు పాటించాలని నెలకు ఒక సారి వైద్యులను సంప్రదించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ వైద్యులు రవళి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ గోళ్ల పద్మజ, వైద్య సిబ్బంది కావేటి సుబ్రహ్మణ్యం, పామూరు మండల సింగిల్ విండో చైర్మన్ ఉప్పలపాటి హరిబాబు, బీజేపీ ఇన్‌చార్జి కొండిశెట్టి రమణయ్య, పట్టణ టీడీపీ అధ్యక్షులు అమీర్‌బాబు, ఉపాధ్యక్షులు ఇర్రి కోటిరెడ్డి, మండల జనసేన అధ్యక్షులు దర్శి ఏడుకొండలు, మండల బీజేపీ అధ్యక్షులు ఇమ్మిడిశెట్టి శ్రీనివాసులు, నియోజకవర్గ టీడీపీ వాణిజ్య విభాగ అధ్యక్షులు పందిటి హరీష్, కావేరి రసూల్, అంచూరి వెంకటరెడ్డి, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్స్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అమెరికా ఆధిపత్యాన్ని వ్యతిరేకించాలి - సీపీఎం డిమాండ్



**పామూరు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**
అమెరికా అధిపత్యాన్ని వ్యతిరేకించాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ హనీఫ్ హెచ్చరించారు. గురువారం స్థానిక సంఘ కార్యాలయంలో కరపత్రం ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా హనీఫ్ మాట్లాడుతూ ట్రంప్ ప్రారంభించిన వాణిజ్య యుద్ధం వివిధ దేశాలపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. భారత్ నుంచి దిగుమతయ్యే టెక్స్‌టైల్స్ దుస్తులు, రొయ్యలు చేపలు ఇతర సముద్ర ఉత్పత్తులు వజ్రాభరణాలు ఇలా అన్నింటిపై 2.5 శాతం ఉన్న సుంకాలను 50 శాతానికి పెంచింది అన్నారు. జీఎస్టీ పేరుతో భారతదేశాన్ని ప్రజల సొమ్ము దోచుకున్నారని ఆరోపించారు. ట్రంప్ టారీఫ్ మోడీ లొంగుబాటు విధానంపై పోరాటానికి ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సీపీఎం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 24 నుండి 30 వరకు అమెరికా ఆధిపత్యం వ్యతిరేకంగా ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి షేక్ ఖాదర్ భాషా, కే.మాల్యాద్రి, సయ్యద్ గౌస్ భాషా, కే.శంకర్, షేక్ మహపీరా, చల్లా వెంకటేశ్వర్లు, అల్లా బక్షు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం - ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్



**నాగులుప్పలపాడు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**
పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే ఆరోగ్యంగా ఉంటామని ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని బి.నిడమానూరు గ్రామంలో ఏక్ దిన్- ఏక్ ఘంటా- ఏక్ సాత్ శ్రమదాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే బీఎన్ విజయ్ కుమార్ పాల్గొన్నారు. ఎమ్మెల్యే చెత్తను డస్ట్ బిన్‌లతో ట్రాక్టర్‌లో వేశారు. రోడ్డులను పరిశుభ్రం, స్వచ్ఛత ర్యాలీ నిర్వహించారు. అనంతరం మొక్కలు నాటి వైద్య శిబిరంను పరిశీలించారు. పారిశుధ్య కార్మికులను ఎమ్మెల్యే శాలువాతో సత్కరించారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డీపీఓ, జడ్పీ సీఈఓ, ఎంపీడీవో, ఏపీవో, ఏపీఎం, మండల సెక్రటరీ కాకర్ల లక్ష్మీ వరప్రసాద్, క్లస్టర్ ఇన్‌ఛార్జీ గుమ్మడి సాయిబాబా, ఏఎంసీ డైరక్టర్ పైడి నాగేశ్వరరావు,సొసైటీ చైర్మన్ అంకిరెడ్డి,మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కాత్యాయని రూపంలో భక్తులకు కనువిందు చేసిన అమ్మవారు



**అద్దంకిరూరల్ ,సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**
దసరా నవరాత్రులలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో అమ్మవారిని వివిధ రూపాలలో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. మండల కేంద్రమైన సంతమాగులూరులో శివాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక దసరా ఉత్సవ వేదికలో గురువారం అమ్మవారిని కాత్యాయని అలంకరణలో భక్తులకు కనువిందు చేశారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు భారీ సంఖ్యలో భక్తులు క్యూ కట్టారు. సంతమాగులూరు గ్రామ పెద్దలు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో దసరా వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి.

## అమ్మవారి ఆలయంలో 4వ రోజున పూజలు



**అద్దంకి, సెప్టెంబరు 25, ప్రభాతవార్త**
అద్దంకి పట్టణంలోని శ్రీచక్ర సహిత శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో దేవి నవరాత్రుల సందర్భంగా 4వ రోజున ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ కాత్యాయని అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈపూజా కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## 4వ రోజున దత్త పాదుకాక్షేత్రంలో పూజలు



**అద్దంకి ,సెప్టెంబరు 25 ,ప్రభాతవార్త**
స్థానిక నాగులబండ బజారులోని దత్తపాదుకాక్షేత్రం (దత్తగుడి)లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం 4వ రోజున పూజలు నిర్వహించారు. శ్రీ కాత్యాయని దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కనిగిరి వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో వైభవంగా

**దసరా నవరాత్రుల నాలుగవ రోజు కళ్యాణ మహోత్సవం**



**కనిగిరి, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**
కనిగిరి శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో దసరా నవరాత్రుల సందర్భంగా నాలుగవ రోజు స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది.ఈ సందర్భంగా విష్ణు సహస్రనామ పారాయణం, అన్నప్రసాద వితరణ వంటి ధార్మిక కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలను దేవస్థాన గౌరవ అధ్యక్షులు టంగుటూరి గోవిందరావు, ఆలయ అధ్యక్షులు గోనుగుంట గోపాల్, ప్రధాన కార్యదర్శి అంగులూరి వెంకట అనిల్ కుమార్, కోశాధికారి మామిడి సోమశేఖర్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు. భక్తులు స్వామివారి కళ్యాణాన్ని తిలకించి ఆనందభాష్పాలతో తరించిపోయారు.

## పెద్దదోర్నాలలో దసరా శరన్నవరాత్రుల సందడి

**- శ్రీత్రిపుర సుందరి దేవీ అలంకరణలో శ్రీ వాసవి అమ్మవారు భక్తులకు దర్శనం**



**పెద్దదోర్నాల, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**
దసరా శరన్నవరాత్రుల ఉత్సవాలు భక్తి, ఆధ్యాత్మిక శోభతో కొనసాగుతున్నాయి. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో అమ్మవారు భక్తులకు అలరారుతూ శ్రీ త్రిపుర సుందరీ దేవి అలంకరణతో దర్శనమిచ్చారు. నవరాత్రి శోభకు తగినట్లు ఆలయం దీపాలు పూలతో అలంకరించబడింది. త్రిలోకాలను శోభింపచేసే శక్తి స్వరూపిణిగా కూర్చుని భక్తులకు కరుణా కటాక్షాలు చూపించే తల్లిగా ముగ్ధ మనోహరంగా దర్శనమిచ్చింది. అమ్మవారి త్రిపుర సుందరి రూపం చూడగానే మనసు ప్రశాంతంగా మారుతుంది. ఆలయ పూజారి బీదరే రామ ప్రసాద్ శర్మ వేద మంత్రోచ్ఛరణల మధ్య భక్తులు అమ్మవారి ఆశీస్సులు పొందుకున్నారు.

## చీరాల రూరల్ పోలీసు స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్

**- సైబర్ నేరాలు ఆర్థికపరమైన నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించి చైతన్యపరచడమే లక్ష్యంగా పని చేస్తున్నాం**

**- గంజాయి విక్రయించిన రవాణా చేసిన చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటాం**

**- ఎస్పీ ఉమామహేశ్వర్**









**చీరాల, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**
సైబర్ నేరాలు ఆర్థికపరమైన నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించి చైతనన పరచడమే లక్ష్యంగా బాపట్ల జిల్లా పోలీసు శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ తెలిపారు. గురువారం జిల్లా ఎస్పీ చీరాల రూరల్ పోలీసు స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఎస్‌హెచ్‌ఓ, రైటర్, కంప్యూటర్ రికార్డులు భద్రపరిచే గదులు, మహిళ హెల్ప్ డెస్క్, స్టేషన్‌లోని రికార్డులు, స్టేషన్ ప్రాంగణాన్ని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. స్టేషన్ పరిధిలో ఇప్పటి వరకు జరిగిన నేరాలపై ఆరా తీసి మరోసారి అటువంటి నేరాలు జరగకుండా ఏ విధంగా ముందుకెళ్లాలి అనే విషయంపై సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. పోలీసు సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశమై వారు నిర్వహిస్తున్న విధులు తదితర విషయాల గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నాటు సారా గంజాయి కట్టడి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నాటు సారా తయారు చేసిన అమ్మిన గంజాయి విక్రయించిన, రవాణా చేసిన చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రక రకాల పద్ధతుల్లో సైబర్ నేరగాల్లు ప్రజలను మోసం చేయడం కొన్ని సంస్థలు రుణాల పేరుతో కొన్ని స్కీములు తెచ్చి ప్రజలను మోసం చేయడం జరుగుతున్నాయని వాటిపై పూర్తి స్థాయిలో దృష్టి సారించి నియంత్రిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా చిన్న పిల్లలు మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించే వారి పట్ల ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. సైబర్‌నేరగాళ్ల ఉచ్చులో పడకుండా ఉండేందుకు జిల్లా వ్యాప్తంగా ప్రతి పోలీసు స్టేషన్ పరిధిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. శక్తి టీమ్ ద్వారా జిల్లా వ్యాప్తంగా ఉన్న పాఠశాలో కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించడం, గ్రామాల్లోకి వెళ్లి ప్రజలకు చట్టాలపై వివరించి ఏ సమస్య వచ్చిన పోలీసుల దృష్టికి తీసుకురావాలనే విషయాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా తరచుగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించామని ఆయా ప్రదేశాల్లో రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై అధ్యయనం చేస్తున్నామని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో చీరాల రూరల్ సర్కిల్ సీఐ శేషగిరిరావు, చీరాల రూరల్ ఎస్సై చంద్రశేఖర్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దేవీ నవరాత్రి మహోత్సవ వేడుకలు



**సంతనూతలపాడు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**
సంతనూతలపాడులోని గంగా పార్వతీ సమేత త్రిపురాంతకస్వామి వారి ఆలయంలో వేంచేసి ఉన్న పార్వతి అమ్మవారికి ఈనెల 24న నుండి ఘనంగా దేవి నవరాత్రి మహోత్సవ వేడుకలు జరుగుతున్నాయి. ఎండోమెంట్, దాతలు ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహిస్తున్నారు. ఆలయ అర్చకులు ఎస్.బుజ్జి బాబు శర్మ ఆధ్వర్యంలో స్వామి వాళ్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్టోబర్ 2వ తేదీ వరకు ఈ వేడుకలు జరగనున్నాయి. రెండో రోజున గురువారం నాడు గాయత్రీ దేవి అవతారంలో పార్వతి అమ్మవారిని తీర్చిదిద్దారు. ఎండోమెంట్ ఈవో ఎన్.నారాయణరెడ్డి, ఆలయ చైర్మన్ శిఘాకొల్లి ఉమామహేశ్వరరావు, కమిటీ సభ్యులు ఆనాల శ్రీనివాసరావు, గడ్డం శ్రీ లక్ష్మి, మద్దిరాల అంజమ్మ, నీలం చిన్న, సన్నమూరి వెంకట సుశీల, పాలేటి పద్మ, గుంటూరు రంగనాయకులు ఈ వేడుకలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని లైటింగ్‌లతో తీర్చిదిద్దారు. ఉభయ దాతలుగా నీలం చిన్న, గడ్డం ఏడుకొండలు, ఆనాల శ్రీనివాసరావు దంపతులు పూజల్లో కూర్చున్నారు. ఈ వేడుకలకు అధిక సంఖ్యలో విచ్చేసిన భక్తులకు, అనంతరం ప్రసాదాలను పంపిణీ చేశారు.

## అమ్మవారి శాలలో ఎమ్మెల్యే జంకె ప్రత్యేక పూజలు



**మార్కాపురం ప్రభాతవార్త**
దసరా నవరాత్రులను పురస్కరించుకొని మార్కాపురం పట్టణంలో వెలసియున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వర అమ్మవారికి మార్కాపురం మాజీ ఎమ్మెల్యే,వైయస్సార్సీపి నెల్లూరు పార్లమెంటు పరిశీలకులు జంకె వెంకటరెడ్డి గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి కటాక్షంతో ప్రజలందరూసుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. జంకెతోపాటు పలువురు నాయకులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

26-9Pg5 9_26-9Pg5.qxd 9/25/2025 10:34 PM Page 1



# జిఎస్టీ సవరణలపై ప్రతిపక్షాల తప్పుదారి

## పన్నుల దోపిడీ అంతా కాంగ్రెస్ హయాంలోనే

## లక్నో అంతర్జాతీయ ట్రేడ్ ఎక్స్‌పోలో ప్రధానిమోడీ



**లక్నో, సెప్టెంబరు 25:** జిఎస్టీ రేట్ల తగ్గింపు అంశంపై కాంగ్రెస్‌తో పాటు ప్రతిపక్ష పార్టీలు ప్రజలను తప్పుదారి పట్టించాయని ప్రధాని నరేంద్ర మోడీ విమర్శించారు. టూత్‌పేస్ట్ నుంచి ట్రాక్టర్ల వరకు ప్రతి వస్తువు ధరలపై పన్నుభారం తగ్గిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వాల హయాంలో పన్ను దోపిడీ జరిగిందన్న ఆయన భారీ పన్నులతో ప్రజలపై భారం మోపారని మండిపడ్డారు. ఉత్తరప్రదేశ్ అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శనను ప్రారంభించిన మోడీ మాట్లాడుతూ మూడురోజుల కిందట జిఎస్టీ సంస్కరణలు అమలులోకి వచ్చాయని, ఇది నిర్మాణాత్మక మార్పుగా పేర్కొన్నారు. ఇవి భారతదేశ వృద్ధి కథకు కొత్త ఉత్సాహాన్ని ఇస్తాయని తెలిపారు. ఈ సంస్కరణలు జిఎస్టీ నమోదును సులభతరం చేస్తాయని.. పన్ను వివాదాలను తగ్గిస్తాయన్నారు. ఎంఎస్ఎంఇలకు రిటర్న్లను వేగవంతం చేస్తాయని ప్రతి రంగానికి ప్రయోజనం చేకూరుస్తాయన్నారు. కొన్ని రాజకీయ పార్టీలు దేశ ప్రజలను తప్పుదారి పట్టించడానికి ప్రయత్నిస్తాయన్నారు.

2014కి ముందు అధికారంలో ఉన్న కాంగ్రెస్, మిత్రపక్షాలు తమ ప్రభుత్వ వైఫల్యాలను దాచడానికి ప్రజలకు అబద్ధాలు చెబుతున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో పన్నుల ద్వారా భారీ దోపిడీ జరిగిందని దోచుకున్న డబ్బును మరింత దోచుకున్నారని, దేశంలోని సామాన్య పౌరుడు పన్ను భారంతో ఇబ్బందిపడ్డాడని ప్రధాని పేర్కొన్నారు. తన ప్రభుత్వం పన్నులను గణనీయంగా తగ్గించిందని, ద్రవ్యోల్బణాన్ని అరికట్టిందని, ప్రజల ఆదాయంతో పాటు పొదుపును పెంచిందన్నారు. రూ.12లక్షల వరకు ఆదాయాన్ని పన్ను నుంచి మినహాయించడం ద్వారా కొత్త జీఎస్టీ సంస్కరణలను అమలు చేయడం ద్వారా పౌరులు ఈ ఏడాది రూ. 2.5లక్షల కోట్లు ఆదా చేస్తారన్నారు. దేశం జీఎస్టీతో పొదు పండుగ జరుపుకుంటోందన్నారు.

2014కి ముందు అధిక పన్ను భారం వ్యాపార ఖర్చులు, గృహ బడ్జెట్‌ను నిర్వహించడం కష్టతరం చేసిందని.. 2014కి ముందు రూ.1000 రేటుఉన్న చొక్కాపై రూ.170 పన్ను విధించారన్నారు. 2017లో జీఎస్టీ అమలులోకి వచ్చాక ఈ పన్ను రూ.50కి తగ్గిందన్నారు. సెప్టెంబర్ 22న అమలులోకి వచ్చిన సంస్కరణలతో అదే రూ.1000 విలువైన షర్ట్‌పై జీఎస్టీ రూ.35 మాత్రమేచెల్లించాల్సి ఉంటుందన్నారు.

2014లో టూత్‌పేస్ట్, షాంపూ, హెయిర్ ఆయిల్, షేవింగ్ క్రీమ్ వంటి ముఖ్యమైన వస్తువులపై రూ.100 ఖర్చు చేస్తే రూ.31 పన్ను విధించారని, బిల్లు రూ.131 పెరిగిందని ఆరోపించారు. 2017లో జిఎస్టీ అమలులోకి వచ్చిన తర్వాత రూ.100 విలువైన వస్తువు ధర రూ.118కి తగ్గిందని, అంటే రూ.13 ఆదా అవుతుందని.. ఇటీవలి జిఎస్టీ సంస్కరణల తర్వాత ఈ ఖర్చు రూ.105కి తగ్గిందని, ఫలితంగా 2014 ముందు రేట్లతో పోలిస్తే ప్రజలకు మొత్తం రూ.26 ఆదా అవుతుందన్నారు.

2014లో నిత్యావసరాల కోసం ఏడాదికి రూ.లక్ష ఖర్చు చేసే కుటుంబం రూ.20వేల నుంచి రూ.25వేలవరకు పన్నులు చెల్లించాల్సి ఉంటుందని జిఎస్టీ సంస్కరణల తర్వాత రూ.5వేల నుంచి రూ.6వేలు మాత్రమే చెల్లిస్తుందన్నారు. 2014కి ముందు ట్రాక్టర్ కొనుగోలు చేసేందుకు రూ.70వేల కంటే ఎక్కువగా పన్ను చెల్లించేదని ఇప్పుడు అదే ట్రాక్టర్‌పై రూ.30వేల మాత్రమే ఖర్చు అవుతుందని రూ.40వేల కంటే ఎక్కువగానే ఆదా అవుతుందని ప్రధాని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలన నాటి రోజుల పోలిస్తే ప్రస్తుతం స్కూటర్ల ధరలు రూ.8వేల నుంచి రూ.9వేలు తగ్గుతాయన్నారు. సంస్కరణల పేద, మధ్య తరగతుల వారందరికీ జిఎస్టీ సంస్కరణలతో ప్రయోజనం చేకూరుస్తాయని ప్రధాని వివరించారు.



# అగ్ని ప్రైమ్ క్షిపణి పరీక్ష విజయవంతం

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25:** భారత రక్షణ పరిశోధన సంస్థ(డిఆర్‌డిఒ) ఆధ్వర్యంలో నూతనంగా అభివృద్ధి చేసిన మధ్యశ్రేణి రేంజ్ 'అగ్ని ప్రైమ్ క్షిపణి' పరీక్ష విజయవంతమైంది. ఈమేరకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ 'ఎక్స్' ఖాతాలో వీడియోను షేర్ చేశారు. డిఆర్‌డిఒ శాస్త్రవేత్తలను అభినందించారు. ముఖ్యంగా భారత్‌వంటిదేశాలకు స్వల్ప, మధ్యస్థ, దీర్ఘశ్రేణి క్షిపణుల పరీక్ష అనేది సాధారణమే. అయితే ఇది సాధారణ క్షిపణి పరీక్ష కాదు. 2 వేల కి.మీ పరిధి కల్గిన అణ్వాయుధ సామర్థ్యం. గత అగ్ని ప్రైమ్‌ను భారతీయ రైల్వే లోకోమోటివ్ లాగిన్ లాంచ్ బెడ్ నుండి ప్రయోగించారు. ఈ ప్రయోగంతో రష్యా, అమెరికా, చైనా వంటి ఎలైట్ జాబితాలో భారత్ చేరింది. రైల్‌కార్ ఆధారిత ఖండాంతర బాలిస్టిక్ క్షిపణులు లేదా ఐసీబీఎంలను ప్రయోగించగల సామర్థ్యం కలిగి ఉంది. "ఈ రకమైన మొట్టమొదటి ప్రయోగం ప్రత్యేకంగా రూపొందించిన, రైలు ఆధారిత మొబైల్ లాంచర్ నుండి నిర్వహించబడింది" అని రక్షణ మంత్రి అన్నారు. ముందస్తు షరతులు లేకుండా రైలు నెట్‌వర్క్‌లో కదలగల సామర్థనయం ఉంది. ఇది తక్కువ ప్రతిచర్య సమయం, క్రాస్-కంట్రీ మొబిలిటీని అనుమతిస్తుంది అని రాజ్‌నాథ్ సింగ్ తన ఎక్స్ ఖాతాలో రాసుకొచ్చారు. ఈ విజయవంతమైన పరీక్ష భారత్‌ను ఆన్-ది-మూవ్ రైలు నెట్‌వర్క్‌ల నుండి క్యానిస్టరైజ్డ్ లాంచ్ సిస్టమ్‌లను అభివృద్ధి చేసిన ఎంపిక చేసిన దేశాల సమూహంలో చేర్చింది అని రక్షణ మంత్రి పేర్కొన్నారు.



## బీహార్ ఎన్నికల బిజెపి ఇన్‌చార్జిగా ధర్మేంద్ర ప్రధాన్

### బెంగాల్‌కు భూపేందర్ యాదవ్, తమిళనాడుకు బైజయంత్ పాండ్

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25:** బీహార్, పశ్చిమ బెంగాల్, తమిళనాడు రాష్ట్రాలకు బిజెపి ఎన్నికల ఇన్‌చార్జిలను ప్రకటించింది. బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు భారతీయ జనతా పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఇప్పటికే ప్రధాన మంత్రి నరేంద్రమోడీ, హోంమంత్రి అమిత్ షా బీహార్‌లో విస్తృతంగా పర్యటిస్తూ అనధికారికంగా ఎన్నికల ప్రచారం చేపట్టారు. నితీశ్ కుమార్ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం అధికారం నిలబెట్టుకోవాలని ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఇందులో భాగంగానే బిజెపి అగ్రనాయకత్వం ఆ పార్టీ అగ్రనేత, కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జిగా నియమించింది. ప్రధాన్‌తోపాటు కేంద్ర జల్ శక్తి మంత్రి సిఆర్ పాటిల్, ఉత్తర్ ప్రదేశ్ మంత్రి కేశవ్ ప్రసాద్ మౌర్యలను సహ ఇన్‌చార్జులుగా వ్యవహరించనున్నారు. మరో కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్‌ను పశ్చిమబెంగాల్‌కు ఇన్‌చార్జిగా ప్రకటించింది. ఆయనకు తోడుగా, త్రిపుర మాజీ సిఎం బిప్లబ్ కుమార్ దేబ్‌ను నియమించింది. ఢిల్లీకి చెందిన బిజెపి జాతీయ ఉపాధ్యక్షుడు బైజయంత్ పాండాకు తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించింది. పౌరవిమానయాన శాఖ సహాయ మంత్రి మురళీధర్ మోహుల్ పాండాకు సహాయకారి పనిచేయనున్నాడు.

## సౌదీ గ్రాండ్ ముఫ్తీ కన్నుమూత

**దుబాయి, సెప్టెంబరు 25:** సౌదీ సామ్రాజ్యానికి ఇస్లామిక్ వ్యవహారాల సలహాదారుగా సుమారు రెండు దశాబ్దాలకుపైబడి పనిచేసిన గ్రాండ్‌ముఫ్తీ షేక్ అబ్దుల్ అజజ్ బిన్ అబ్దుల్లా బిన్ మొహ్మద్ ఆల్‌షేక్ కన్నుమూసారు. సౌదీ సామాజిక సరళీకరణకు కృషిచేసిన ఇస్లామిక్ పండితునిగా ఆయనకు పేరు ప్రఖ్యాతులు లభించాయి. గ్రాండ్ ముఫ్తీగా ఆయన సున్నీ ముస్లిం ప్రపంచంలో కీలక పాత్రపోషించారు. మహిళలడ్రైవింగ్‌కుఅనుమతించడాన్ని సినిమా థియేటర్ల ప్రారంభాన్ని, సామాజిక సరళీకరణను సమర్థించారు. ఉగ్రవాదసంస్థల కార్యకలాపాలు తీవ్రంగా వ్యతిరేకించారు. ముఫ్తీ మరణంతో సౌదీ అరేబియా ఒకగొప్ప విజ్ఞాన నిపుణుడిని కోల్పోయిందని సౌదీ రాజాస్థానం ప్రకటన విడుదలచేసింది.

# వితంతువు ఆస్తులు పిల్లలు లేకుంటే భర్త వారసులకే

## సుప్రీం కోర్టు సంచలన తీర్పు



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 25:** హిందూ వారసత్వ చట్టంపై సుప్రీం కోర్టు సంచలన వ్యాఖ్యలు చేసింది. ఒక హిందూ మహిళ వీలునామా రాయకుండా భర్త, పిల్లలు లేకుండానే చనిపోతే, ఆమె ఆస్తి పుట్టింటి కుటుంబానికి కాకుండా భర్త వారసులకే చెందుతుందని కోర్టు పేర్కొంది. ఈ విషయంలో హిందూ సంప్రదాయాలు, వివాహ వ్యవస్థను పరిగణనలోకి తీసుకోవాలని సుప్రీం కోర్టు అభిప్రాయపడింది. హిందూ వారసత్వ చట్టం 1956లోని సెక్షన్ 15(1)(బి)ని సవాల్‌చేస్తూ దాఖలైన ఒక పిటిషన్‌పై విచారణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది. జస్టిస్ బి.వి. నాగరత్న నేతృత్వంలోని ధర్మాసనం ఈ కేసును విచారిస్తూ.. పిటిషనర్ల వాదనలకు ముందు కొన్ని ముఖ్య విషయాలను గుర్తు చేసింది. "ఇది హిందూ వారసత్వ చట్టం. హిందూ అంటే ఏమిటి, హిందూ సమాజం ఎలా నియంత్రించబడుతుంది, దాని అర్థం ఏమిటో దయచేసి గుర్తుంచుకోండి. మీరు ఆ పదాలను ఉపయోగించడానికి ఇష్టపడకపోవచ్చు కానీ కన్యాదానం జరిగినప్పుడు ఒక మహిళకు గోత్రం మారుతుంది, పేరు మారుతుంది. ఆమెభర్తనుంచి జీవన భృతిని కోరగలదు" అని ధర్మాసనం పేర్కొంది. జస్టిస్ నాగరత్న దక్షిణ భారతదేశంలోని కొన్ని సంప్రదాయాలనుకూడా ప్రస్తావించారు. "దక్షిణ భారతదేశంలో జరిగే వివాహాలలో.. ఒకగోత్రం నుంచి మరొక గోత్రంలోకి మారుతున్నట్లు ఆచారబద్ధంగా ప్రకటిస్తారు. మీరు ఈ వాస్తవాలన్నింటినీ విస్మరించలేరు" అని ఆమె అన్నారు. ఒక మహిళ వివాహం చేసుకున్న తర్వాత చట్టం ప్రకారం ఆమె బాధ్యత భర్త, అతని కుటుంబంపై ఉంటుందని ధర్మాసనం స్పష్టం చేసింది. ఆమె తన తల్లిదండ్రుల లేదా తోబుట్టువుల నుంచి జీవన భృతిని కోరలేదని గుర్తు చేసింది. ఒకమహిళ వివాహం చేసుకుంటే..చట్ట ప్రకారం ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించింది. అలాగే భర్త, అత్తమామలు, పిల్లలు, భర్త కుటుంబమే ఉంటుందని కోర్టే సమాధానం కూడాచెప్పింది. ఆమె తన సోదరుడిపై జీవన భృతి పిటిషన్ దాఖలు చేయలేదని కూడా వ్యాఖ్యా నించింది. ఒకమహిళకు పిల్లలు లేనట్లయితే.. ఆమె ఎప్పుడైనా వీలునామా రాసుకోవచ్చని జస్టిస్ నాగరత్న తెలిపారు. ఈ చట్టం అన్యాయం, వివక్షతో కూడుకున్నదని సీనియర్ అడ్వకేట్ కపిల్ సిబల్ వాదించారు. "ఒక పురుషుడు వీలునామా లేకుండా మరణిస్తే.. అతని ఆస్తి అతని కుటుంబానికి చెందుతుంది. మరి ఒకమహిళ పిల్లలులేనప్పుడు ఆమె ఆస్తి కేవలం ఆమె భర్త కుటుంబానికి మాత్రమే ఎందుకు చెందాలని ఆయన ప్రశ్నించారు. ఈ వాదనపై ధర్మాసనం స్పందిస్తూ న్యాయనిర్ణయాల ద్వారా వేల సంవత్సరాలుగా ఉన్న సంప్రదాయాలను మార్చడం సరికాదని హెచ్చరించింది.

# పెళ్లికోసమే మతమార్పిడి అయితే చెల్లదు!

## అలహాబాద్ హైకోర్టు సంచలన తీర్పు



**అలహాబాద్, సెప్టెంబరు 25:** వివాహం కోసం జరిపే మతమార్పిడి చట్టవిరుద్ధమని తేలితే, ఆ వివాహానికి ఎలాంటి చట్టబద్ధత ఉండదని అలహాబాద్ హైకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. అలాంటి పెళ్లి దానంతట అదే రద్దయిపోతుందని, చట్టం దృష్టిలో వారు భార్యాభర్తలుగా పరిగణించబడరని స్పష్టం చేసింది. ఒక జంట వివాహానికి సంబంధించిన కేసులో ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. హిందూ మతానికి చెందిన చంద్రకాంత, ముస్లిం మతానికి చెందిన మహమ్మద్ బిన్ కాసీం అలియాస్ అక్బర్ ప్రేమించుకున్నారు.

పెళ్లి చేసుకోవడం కోసం చంద్రకాంత ఇస్లాం మతంలోకి మారినట్లుగా ఓ సర్టిఫికెట్‌ను సృష్టించారు. ఖాన్‌కారే ఆలియా అరిఫీయా అనే సంస్థ ఈ ఏడాది ఫిబ్రవరి 22న ఈ ధ్రువపత్రం జారీ చేసినట్టుగా ఉంది. దాని ఆధారంగా మే 26న ఖాజీ వారికి ముస్లిం సంప్రదాయం ప్రకారం వివాహం జరిపించారు. అయితే, తమ కుమార్తెను మభ్యపెట్టి, నకిలీ సర్టిఫికెట్‌తో మతం మార్చి పెళ్లి చేసుకున్నారని చంద్రకాంత తల్లిదండ్రులు హైకోర్టును ఆశ్రయించారు. మరోవైపు, తమ వివాహంలో ఎవరూ జోక్యం చేసుకోకుండా ఆదేశాలుఇవ్వాలని కాసీంకూడా పిటిషన్ దాఖలు చేశారు. ఈ రెండు పిటిషన్లపై విచారణ జరిపిన న్యాయస్థానం అసలు నిజాన్ని రాబట్టింది. విచారణలో భాగంగా ఖాన్‌కారే ఆలియా అరిఫీయా సంస్థను కోర్టు వివరణ కోరగా, తాము చంద్రకాంతకు ఎలాంటి మతమార్పిడి సర్టిఫికెట్‌ను జారీ చేయలేదని ఆ సంస్థ కార్యదర్శి స్పష్టం చేశారు.

దీంతో సమర్పించిన ధ్రువపత్రం నకిలీదని నిర్ధారణ అయింది. దీని ఆధారంగా మతమార్పిడే చట్టవిరుద్ధమైనప్పుడు, దానిపై ఆధారపడి జరిగిన వివాహం కూడా చెల్లదని న్యాయమూర్తి తీర్పునిచ్చారు. అయితే, ఆ జంట కలిసి జీవించాలనుకుంటే మరో మార్గం ఉందని కోర్టు సూచించింది. మతమార్పిడి అవసరం లేని ప్రత్యేక వివాహ చట్టం కింద వారు తమ పెళ్లిని రిజిస్టర్ చేసుకోవచ్చని, దాని ద్వారా తమ బంధానికి చట్టబద్ధత కల్పించుకోవచ్చని న్యాయస్థానం మార్గం చూపింది.

# ఐరాసలో నాకు అవమానం..

## దర్యాప్తుకోసం సీక్రెట్ సర్వీస్‌కు ట్రంప్ ఆదేశం



**న్యూయార్క్, సెప్టెంబరు 25:** ఐరాస జనరల్ అసెంబ్లీలో ప్రసంగించేందుకు వెళ్లే క్రమంలో ఎదురైన చేదు అనుభవాలపై ట్రంప్ సీరియర్‌గా స్పందించారు. సీక్రెట్ సర్వీస్ దానిపై దర్యాప్తు చేపట్టాలని ఆదేశాలు చేశారు. ఈ విషయాన్ని ట్రూత్ సోషల్ మీడియాలో పోస్టు చేశారు. 'ఐరాసలో నిన్న నాకు అవమానం జరిగింది. ఒక్కసారి, రెండుసార్లు కాదు.. ఏకంగా మూడు దురదృష్టకర ఘటనలు జరిగాయి. తొలుత పైకి వెళుతున్న ఎస్కలేటర్ ఆగిపోయింది. ఆ తర్వాత టెలిప్రాంప్టర్ పని చేయలేదు. అది దాదాపు 15 నిమిషాలు ఆగిపోయింది. కానీ, నా ప్రసంగానికి అద్భుతమైన రివ్యూలు వచ్చాయి' అని పేర్కొన్నారు. ఇక ఆడిటోరియంలోని సౌండ్ సిస్టమ్ ఘోరంగా ఉందని ఎద్దేవాచేశారు. తాను మాట్లాడిన తర్వాత భార్య మెలానియా వైపు చూడగా.. ఆమె ఒక్క ముక్క కూడా వినిపించలేదని పేర్కొన్నారు. ఇది ఏదో యాదృచ్ఛికంగా జరిగింది కాదు. ఈ మూడూ ఉద్దేశపూర్వకంగా చేసినవే అని పేర్కొన్నారు. ఈలోపాలపై దర్యాప్తు చేపట్టాలని ఐరాస సెక్రటరీ జనరల్‌కు లేఖ రాస్తానని చెప్పారు. దీనిలో సీక్రెట్ సర్వీస్‌ను భాగస్వామి చేయాలన్నారు. అయితే దీనిపై ఐరాస ప్రతినిధి స్టీఫెన్ దుజారిక్ స్పందిస్తూ.. అమెరికా అధ్యక్షుడి బృందంలోని ఓ విడియోగ్రాఫర్ ట్రంప్-మెలానియాను ఎదుటినుంచి చిత్రీకరిస్తూ ఎస్కలేటర్ సేఫ్టీ వ్యవస్థను పొరబాటున నొక్కి ఉండొచ్చని తమ దర్యాప్తులో భావిస్తున్నామన్నారు. భార్య మెలానియాతో కలిసి సర్వప్రతినిధి సభకు వచ్చిన ఆయన.. సమావేశ ప్రాంగణానికి చేరుకునేందుకు ఎస్కలేటర్ ఎక్కారు. వారిద్దరూ అలా అడుగుపెట్టారో, లేదో ఆ యంత్రం హఠాత్తుగా ఆగిపోయింది. వారు కాస్త తూలినట్లయ్యారు. దీంతో ఒక్క క్షణం అంతా బిత్తరపోయారు. మెలానియా కాస్త చొరవగా మెట్లెక్కి వెళ్లారు. ఆమె వెంటే ట్రంప్ అడుగులు వేశారు. ఈ విషయాలను ఆయన సమావేశంలో ప్రస్తావించారు. 'ఈ రోజు రెండు విషయాలు ప్రతికూలంగా జరిగాయి. ఒకటి చెత్త ఎస్కలేటర్.. రెండోది పనిచేయని టెలిప్రాంప్టర్. థాంక్యూ వెరీమచ్' అంటూ వ్యంగ్యంగా ప్రసంగాన్ని ప్రారంభించారు.

## జుబిన్‌గార్గ్ మృతిపై సమగ్ర దర్యాప్తునకు సిట్ ఏర్పాటు: అసోం సిఎం మహంత

**గువాహతి, సెప్టెంబరు 25:** అస్సామీ గాయకుడు జుబిన్‌గార్గ్ మృతిపై సమగ్ర దర్యాప్తు జరిపించేందుకు అస్సాం ప్రభుత్వం 10 మంది సభ్యులతో సిట్ ఏర్పాటుచేసింది. సిఐడి స్పెషల్ డైరెక్టర్ జనరల్ ఎంపి గుప్తా ఈ సిట్‌కు నేతృత్వం వహిస్తారు. నిర్దిష్టమైన వ్యవధిలోపు సమగ్ర నివేదిక ఇవ్వాలని ముఖ్యమంత్రి హిమంత్ బిశ్వశర్మ ఆదేశాలు జారీచేసారు. గార్గ్ మృతికి సంబంధించి ఎవరి ప్రమేయం ఉన్నప్పటికీ ఉపేక్షించేదిలేదని హెచ్చరించారు. గార్గ్ మృతదేహంనుంచి సేకరించిన నమూనాలను సిఎఫ్ఎస్ఎల్‌కు పంపించామని సమగ్ర పరీక్షల నివేదిక వచ్చినతర్వాత మరింత వేగం పుంజుకుంటుందన్నారు. సిట్‌కు దర్యాప్తులో పూర్తిస్వేచ్ఛనిస్తున్నట్లు తెలిపారు. గార్గ్ తన స్నేహితులు, సహచరులతో ఈత కొడతుండగానే సముద్రంలో మునిగి చనిపోయారని చెపుతున్నారు. ఇందుకు సంబంధించి అస్సాంరాష్ట్రం మొత్తంగా కనీసం 54 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. దీనితో సిఎం గార్గ్ మృతిపై సమగ్ర దర్యాప్తునకు ఆదేశించారు. గాయకుడు, గీతరచయిత, నటుడు, చిత్రనిర్మాత అయిన 52 ఏళ్ల జుబిన్‌గార్గ్ ఈనెల 19 నుంచి 22వరకూ ఈశాన్య ఉత్సవాలు నిర్వహించేందుకు సింగపూర్‌కు వెళ్లారు. అస్సాం పారిశ్రామికవేత్త శ్యాంకను మహంతా ఈ వేడుకలను నిర్వహించారు. ఆరోగ్యం సజావుగా లేకున్నా గార్గ్‌ను ఈతకొట్టేందుకు ఎవరు అనుమతించారన్న ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. సిట్‌దర్యాప్తుపై గార్గ్ సతీమణి, ఫ్యాషన్ డిజైనర్ గరిమా సైకియా గార్గ్ స్పందించారు. అస్సాం ప్రభుత్వం, దర్యాప్తుపైనా తనకు పూర్తి నమ్మకం ఉందని అన్నారు.

# సంక్షిప్తంగా..

## ఫ్రాన్స్ మాజీ అధ్యక్షుడికి ఐదేళ్లు జైలు, లక్ష యూరోల జరిమానా



**పారిస్, సెప్టెంబరు 25:** ఫ్రాన్స్ మాజీ అధ్యక్షుడు నికోలస్ సర్కోజీకి ఐదేళ్ల జైలు శిక్ష పడింది. అంతర్జాతీయ వేదికపై లిబియా ప్రభుత్వానికి మద్దతు ఇవ్వడానికి బదులుగా అక్రమ నిధులు పొందడానికి గడాఫీతో ఒప్పందం కుదుర్చుకున్నారని సర్కోజీపై ఆరోపణలొచ్చాయి. చట్టవిరుద్ధమైన నిధులపై లిబియాతో నేరపూరిత కుట్రకు పాల్పడినట్లు పారిస్ కోర్టుగా దోషిగా తేల్చింది. ఐదేళ్ల జైలు విధిస్తూ గురువారం తీర్పు వెలువరించింది.లక్ష యూరోల జరిమానా విధించింది. అవినీతితో సహా ఇతర ఆరోపణల నుంచి సర్కోజీని నిర్దోషిగా ప్రకటించారు. గడాఫీతో అలాంటి ఒప్పందం కుదుర్చుకున్నారని లేదా లిబియా పంపిన డబ్బు సర్కోజీ ప్రచార ఖజానాకు చేరుకుందని అనడానికి ఎటువంటి రుజువు లేదని న్యాయమూర్తి తన తీర్పులో పేర్కొన్నారు. నికోలస్ సర్కోజీకి శిక్ష విధించడంఅంటే, అతను అప్పీలు దాఖలు చేయాలావద్దా అనే దానితో సంబంధం లేకుండా సర్కోజీ జైలుకు వెళ్లాల్సి ఉంటుంది. కోర్టు తీర్పు అనంతరం నికోలస్ సర్కోజీ మీడియాతో మాట్లాడుతూ, తాను నిర్దోషినని, కోర్టు తనకు ఐదేళ్ల జైలు శిక్ష విధించిన తీర్పుపై అప్పీలు చేస్తానని అన్నారు.

## ఇండియాకు పెద్ద అభిమానినే కానీ..: అమెరికా మంత్రి క్రిస్‌రైట్

**న్యూయార్క్, సెప్టెంబరు 25:** తమ అద్భుత మిత్ర దేశమైన భారత్‌తో అమె రికా ఇంధన సహకారాన్ని విస్తరించుకోవాలని కోరుకుంటున్నట్లు అగ్రరాజ్య ఇంధన శాఖ మంత్రి క్రిస్ రైట్ తెలిపారు. ఉభయ దేశాల మధ్య ఇంధన, వాణిజ్య రంగాల్లో పరస్పర సహకారాన్ని బలోపేతం చేసే అంశంపై భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్‌తో చర్చించినట్లు వెల్లడించారు. న్యూయార్క్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో క్రిస్ రైట్ ఈ వ్యాఖ్యలుచేశారు. ఈ సందర్భంగా రష్యా చమురు కొనుగోలు అంశాన్నీ ఆయన ప్రస్తావించారు. 'నేను భారత్‌కు పెద్ద అభిమానిని. ఆ దేశమంటే మాకు చాలా ఇష్టం. ప్రపంచం లోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న, అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌తో ఇంధన వాణిజ్యాన్ని మరింత పెంచుకునేందుకు మేం ఎదురుచూస్తున్నాం. అయితే, ప్రస్తుతం ఆ దేశం మరో విషయంలో (రష్యా చమురు కొనుగోలును ఉద్దేశిస్తూ) చిక్కుకుంది' అని క్రిస్ రైట్ అన్నారు.

## మిగ్ - 21 వీడ్కోలులో స్క్వాడ్రన్ లీడర్ ప్రియాశర్మ!

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25:** వాయుసేన తన ఒకప్పటి తురుపుముక్క మిగ్-21 ఫైటర్ జెట్లకు ఘనంగా తుది వీడ్కోలు పలికేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఈ క్రమంలో స్క్వాడ్రన్ లీడర్ ప్రియాశర్మ పేరు వార్తల్లో నిలిచింది. వాయుసేన చీఫ్ ఎపి సింగ్‌తో పాటు చివరి సార్టిలో పాల్గొనే పైలట్లలో ఈమె కూడా ఒకరు. సెర్మోనియల్ ఫ్లైపాస్ట్‌కు నిర్వహించిన రిహార్సల్స్‌లో ప్రియాశర్మ పాల్గొన్నారు. పాంథర్స్‌గా పిలిచే 23వ స్క్వాడ్రన్‌కు చెందిన మిగ్-21లు దీనిలో పాల్గొననున్నాయి. రాజస్థాన్‌లోని ఝున్‌ఝున్‌ను జిల్లాకు చెందిన ప్రియ ఇంజనీరింగ్ తర్వాత తండ్రి అడుగుజాడల్లోనే నడిచి వాయుసేనలో చేరారు. తన బ్యాచ్‌లో ఆమె ఒక్కరే మహిళ కావడం విశేషం. 2018లో 2018లో దుండిగల్ ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో ప్రియాశర్మ గ్రాడ్యుయేషన్ చేశారు.

## పదిరోజుల్లో కేజివాల్‌కు ఇంటిని కేటాయిస్తాం: కేంద్రం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 25:** ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌కు పది రోజుల్లోగా ప్రభుత్వ నివాసం కేటాయిస్తామని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా ఈ మేరకు ఢిల్లీ హైకోర్టుకు తెలియజేశారు. గురువారం వర్చువల్‌గా కోర్టు విచారణకు హాజరైన ఆయన జస్టిస్ సచిన్ దత్తాకు హామీ ఇచ్చారు. 'ఈరోజు నుంచి పది రోజుల్లోగా ఆయనకు (కేజ్రీవాల్) తగిన వసతి కేటాయిస్తాం. మీరు నా స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేయవచ్చు' అని అన్నారు. కాగా, 2024 అక్టోబర్‌లో ఢిల్లీ సిఎం పదవినుంచి వైదొలిగిన అరవింద్ కేజ్రీవాల్, ఫ్లాగ్ స్టాఫ్ రోడ్‌లోని అధికార నివాసాన్ని ఖాళీచేశారు. నాటినుంచి మండి హౌస్ సమీపంలోని మరో పార్టీసభ్యుడి అధికారిక గృహంలో ఆయన నివసిస్తున్నారు.

## హాస్టల్ భవనంపైనుంచి దూకి ఇంజినీరింగ్ విద్యార్థిని ఆత్మహత్య

**పాట్నా, సెప్టెంబరు 25:** ఇంజినీరింగ్ చదువుతున్న విద్యార్థిని హాస్టల్ బిల్డింగ్ పైనుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడింది. ప్రిన్సిపాల్ వేధిస్తున్నట్లు విద్యార్థులుఆరోపించారు. బీహార్ రాజధాని పాట్నా సమీపంలోని చాంది ఇంజినీరింగ్ కాలేజీలో ఈ సంఘటనజరిగింది. ముంగేర్ జిల్లాలోని బరియార్‌పూర్ బ్లాక్‌కు చెందిన ఇంజినీరింగ్ రెండో ఏడాది విద్యార్థిని 20 ఏళ్ల సోనమ్ కుమారి సివిల్ ఇంజనీరింగ్ చదువుతోంది. బుధవారంరాత్రి హాస్టల్ బిల్డింగ్ మూడో అంతస్తు నుంచి కిందకు దూకి ఆత్మహత్యకు పాల్పడింది. కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ గోపాల్ నందన్, స్టూడెంట్లను వేధించడంతోపాటు బెదిరిస్తున్నట్లు ఆరోపించారు. సోనమ్ రక్తం మడుగుల్లో అరగంట పడి ఉన్నప్పటికీ కాలేజీవాహనంలో ఆమెను హాస్పిటల్‌కుతరలించేందుకు ప్రిన్సిపాల్ నిరాకరించినట్లు విమర్శించారు.తర్వాత స్థానికఆసుపత్రికి తరలించగా అప్పటికేఆమెమరణించినట్లు డాక్టర్లు ధృవీకరించారు.

# సింధుజలాలు ఉత్తరాదికి మళ్లించే భారీ ప్రాజెక్టుకు శ్రీకారం

## డిపిఆర్ తయారీ ఎల్అండ్‌టికి అప్పగింత



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 25:** ఉత్తరాది రాష్ట్రాల నీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని సింధూ నదీ వ్యవస్థలో భారీ మార్పులకు కేంద్రంలో మోడీ సర్కారు సిద్ధమైంది. సింధూ నదిపై భారీ ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టి 2029 ఎన్నిలకు ముందే సిద్ధం చేసే దిశగా అడుగులు వేస్తోంది. సింధూ నది వ్యవస్థలో భాగమైన సింధు, దాని ఉపనది బియాస్‌ను కలుపుతూ 14 కి.మీ పొడవైన సొరంగం నిర్మించేందుకు డిపిఆర్ సిద్ధమవుతోంది. ప్రాజెక్ట్ సమగ్రనివేదిక తయారీ బాధ్యతలను ప్రముఖ నిర్మాణ రంగ సంస్థ లార్సెన్ అండ్ టుబ్రో (ఎల్ అండ్ టి)కి అప్పగించారు. మొత్తం 113 కి.మీ. పొడవైన కాల్వ ద్వారా సింధూ నది జలాలను ఉత్తరాది రాష్ట్రాలకు మళ్లించే అంశాన్ని కూడా సమీక్షించినట్టు తెలుస్తోంది. ప్రపంచ బ్యాంకు మధ్యవర్తిత్వంతో భారత్, పాకిస్థాన్‌ల మధ్య 1960లో సింధూ నదీ జలాల ఒప్పందం కుదిరింది. ఈ ఏడాది ఏప్రిల్ 22న జమ్మూ కశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడి తర్వాత 'నీళ్లు, రక్తం కలిసి ప్రవహించలేవు' అని పేర్కొంటూ ఈ ఒప్పందాన్ని తాత్కాలికంగా భారత్ నిలిపివేసింది. అప్పటి నుంచి సింధూ నదీ జలాల వాటాను పూర్తిగా వినియోగించుకునేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. ఇవి కార్యరూపం దాల్చేలా ఇంటర్ బేసిన్ సింధు జలాల బదిలీ పథకం కింద ఒక ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌కు రూపకల్పన చేశారు. ఈ ప్రాజెక్ట్‌ను ప్రభుత్వ అత్యున్నత స్థాయిలో పర్యవేక్షిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌లో అత్యంత సవాల్‌గా నిలిచేది 14 కిలోమీటర్ల సొరంగం నిర్మాణం అని అధికార వర్గాలు చెబుతున్నాయి. అలాంటి సొరంగానికి పర్వత రాళ్లపై సవివరంగా అధ్యయనం అవసరం ఉంటుంది. రాళ్లు బలహీనంగా ఉన్న ప్రాంతాల్లో సొరంగాన్ని పైపుల ద్వారా వేయాల్సి ఉంటుంది. దీనిపై ప్రభుత్వానికి డీపీఆర్ నివేదిక అందిన తర్వాతే నిర్మాణ పనులు ప్రారంభమవుతాయి. త్వరగా, సురక్షితంగా సొరంగ తవ్వకానికి బోరింగ్ మెషీన్లు, రాక్ షీల్డ్ టెక్నాలజీని వినియోగించాలని ప్రతిపాదించారు. జమ్మూ కశ్మీర్ కథువా జిల్లాలోని ఉఝా బహుళార్థకసాధక ప్రాజెక్ట్‌కు ఈ సొరంగాన్ని అనుసంధానం చేసి, రావి ఉపనది ఉఝా నదినుంచి నీటిని బియాస్ బేసిన్‌లోకి తరలిస్తారు. ఈ సొరంగంతో రావిబియాస్ సుట్లెజ్ వ్యవస్థ సింధు బేసిన్‌తో అనుసంధానమవుతుంది. దీని ద్వారా సింధూ నది జలాల్లో భారత్ తన వాటాను గరిష్టంగా వినియోగించుకునే అవకాశం లభిస్తుంది. అధికార వర్గాల అంచనాల ప్రకారం ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి మూడు నుంచి నాలుగేళ్లు పడుతుందని, 2028 నాటికి సిద్ధం కావచ్చని అంటున్నారు. దీనికి రూ.నాలుగునుంచి ఐదువేల కోట్ల వరకు వ్యయమవుతుందని అంచనా.

26-09pg6exHMNWJQE 10_26-09pg6exHMNWJQE.qxd 9/25/2025 10:37 PM Page 1






అసెంబ్లీ ప్రాంగణంలో చీఫ్ విప్, విప్‌ల కోసం నిర్మించిన భవన శిలా ఫలకాన్ని ఆవిష్కరించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు

# అసెంబ్లీ ప్రాంగణంలో చీఫ్ విప్, విప్‌ల భవనం

**విజయవాడ, సెప్టెంబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి:** అసెంబ్లీ ప్రాంగణంలో చీఫ్ విప్, విప్‌ల కోసం నిర్మించిన భవనాన్ని శాసన సభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గురువారం ఉదయం ప్రారంభించారు. ఈ భవనంలో చీఫ్ విప్, విప్‌ల కోసం 16 క్యాబిన్‌లు, అదే విధంగా డైనింగ్, మీడియా పాయింట్ ఏర్పాటు చేశారు. భవన ప్రారంభ సందర్భంగా అయ్యన్న మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన ఈ భవనాన్ని పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పి. నారాయణ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌ల సహకారంతో పూర్తి చేయగలిగామని తెలిపారు. సుమారు రూ.5 కోట్ల అంచనాతో నిర్మాణం చేపట్టగా కేవలం రూ.3 కోట్ల 67 లక్షల వ్యయంతో పూర్తి చేశారని వివరించారు. ఈ భవన నిర్మాణం పూర్తి చేయడంలో సహకరించిన మంత్రులు నారాయణ, పయ్యావుల కేశవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా మీడియా పాయింట్‌కు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ డెవలప్‌మెంట్ మంత్రి డాక్టర్ పి.నారాయణ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, శాసనసభ సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్, సూర్యదేవర, విప్పు ఆంజనేయులు, రెడ్డప్ప మాధవి, ఇతర శాసనసభ్యులు పాల్గొన్నారు.

# వైసిపి హింసను ప్రోత్సహిస్తోంది!



**విజయవాడ, సెప్టెంబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హయాంలో రాష్ట్రంలో అరాజకస్వామిక పాలన సాగించిందని టిడిపి ఎంఎల్‌ఏ యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. రాజారెడ్డి రాజ్యాంగం అమలు చేసి ప్రజల్ని ఇబ్బందులకు గురిచేశారని చెప్పారు. పల్నాడులో రాజకీయ కక్షతో హత్యలు చేశారని గుర్తుచేశారు. చంద్రయ్యను పట్టపగలు నడి రోడ్డుపై హత మార్చారని తెలిపారు. పల్నాడు ప్రాంతంలో టిడిపి కార్యకర్తలు గ్రామాల్లో ఉండలేని పరిస్థితి కల్పించారన్నారు. శాంతిభద్రతలపై శాసనసభలో జరిగిన లఘు చర్చలో యరపతినేని మాట్లాడారు. 'వైకాపా హయాంలో టిడిపి [illegible] అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, సోమిరెడ్డి వంటి వారిపై అక్రమ కేసులు పెట్టారు. టిడిపి కార్యకర్తలపై కేసులు పెట్టి వేధించారు. 2019-24 మధ్య రాష్ట్రంలో దాదాపు 90 మంది కార్యకర్తల హత్యకు గురవ్వగా... 250 మంది గాయ పడ్డారు. వందలాది మహిళలు అత్యాచారాలకు గురయ్యారు.

# బొబ్బిలిలో గ్రోత్ సెంటర్ అభివృద్ధికి చర్యలు



**- పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్**

**విజయవాడ, సెప్టెంబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి:** బొబ్బిలిలో గ్రోత్ సెంటర్ అభివృద్ధి కోసం చర్యలు తీసుకుంటున్నామని పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. గ్రోత్ సెంటర్‌లో అవకతవకలపై శాసనసభలో బొబ్బిలి ఎమ్మెల్యే రంగారావు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు. మినీ స్టీల్‌ప్లాంట్ ఏర్పాటుకు ఎవరైనా ముందుకు వస్తే సహకరిస్తామన్నారు. వైకాపా హయాంలో అడ్డగోలుగా ఇచ్చిన యూనిట్లను రద్దు చేస్తామని తెలిపారు. గ్రోత్ సెంటర్‌లో నైపుణ్యాభివృద్ధి కేంద్రం ఏర్పాటును పరిశీలిస్తామని వివరించారు. ఇక శాసనమండలి ప్రశ్నోత్తరాల్లోనూ మంత్రి మాట్లాడారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 3,48,891 మంది ఉపాధి కల్పించామని, ఇందులో మెగా ఉమ్స్ ద్వారా 15,941 ఉద్యోగాలు ఇచ్చామని చెప్పారు. దీనిని వైసిపి సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తాము ప్రైవేట్ సంస్థలకు భూములు కేటాయించడం ద్వారా కల్పించిన ఉద్యోగాలు గురించి అడిగామని, మంత్రి ఇచ్చిన సమాధానానికి ఆ ప్రశ్నకు పొంతన లేదని వారు అన్నారు. దీనికి జవాబు ఇచ్చిన అనుబంధం 2లో 1,46,890 ఉద్యోగాలు కల్పించే అవకాశం ఉందని పొందుపరిచామని మంత్రి భరత్ చెప్పారు. ఆ సమాధానం కూడా తమకు అందలేదని, తాము ఎన్ని ఉద్యోగాలు ఇప్పటిదాకా వచ్చాయో చెప్పాలని అడిగామంటూ వైసిపి సభ్యులు ఆందోళనకు దిగారు. ఆ సమయంలో కొంత గందరగోళం నెలకొంది. అంతకుముందు వైసిపి సభ్యులు మాధవరావు మాట్లాడుతూ ఇండోసోల్ కంపెనీకి రూ.42వేల కోట్లు, బిపిఎల్ అనే కంపెనీకి రూ.72 వేల కోట్లు ప్రోత్సాహకాల రూపంలో ప్రభుత్వం సబ్సిడీ ఇస్తోందని తెలిపారు. కంపెనీలకు కల్పించే ఈ సబ్సిడీని ప్రభుత్వం ఎక్కడి నుంచి తెస్తోందో చెప్పాలన్నారు. లులూ అనేది షాపింగ్ మాల్ అని, ఆ కంపెనీ మలేషియాలో ఇప్పటికే దివాలా తీసిందన్నారు. అలాంటి కంపెనీకి విశాఖపట్నం, విజయవాడల్లో అత్యంత ఖరీదైన స్థలాలను ఎలా అప్పగిస్తారని నిలదీశారు. ప్రైవేట్ సంస్థలకు భూములు కేటాయించే సమయంలో స్థానిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకోవాలని కోరారు.

# మహిళలకు గార్మెంట్ పరిశ్రమల్లో ఉపాధి

● ఉచితంగా కుట్టుమిషన్, సర్టిఫికెట్ అందజేత ● గార్మెంట్ పరిశ్రమల్లో ఉపాధి కల్పనకు కృషి ● రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



**విజయవాడ, సెప్టెంబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి:** మహిళా సాధికారతలో భాగంగా టైలరింగ్‌లో ఉచిత శిక్షణ పొందిన మహిళలకు రాష్ట్రంలోని వివిధ గార్మెంట్ పరిశ్రమల్లో ఉపాధి కల్పనకు కృషి చేస్తున్నామని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. శాసన సభా సమావేశాల్లో ఆరో రోజు గురువారం ఎమ్మెల్యే బత్తుల బాల రామకృష్ణ అడిగిన ప్రశ్నకు మంత్రి సవిత సమాధానమిచ్చారు. మహిళా పక్షపాతి సీఎం చంద్రబాబు అని, ప్రతి ఇంటి నుంచి మహిళను పారిశ్రామిక వేత్తగా తయారు చేయాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యమని తెలిపారు. అన్న ఎన్టీఆర్ స్ఫూర్తితో మహిళల సంక్షేమానికి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. 2019-24 మధ్య అప్పటి ప్రభుత్వం మహిళల సంక్షేమాన్ని గాలికొదిలేసిందన్నారు. మళ్లీ సీఎం చంద్రబాబు అధికారంలోకి రాగానే మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారన్నారు. దీనిలో భాగంగా, ఏపీ బీసీ కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 2025-26 సంవత్సరానికి మహిళల జీవనోపాధి నిమిత్తం ఉచిత టైలరింగ్ శిక్షణ అందజేస్తున్నామన్నారు. 90 రోజుల పాటు టైలరింగ్ శిక్షణ అందజేస్తున్నామన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు కుట్టు మిషన్ ఉచితంగా ఇవ్వడమే కాకుండా సర్టిఫికెట్ కూడా ఇస్తున్నామన్నారు. రాష్ట్రంలో మహిళల కుట్టు శిక్షణ విజయవంతంగా నిర్వహిస్తున్నామని, శిక్షణ పట్ల మహిళల్లో సంతోషం వ్యక్తమవుతోందన్నారు. శిక్షణకు హాజరయ్యే మహిళలను ఫేషియల్ రికగ్నేషన్ సిస్టమ్ (ఎఫ్ఆర్ఎస్) హాజరు తీసుకుంటున్నామన్నారు. మహిళల ఉపాధి కల్పనకు ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్‌తో కలిసి పనిచేస్తున్నామన్నారు. పలు గార్మెంట్ సంస్థల యాజమాన్యాలతో మాట్లాడి, టైలరింగ్‌లో శిక్షణ పొందిన మహిళలకు ఉపాధి లభించేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి సవిత సభకు వెల్లడించారు.

## దసరా నుండి దీపావళి వరకు

# జిఎస్టీ 2.0 ప్రయోజనాలపై ప్రత్యేక ప్రచారం

**సచివాలయం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన వస్తుసేవల పన్ను తగ్గింపు జిఎస్టీ 2.0 ప్రయోజనాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు నెలరోజులపాటు అనగా దసరా నుంచి దీపావళి వరకు ప్రత్యేక ప్రచార అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వెల్లడించారు. జిఎస్టీ 2.0ప్రయోజనాలపైకార్యదర్శులకు అవగాహన కల్పించేందుకు గురువారం రాష్ట్ర సచివాలయంలో సెన్సిటైజేషన్ సమావేశం నిర్వహించారు. వివిధ శాఖల కార్యదర్శులు,శాఖాధిపతులు వారి శాఖలకు సంబంధించి క్షేత్రస్థాయిలో ఈ కార్యక్రమాన్ని తీసుకెళ్లి విజయవంతంగా నిర్వహించేందుకు వీలుగా తగిన చర్యలు తీసుకోవాలని సీఎస్ విజయానంద్ ఆదేశించారు.



# ధైర్య లక్ష్మీదేవిగా ఆదిలక్ష్మీ అమ్మవారు

**రాపూరు (నెల్లూరు), సెప్టెంబరు 25 ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహ స్వామి వారి పట్టమహిషి అయిన శ్రీ అధిలక్ష్మీ అమ్మవారికి నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాలు నాల్గవ రోజైన గురువారం అమ్మవారికి శ్రీ ధైర్య లక్ష్మీదేవి అలంకారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం అమ్మవారి మూలమూర్తికి పట్టువస్త్రాల సమర్పణ, పూలాంగి సేవ నిర్వహించారు. తదుపరి అమ్మవారి ఉత్సవ మూర్తికి పాలు, పెరుగు, నెయ్యి, తేనె, పంచదార, పలు రకాలైన సుగంధ ద్రవ్యాలు, పండ్ల రసాలతో ప్రత్యేకంగా స్నపన తిరుమంజనం(అభిషేకం) నిర్వహించారు. అమ్మవారి మూలమూర్తికి పూలాంగి సేవ, సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. అనంతరం అమ్మవారికి పద్మపీఠోత్సవం, ఆస్థాన సేవ నిర్వహించారు. తదుపరి అమ్మవారికి ధైర్య లక్ష్మీదేవి అలంకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, సీనియర్ సహాయకుడు పాలవల్లి లక్ష్మీనారాయణ, ఆలయ ప్రధానార్చకులు గుండ్లూరు రామయ్య స్వామి, పెంచలయ్య స్వామి, ముఖ్య అర్చక స్వామి గుండ్లూరు శశి స్వామి, మధు స్వామి,వినోద్ స్వామి, వర్ధన్ స్వామి, వెంకట బాలజీ స్వామి, సాయి స్వామి, నాగరాజు స్వాములు, ఉభయకర్తలుగా పల్లమాల రమేష్ శ్రీలిత, పీర్ల పెంచల నరసయ్య యాదవ్ బ్రదర్స్, రాపూరి ప్రభాకర్ రెడ్డి అనిల సింగానిలు వ్యవహించారు.

### పూజతో దేవి కరుణా కటాక్షాలు

నవరాత్రులలో ఏకాగ్రతతో దేవిని పూజించడం ద్వారా అమ్మ కరుణా కటాక్షాలు లభిస్తాయని భగవతి కరుణామయి శ్రీశ్రీశ్రీ విజయేశ్వరీ దేవి తెలిపారు. పెంచలకోనలోని శ్రీ మాతృదేవి విశ్వశాంతి ఆశ్రమంలోని మణిద్వీప మహా సంస్థానంలో నిర్వహిస్తున్న దేవి నవరాత్రి ఉత్సవాలలో నాల్గవ రోజైన గురువారం ఉదయం 5 గంటలకు గర్భాలయంలోని శ్రీ లలితాంబికా దేవి, శ్రీ మహా లక్ష్మీదేవి, శ్రీ మహా సరస్వతీ దేవిలకు,శ్రీ మహా గణపతి, శ్రీ సుబ్రమణ్యేశ్వరల స్వాములకు అభిషేకాలు, సుప్రభాత సేవ నిర్వహించారు. ఉత్సవ మూర్తులకు ఆశ్రమ వ్యవస్థాపకరాలు భగవతి కరుణామయి శ్రీశ్రీశ్రీ విజయేశ్వరీ దేవి తన స్వహస్తాలతో అభిషేకాలు, విశేష అర్చనలు, కమలార్చనలు, మహా మంగళ హారతులు నిర్వహించి, భక్తులకు దేవి నవరాత్రుల ప్రాముఖ్యతను అనుగ్రహ బాషణం చేశారు. 9.30 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఆశ్రమంలోని యాగశాలలో శ్రీ మహా గణేశ హోమం, శ్రీ లలితా సహస్రనామ హోమం, శ్రీ ఛండీ హోమం, నవగ్రహ శాంతి హోమం, శ్రీ లక్ష్మీ నృసింహ హోమం,శ్రీ గురు దక్షిణా మూర్తి మూలమంత్ర హోమం, శ్రీ మేధా దక్షిణా మూర్తి హోమం, శ్రీ దత్తాత్రేయ హోమాలు నిర్వహించి భగవతి విజయేశ్వరీ దేవి పూర్ణాహుతిని హోమ గుండాలలో సమర్పించారు. సాయంత్రం 6.30కి మణి ద్వీప మహా సంస్థానంలో సామూహిక శ్రీ లలితా సహస్రనామ కుంకుమార్చన, రాత్రి శ్రీ లలితాంబికా దేవికి శ్రీ కాశీ అన్నపూర్ణేశ్వరీ దేవి అలంకారం నిర్వహించి, అశ్వ వాహనంపై ఆశ్రమంలోని మాఢవీదులలో క్షేత్రోత్సవం నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని ముగ్గురమ్మలను దర్శించుకుని పూజలు నిర్వహించారు.



పెంచలకోనలోని శ్రీ మాతృదేవి విశ్వశాంతి ఆశ్రమంలో అమ్మవారికి మహా మంగళ హారతులు నిర్వహిస్తున్న దృశ్యం

# స్వచ్ఛభారత్ ప్రతి ఒక్కరి సంకల్పం కావాలి

నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త: స్వచ్ఛ భారత్ ప్రతిఒక్కరి సంకల్పంగా మారాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల పిలుపునిచ్చారు. గురువారం ఉదయం బారాషహీద్ దర్గా ప్రాంగణంలో నెల్లూరు నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛతహి సేవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, మున్సిపల్ కమిషనర్ నందన్, కార్పొరేషన్ ఉద్యోగులు, సచివాలయాల సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు అధికసంఖ్యలో పాల్గొని పరిసరాలను శుభ్రం చేశారు. దర్గా ప్రాంగణమంతా కలియ తిరుగుతూ చెత్తాచెదారం, పిచ్చిమొక్కలను శుభ్రం చేసిన కలెక్టర్ ప్రతిఒక్కరిలో స్వచ్ఛభారత్ స్ఫూర్తి నింపారు.

# అరుదైన, ప్రాణరక్షక శస్త్రచికిత్స

**శ్వాసనాళం వరకు వ్యాపించిన పాపిల్లరీ థైరాయిడ్ క్యాన్సర్‌కి విజయవంతమైన శస్త్రచికిత్స**

**విజయవాడ, సెప్టెంబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడలో ఇటీవల 52 ఏళ్ల మహిళకు శ్వాసనాళం (ట్రాకియా) వరకు వ్యాపించిన అరుదైన, సంక్లిష్టమైన పాపిల్లరీ థైరాయిడ్ కార్సినోమా కేసును శస్త్రచికిత్స ద్వారా మణిపాల్ హాస్పిటల్ వైద్యులు విజయవంతంగా నిర్వహించారు. రక్తంతో దగ్గు (హీమోప్టిసిస్)తో ఆస్పత్రిని సంప్రదించిన ఈ రోగికి, మొత్తం థైరాయిడ్ గ్రంథి (టోటల్ థైరాయిడెక్టమీ), మధ్య మెడ లింఫ్ నోడ్ల తొలగింపు (సెంట్రల్ కంపార్ట్‌మెంట్ నెక్ డిసెక్షన్), శ్వాసనాళం భాగం తొలగింపు (ట్రాకియల్ రిసెక్షన్), తిరిగి కుట్టివేసే (ప్రైమరీ అనాస్టమోసిస్) వంటి అత్యంత క్లిష్టమైన శస్త్రచికిత్సలు నిర్వహించారు. రోగిని మొదట రక్తస్రావం, శ్వాసలో ఇబ్బందులను పరిశీలించారు. సీటీ స్కాన్‌లో ట్రాకియాలో గడ్డ గుర్తించబడింది. మొదట ఇది ట్రాకియల్ అడినోకార్సినోమా అని అనుమానించగా, ఆపై వివరమైన ఇమ్యునోహిస్టో కెమిస్ట్రీ పరీక్షలు ఇది పాపిల్లరీ థైరాయిడ్ కార్సినోమా అని నిర్ధారించాయి. పీఈటీసీటీ స్కాన్‌లో శరీరంలోని ఇతర భాగాలకు వ్యాప్తి లేనందున, శస్త్రచికిత్సే ఉత్తమ చికిత్స అని తేల్చారు. ఆంకాలజీ, పాథాలజీ, రేడియాలజీ, సర్జరీ నిపుణులు బృందం మణిపాల్ ట్యూమర్ బోర్డు సమీక్ష అనంతరం, శస్త్రచికిత్స జాగ్రత్తగా ప్రణాళికాబద్ధంగా నిర్వహించింది. ట్యూమర్ శ్వాసనాళంలోకి విస్తరించినప్పటికీ, శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తయ్యింది. హిస్టోపాథాలజీ రిపోర్ట్ ప్రకారం ఇది అధునాతన దశలోని పాపిల్లరీ థైరాయిడ్ కార్సినోమాఅని నిర్ధారించబడింది. మణిపాల్ హాస్పిటల్స్ కన్సల్టెంట్ సర్జికల్ ఆంకాలజీ డాక్టర్ వి. ధర్మేంద్ర కుమార్ మాట్లాడుతూ, ఇది తాము చేసిన అత్యంత క్లిష్టమైన థైరాయిడ్ క్యాన్సర్ శస్త్రచికిత్సల్లో ఒకటి. పాపిల్లరీ థైరాయిడ్ కార్సినోమాలో ట్రాకియల్ ఇన్‌వాల్‌మెంట్ చాలా అరుదు. శస్త్రచికిత్స నైపుణ్యంతో పాటు బహుళ విభాగాల సమన్వయం కలగలిసి పూర్తి ట్యూమర్ తొలగింపునకు, దీర్ఘకాలిక జీవనావకాశాలకు దోహదపడ్డాయి. రోగి వేగవంతంగా కోలుకోవడంలో, మా సమగ్ర క్యాన్సర్ సేవల నైపుణ్యాన్ని చూపిస్తుంది" అని అన్నారు. శస్త్రచికిత్స అనంతరం రోగి త్వరగా కోలుకున్నారు. ఆపై మిగిలి ఉండే సూక్ష్మ కణాలను నాశనం చేయడానికి అధిక మోతాదు రేడియోధార్మిక అయోడిన్ (I131) చికిత్స అందించారు. ఈ సందర్భంగా మణిపాల్ హాస్పిటల్ డైరెక్టర్ రామాంజనేయ రెడ్డి మాట్లాడుతూ, అత్యంత అరుదైన, అధునాతన స్థాయి క్యాన్సర్ కేసులను కూడా సుదీర్ఘ ప్రణాళిక, కచ్చితత్వంతో చికిత్స చేయగల సామర్థ్యం తమకు ఉందని ఈ విజయం మరోసారి నిరూపించిందన్నారు.



# కూష్మాండ అలంకారంలో దుర్గమ్మ

**శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో దసరా నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండువగా నిర్వహిస్తున్నారు. గురువారం ఆలయానికి అనుబంధంగా ఉన్న కనకాచలంపై వెలసిన దుర్గమ్మ ఆలయంలో మూలవిరాట్టుకు 'కూష్మాండదేవి అలంకారం' ఆకట్టుకుంది. దసరా ఉత్సవాలను అమ్మవారి ఆలయంతో పాటు ఆలయంలో వెలసిన బెజవాడ కనకదుర్గమ్మ ఆలయం వద్ద పూజలు, అలంకారాలు నిర్వహించారు. కాగా దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి ప్రతి రోజూ బంగారు చీరతో అలంకారం నిర్వహించారు. ఇక ముత్యాలమ్మ ఆలయంలో వెలసిన మూలవిరాట్టుకు, ఏడుగంగమ్మల ఆలయంలో అమ్మవారికి 'కుష్మాండ అలంకారం' నిర్వహించారు. ఈ ఆలయాలకు మహిళా భక్తులు తండోపతండాలుగా హాజరై పూజలు నిర్వహించారు. గురువారం ఆలయానికి విశేష సంఖ్యలో మహిళా భక్తులు హాజరౌతారని భావించిన శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు ఆలయాధికారులతో సమీక్షించారు. చిన్న ఆలయాల పర్యవేక్షకులు లక్ష్మయ్య, ఈశ్వరయ్యలకు సూచనలు చేస్తూ వచ్చిన భక్తుల మనోభావాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలని అలాగే ప్రసాదాలు పుష్కలంగా ఏర్పాటు చేయాలని సూచించారు.

**భవాని మాతలతో ఆలయాలు కళ కళ:**

శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో ఈ ఏడాది భవాని మాల ధరించిన మహిళలు, పురుషుల సంఖ్య గణనీయంగా పెరిగింది. మాలధరించిన వారు వేకువ జామున స్నానమాచరించి పట్టణ నడిబొడ్డులోని కనకాచలంపై వెలసిన కనక దుర్గమ్మ, ముత్యాలమ్మ గుడివీధిలోని ముత్యాలమ్మ, ఏడుగంగమ్మల ఆలయంలో దర్శనానికి వస్తున్నారు. ఆలయాలు కళకళ లాడుతున్నాయి.

# నారా బ్రాహ్మణి రాహు, కేతు పూజలు

**శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో గురువారం నారాబ్రాహ్మణి మహిమాన్విత రాహుకేతు దోష నివారణ పూజలు జరిపించుకున్నారు. రాష్ట్ర ఐటి శాఖ నారా లోకేష్ సతీమణి నారా బ్రాహ్మణి కుమారుడు వేవాన్ష్‌లు స్వామి అమ్మవార్ల దర్శనానికి వచ్చారు. వారికి ఆలయ దక్షిణ గోపురం వద్ద డిప్యూటీ ఈవో ఎన్ఆర్ కృష్ణారెడ్డి, ఏఈవో మోహన్ సారథ్యంలో వేదపండితులతో స్వాగతం పలికారు. ఆలయంలోని సహస్రలింగేశ్వరుని ఆలయం వద్ద రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించారు. తరువాత వారికి స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా బ్రాహ్మణి శ్రీకాళహస్తిలోని శిల్పకళను చేసి ఆశ్చర్యం వ్యక్తం చేసారు. ఇక క్షేత్ర ప్రాశస్త్యం గురించి పూజారులు, వేదపండితులను అడిగి తెలుసుకున్నారు. దక్షిణామూర్తి ఆలయం వద్ద ఆమెకు వేదపండితులచే ప్రత్యేకాశీర్వచనాలు అందించారు. తరువాత ఆలయ డిప్యూటీ ఈవో ఎన్ఆర్ కృష్ణారెడ్డి స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి సతీమణి బొజ్జల రిషితా రెడ్డిచే స్వామి అమ్మవార్ల చిత్రపటాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో విద్యాసాగర్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్ సుదర్శనం నాయుడు, ఏపీఆర్‌వో రవి, హరియాదవ్, వేదపండితులు కరుణాకర్ గురుకుల్, అర్ధగిరి ప్రభాకర్‌శర్మ, శ్రీనివాస గురుకుల్, అవినాష్‌లు తదితరులు పాల్గొన్నారు.



నారా బ్రాహ్మణికి స్వామి వారి చిత్రపటం అందిస్తున్న దృశ్యం

# జీవనశైలి వ్యాధుల చికిత్సకు రూం నంబరు 222

**విజయవాడ, సెప్టెంబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి:** భోధనాస్పత్రుల్లో వైద్యసేవల కోసం వెళ్ళేవారు ఓపీ(అవుట్ పేషెంట్) గది నంబర్ల ఆధారంగానే ఆయా విభాగాలకు చేరుకోవాల్సి ఉంటుంది. దీని కోసం ఒక్కో ఆస్పత్రిలో ఒక్కో ఓపీ గది కేటాయిస్తుంటారు. అయితే జీవనశైలి సంబంధిత వ్యాధుల చికిత్సకు వెళ్ళే వారి కోసం మాత్రం రాష్ట్రవ్యాప్తంగా '222' అనే ప్రత్యేక ఓపీ నెంబరుతో సేవలు అందిస్తున్నారు. రాష్ట్రంలోని ఉమ్మడి జిల్లాల్లో ఉన్న భోధనాస్పత్రులన్నింటా ఈ సంఖ్యతోనే ప్రివెంటివ్ అంకాలజీ యూనిట్లను నిర్వహిస్తున్నారు. అసంక్రమిత వ్యాధి భాధితులకు ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు, అస్పత్రులకు వచ్చేవారు గందరగోళానికి గురికాకుండా ఇలా చేస్తున్నారు. ప్రతి సోమ, బుధవారాల్లో ఊబకాయం, పోషకాహార లోపం, బీపీ, మధుమేహం తదితర జీవనశైలి సంబంధిత వ్యాధులకు చికిత్సలు అందిస్తారు. వాటి బారిన పడకుండా వివిధ రకాల థెరపీలపై అవగాహన కల్పిస్తారు. ప్రతి మంగళ, గురువారాల్లో నోటి గర్భాశయ ముఖద్వార, రొమ్ము క్యాన్సర్ బాధితులకు వైద్యసేవలు అందిస్తున్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న ఎన్‌సీడీ సర్వేలో గుర్తించిన క్యాన్సర్ అనుమానితులను నేరుగా ఇక్కడికి పంపించి నిపుణులతో పరీక్షిస్తున్నారు. ఈ యూనిట్‌లో సేవల కోసం భోధనాస్పత్రిలో ఓపీ చీటీ రాయించుకోనవసరం లేదు. ఎన్‌సీడీ సర్వేలో గుర్తించిన వారికి పీహెచ్‌సీ వైద్యులు ఓ పింక్ రిఫరల్ స్లిప్ ఇస్తారు. దానిని పట్టుకంఒని నేరుగా వచ్చేస్తే వైద్యులు చికిత్స అందిస్తారు.



విలేకరులతో మాట్లాడుతున్న చిత్తూరు ప్రీతం, వేలూరు నర్వీ ఆస్పత్రుల వైద్యులు

# చిత్తూరులో వేలూరు నర్వి ఆస్పత్రి వైద్య సేవలు

**చిత్తూరుహెల్త్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:** తమిళనాడు వేలూరులో ప్రసిద్ధి చెందిన నర్వి ఆస్పత్రి వైద్య సేవలు ఇకపై చిత్తూరులో అందుబాటులోకి రానున్నాయని ప్రీతం ఆస్పత్రి నిర్వాహకులు డాక్టర్ రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. చిత్తూరు ప్రీతం ఆస్పత్రిలో గురువారం వేలూరు నర్వి ఆస్పత్రి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో గుండె రోగులు, గుండె సంబంధిత వ్యాధులు వున్న వారికి వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రీతం ఆస్పత్రి నిర్వాహకులు డాక్టర్ రాజేంద్రప్రసాద్, నర్వీ హాస్పిటల్ కార్డియాక్ సర్జన్లు డాక్టర్ వినాయక్ శుక్లా, డాక్టర్ రేజార్జ్, నరంబిల్ సర్జన్ డాక్టర్ డాక్టర్ లోకేష్, విలేకరులతో మాట్లాడుతూ చిత్తూరు పరిసర ప్రాంతాల నుండి తమిళనాడు వేలూరులోని నర్వి ఆస్పత్రికి అత్యధిక రోగులు చికిత్స కోసం వస్తుంటారని, వారి సౌలభ్యం కోసం ప్రీతం ఆస్పత్రిలో నర్వి ఆస్పత్రి వైద్య సేవలు అందుబాటులోకి తీసుకువస్తున్నామన్నారు. ప్రతి నెలలో రెండు రోజులు నర్వి ఆస్పత్రి వైద్యులు ప్రీతం ఆస్పత్రిలో ఓపిలు నిర్వహించి రోగులకు పరీక్షలు నిర్వహించి మందులు అందజేస్తారన్నారు. ఆపరేషన్లు వేలూరు నర్వి ఆస్పత్రికి తీసుకెళ్ళి ఆపరేషన్లు చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో నర్వి ఆస్పత్రి చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ శరవణన్ రామన్, ప్రీతమ్ ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సరమట్టపల్లెలో హెరిటేజ్ చిల్లింగ్ సెంటర్

**గంగవరం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సతీమణి హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్ వైస్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ నారా భువనేశ్వరి గురువారం చిత్తూరు జిల్లా గంగవరం మండలం సరమట్టపల్లెలో హెరిటేజ్ ఫుడ్స్ చిల్లింగ్ సెంటర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం హెరిటేజ్ సంస్థ ద్వారా రోజుకు 18 లీటర్ల పాలను దేశంలోని 9 రాష్ట్రాల్లో 9వేల గ్రామాల నుండి 3లక్షల మంది రైతుల ద్వారా సేకరిస్తున్నామని తెలిపారు. చిత్తూరు జిల్లాలోనే రోజుకు 2 లక్షల లీటర్ల పాలు సేకరిస్తున్నామని వివరించారు. పలమనేరు, పరిసర ప్రాంతాల రైతుల సంక్షేమం కోసం ఈ చిల్లింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని, ఇది మొదట 10 వేల లీటర్ల సామర్థ్యంలో ప్రారంభమై త్వరలో 20 వేల లీటర్లకు పెరుగుతుందన్నారు. మహిళా సాధికారతపై ప్రత్యేక దృష్టితో ఈ సెంటర్‌లో 100 శాతం మహిళలే పనిచేస్తారని ప్రారంభ దశలో 26 గ్రామాలకు సేవలు అందించి త్వరలో 60 గ్రామాలకు విస్తరించనున్నట్లు తెలిపారు. గత 33 ఏళ్ళుగా హెరిటేజ్ సంస్థ ద్వారా సమయానికి పాల బిల్లులు చెల్లిస్తున్నామని, ఒక్క చిత్తూరు జిల్లాలోనే ఏడాదికి రూ.300 కోట్లకు పైగా పాల బిల్లులు అందజేస్తున్నట్లు వివరించారు. రైతు సంక్షేమం కోసం కంపెనీ ఉచిత జిపిఎ బీమా, పశుబీమా సేవలు, ఉచిత వైద్యశిబిరాలు, పశుదాణా సరఫరా, రుణ సహాయం వంటి పథకాలు అమలు చేస్తున్నామన్నారు. ఇప్పటి వరకు 27 కుటుంబాలకు బీమా క్లైమ్ రూపంలో రూ.32.11 లక్షల సహాయం అందించామన్నారు. హెరిటేజ్ పాలసేకరణ శాఖ అధిపతి రామ్మోహన్‌రావు, జోనల్ హెడ్ గోపాల క్రిష్ణన్, రైతు సంక్షేమ అధికారి భానోత్ శ్రీను, రీజనల్ హెడ్ సర్వోత్తమరెడ్డి ఆపరేషన్ హెడ్ హరిబాబు, ఏరియా మేనేజర్ ఆదినారాయణ, లక్ష్మీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



చిత్తూరు జిల్లా హెరిటేజ్ చిల్లింగ్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న నారా భువనేశ్వరి

# పర్యాటక ప్రాజెక్టులకు ప్రోత్సాహకాలు

**- కొత్త పర్యాటక విధానం అమలుకు మార్గదర్శకాలు**

**విజయవాడ, సెప్టెంబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ రాష్ట్ర పర్యాటక విధానం 2024-29 అమలుకు సంబంధించిన మార్గదర్శకాలను ప్రభుత్వం జారీ చేసింది. ఈ మార్గదర్శకాలను అనుసరించి పర్యాటక ప్రాజెక్టలను మొత్తం ఆరు క్యాటగిరీలుగా ప్రభుత్వం విభజించింది. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా, భారీ, మెగా, ఆల్ట్రా మెగా ప్రాజెక్టులుగా పేర్కొంది. రూ.కోటి నుంచి రూ.500 కోట్లకు పైగా పెట్టుబడులను దృష్టిలో పెట్టుకొని ఈ వర్గీకరణం చేసింది. ఇప్పటికే ఉన్న పర్యాటక ప్రాజెక్ట్‌ల్లో కనీసం 25శాతం స్థిర పెట్టుబడి, 20శాతం సామర్థ్యం పెంపు జరిగితే అలాంటి వాటిని విస్తరణ ప్రాజెక్టులుగా గుర్తించి ప్రోత్సాహకాలు అందిస్తారు. ఇప్పటికే ఉన్న ప్రాజెక్ట్‌లో కనీసం 25శాతం కొత్త స్థిర పెట్టుబడి, 20శాతం సామర్థ్యం పెంపు జరిగితే అలాంటి వాటిని విస్తరణ ప్రాజెక్టులుగా గుర్తించి ప్రోత్సాహకాలు అందిస్తారు. పెంపు జరిగితే వైవిధ్యమైన ప్రాజెక్టుగా పరిగణిస్తారు. ఈ ఉద్యోగాలు తప్పనిసరిగా ఏపీలోనే ఉండాలి. ఈ నెల 27న ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా సీఎం చంద్రబాబు చేతుల మీదుగా మార్గదర్శకాల వివరాలతో పుస్తకాలు ఆవిష్కరించనున్నారు. పర్యాటక రంగంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు ఆకర్షించేందుకు కూటమి ప్రభుత్వం గత 15 నెలల్లో అనేక కీలక నిర్ణయాలు తీసుకుంది. పర్యాటక విధానాన్ని ప్రకటించడంతో పాటు పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పించింది. పన్నులు, విద్యుత్తు రిజిస్ట్రేషన్లపై స్టాంపు డ్యూటీ తదితర అంశాల్లో పెద్ద ఎత్తున రాయితీలు ప్రకటించింది. పర్యాటక రంగంలో పెట్టుబడులు పెట్టే వారు రాయితీలు ఎలా వినియోగించుకోవాలి. ఇందుకోసం జత చేయాల్సిన పత్రాలు, ఇతర ప్రభుత్వ శాఖల నుంచి అనుమతులు పొందేందుకు అనుసరించాల్సిన విధానం తదితర వివరాలను మార్గదర్శకాల్లో పర్యాటక శాఖ పేర్కొంది.



# బతుకమ్మకుంట పునరుద్ధరణ శభాష్

## మంత్రి కొండా సురేఖతో హైడ్రా కమిషనర్ రంగనాథ్ భేటీ

**హైదరాబాద్, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:** రాష్ట్ర మంత్రి కొండా సురేఖతో గురు వారం సచివాయలంలోని అటవీ శాఖ మంత్రి ఛాంబర్‌లో హైడ్రా కమిషనర్ రంగనాథ్ భేటీ అయ్యారు. బతుకమ్మ కుంట పునరుద్ధరణ విషయంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను మంత్రి సురేఖ అభినందించారు. బతుకమ్మకుంట పునరుద్ధరణకు శభాష్ అంటూ కితాబు ఇచ్చారు. అయితే, తన పరిధిలో ఉన్న ఎండోమెంటు శాఖలోని భూముల పరిరక్షణకు హైడ్రా సాయం అవసరమని మంత్రి గుర్తు చేయగా... సీఎం అనుమతితో చర్యలు తీసుకుంటామని రంగనాథ్, మంత్రి సురేఖకు వివరణ ఇచ్చారు. దేవాదాయ శాఖ భూములు ఆక్రమణలకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వాటిని పరిక్షించేందుకు ఇప్పటికే డీజీపీఎస్ సర్వే చేపడుతున్నట్టు చెప్పారు. అందు కోసం ప్రభుత్వ పరంగా... శాఖ పరంగా కావాల్సిన సాంకేతిక అంశాలపై దృష్టి సారిస్తామని చెప్పారు. హైడ్రా వచ్చాక చేపట్టిన పనుల వివరాలను రంగనాథ్... మంత్రికి సమగ్రంగా వివరించారు. అయితే, మంచి పనులు చేసే సందర్భంగా కొన్ని ఇబ్బందులు ఎదరవుతాయని... కానీ, సామూహిక ప్రయోజనంలో భాగంగా చేశారని మంత్రి సురేఖ కొనియాడారు. హైడ్రా చేస్తున్న పనులు రానున్న కాలంలో అందరికీ తెలుస్తాయని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ వరంగల్ నాలాల ఆక్రమణలను కూడా రంగనాథ్‌తో చర్చించారు. వాటిని పరిష్కరించేందుకు తమకు సహకరించాలని అన్నారు. అందుకు ఆయన సుముఖత తెలిపారు. కాగా, బతుకమ్మ కుంట వేడుకలకు మంత్రి సురేఖను, రంగనాథ్ ఆహ్వానించారు.

# పునరుద్ధరించబడిన బతుకమ్మకుంటకు నేడు సిఎం రేవంత్ ప్రారంభం

## మాజీ పిసిసి అధ్యక్షుడు విహెచ్

**హైదరాబాద్, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:** కెసిఆర్ అనుచరుడి కబ్జానుంచి విముక్తిచేసి పునరుద్ధరించబడిన బతుకమ్మకుంటను శుక్రవారం సిఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించను న్నారని మాజీ పిసిసి ప్రసిడెంట్ మాజీ ఎంపి వి. హనుమంతరావు తెలిపారు. గాంధీ భవన్‌మాజీ ఎంపీ హనుమంత రావు మాట్లాడుతూ బతుకమ్మ కుంటను కాపాడిని ఘనత సిఎం రేవంత్ రెడ్డికి, హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు దక్కుతుందని అన్నారు. రాజీవ్ గాంధీని ప్రధానిని చేయాలని ఆరోజు నేను కోరాను. ఇప్పుడు రాహుల్ గాంధీ కూడా ప్రధాని కావాలని కోరుకుంటున్నా, రాహుల్ గాంధీ ప్రధాని అయితేనే దేశ ప్రజలకు న్యాయం జరుగుతది అని ఆయన అన్నారు.

బతుకమ్మ కుంటను కాపాడాలని కెసిఆర్‌ను కలిసిన కానీ ఆయన అనుచరుడే కబ్జా చేశాడు కాబట్టిసప్పుడు చేయలేదని ఆరోపించారు. బతుకమ్మ కుంటను కాపాడడానికి పోరాటం చేసి సీఎం రేవంత్ రెడ్డి బతుకమ్మకుంటను కాపాడి పునరుద్ధరణ చేశాడు. శుక్రవారం బతుకమ్మకుంటను సిఎం రేవంత్‌రెడ్డి ప్రారంభోత్స వానికి మహిళలు పెద్దఎత్తున బతుకమ్మలతో వచ్చి నీరాజనాలు పట్టాలని కోరారు.

# పాలిథిలిన్ పైపులు, ఉత్పత్తుల పరిశ్రమపై బిఐఎస్ దాడులు

## ధ్రువీకరణ లేని రూ.3 లక్షల విలువైన ఉత్పత్తుల జప్తు : డైరెక్టర్ పివి.శ్రీకాంత్

**హైదరాబాద్, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:** బిఐఎస్ ధ్రువీకరించిన ఐఎస్ఐ మార్కు లేని ఉత్పత్తులను చేశారన్న సమాచారంతో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్) హైదరాబాద్ శాఖ అధికారులు రాంపల్లి, మేడ్చల్ మల్కా జిగిరి పరిశ్రమపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో బీఐఎస్ ధ్రువీకరణ పొందని పాలిథిలిన్ పైపులు గుర్తించి సీజ్ చేసినట్లు బిఐఎస్ డైరక్టర్ పివి.శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. హైదరా బాద్ శాఖాధిపతి పీవీ శ్రీకాంత్ ఆదేశాలతో బీఐఎస్ హైదరాబాద్ శాఖ డైరెక్టర్ సుజాత తమ్మడి, డిప్యూటీ డైరెక్టర్ కెవిన్, సీనియర్ సెక్రటేరియట్ అసిస్టెంట్ యమ్. శివాజీ, వి సురేందర్, అటెండర్ ఈ తనిఖీల్లో పాల్గొన్నారు. రాంపల్లి, మేడ్చల్ మల్కాజిగిరి లో ఉన్న ఓ పరిశ్రమలో బుధవారం బీఐఎస్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా దాదాపు రూ.3 లక్షల పైగా విలువైన 2485 మీటర్ల ఉత్పత్తులకు బీఐఎస్ ధ్రువీకరణ లేదని గుర్తించినట్లు తెలిపారు.



ఐఎస్ఐ మార్క్ లేని, నకిలీ ఐఎస్ఐ ముద్ర ఉన్న ఉత్పత్తులను జప్తు చేసినట్లు వెల్లడించారు. వీటిలో 32 ఎంఎం, 40 ఎంఎం, 75ఎంఎం పైపులు తదితర వస్తువులను జప్తు చేసి కేసు నమోదు చేయనున్నట్లు వెల్లడించారు. బీఐఎస్ అనుమతి పొందకుండా వస్తు వులు తయారు చేసినా, విక్రయించినా, నిల్వ చేసినా కఠిన చర్యలు తప్పవని బీఐఎస్ హైదరాబాద్ శాఖాధిపతి పీవీ శ్రీకాంత్ వెల్లడించారు. భారతీయ ప్రమాణాలపై ప్రతీ ఒక్క వినియోగ దారుడూ అవగాహన కలిగి ఉండాలని, బీఐఎస్ కేర్ యాప్ ద్వారా వస్తువుల నాణ్యతా ప్రమా ణాలను గుర్తించాలని, ఉల్లంఘనలను గుర్తిస్తే అదే యాప్ ద్వారా ఫిర్యాదు చేయాలని కోరారు.

# పోతిరెడ్డిపల్లిలో వ్యక్తి మృతి, తీవ్ర ఉద్రిక్తత

## భూమి రిజిస్ట్రేషన్ కోసం పెద్దఎత్తున ఆందోళన

### పది రోజుల్లో పరిష్కరిస్తామనడంతో సద్దుమణిగిన గొడవ

**చేర్యాల, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:** అప్పు కింద భూమిని రిజిస్ట్రేషన్ చేసుకుని తిరిగి తన పేరిట చేయకపోవడంతో మనస్తాపానికి గురై గుండె పోటుతో వ్యక్తి మృతి చెందాడని అతడి కుటుంబ సభ్యులు, బంధువులు గ్రామస్థులతో కలిసి రిజిస్ట్రేషన్ చేసుకున్న వ్యక్తి ఇంట్లో మృతదేహాన్ని ఉంచి ఆందోళన చేయడంతో పోతిరెడ్డిపల్లిలో ఉద్రిక్త వాతవరణం నెలకొంది. కుటుంబసభ్యులు, గ్రామస్థుల వివరాల ప్రకారం.. మండలంలోని పోతిరెడ్డిపల్లికి చెందిన పోలోజు చంద్రం (43)



ఆందోళన చేస్తున్న మృతుడి బంధువులు, గ్రామస్థులు

అదే గ్రామానికి చెందిన కత్తుల భాస్కర్‌రెడ్డి దగ్గర నాలుగేళ్ల క్రితం రూ.3 లక్షలు అప్పుగా తీసుకుని, దాని కింద పడమటి కేశ్వాపూర్ శివారులోని ఎకరం భూమిని రిజిస్ట్రేషన్ చేశాడు. అయితే మూడేళ్ల తర్వాత భాస్కర్‌రెడ్డి అప్పు గురించి అడగడంతో రూ.3లక్షలతో పాటు కొంతమిత్తిని కలిపి ఇస్తానని తీర్మా నించినట్లు తెలిపారు.

అయితే చంద్రం అందుకోసం మరికొంత సమయం కావలనడంతో భాస్కర్‌రెడ్డి నిరాకరించాడు. దాంతో మనస్తాపానికి గురైన చంద్రంను గాంధీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం గుండెపోటుతో మృతిచెందడంతో పోస్టుమార్టం నిర్వహించి గురువారం కుటుంబసభ్యులకు అప్పగించారు. భాస్కర్‌రెడ్డి వేధింపులే చంద్రం మృతికి కారణమని మృతదేహాన్ని భాస్కర్ రెడ్డి ఇంటి ముందు ఉంచగా విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనస్థలానికి చేరుకుని కుటుంబ సభ్యులను, గ్రామ స్థులను సముదాయించి పదిరోజుల తరువాత మాటా డుకుని మృతుడి కుటుంబానికి తిరిగి భూమిని రిజిస్ట్రేషన్ చేయాలని ఒప్పందం కుదర్చడంతో గొడవ సద్దుమణిగింది.

# సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా మళ్లీ డి.రాజా

## సెంట్రల్ కంట్రోల్ కమిషన్ చైర్మన్‌గా నారాయణ

## కమిటీ సభ్యులలో ఎపి నుంచి పి.దుర్గాభవాని

**హైదరాబాద్, ప్రభాతవార్త, సెప్టెంబరు 25:** భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) జాతీయ ప్రధాన కార్యదర్శిగా డి రాజా తిరిగి ఎన్నికయ్యారు. చండిగడ్‌లో జరిగిన పార్టీ 25వ జాతీయ మహాసభల్లో రాజాను మరోసారి జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నారు. జాతీయ మహాసభలు ఈ నెల 21 నుంచి 25 వరకు చండిగడ్‌లో జరిగాయి. మహాసభల్లో 11 మంది జాతీయ కార్యదర్శులు, 31 మంది ఎగ్జిక్యూటీవ్ కమిటీని ఎన్నుకున్నారు. సెంట్రల్ కంట్రోల్ కమిషన్ చైర్మన్‌గా డాక్టర్ కె నారాయణను ఎన్నుకున్నారు. జాతీయ కార్యదర్శిగా పల్లా వెంకట్‌డ్డిని ఎన్నుకోగా.. తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావును జాతీయ కార్యవర్గంలోకి తీసుకున్నారు. సిపిఐ జాతీయ సమితిలో తెలంగాణ రాష్ట్రానికి సముచిత స్థానం లభించింది. సిపిఐ జాతీయ కార్యదర్శిగా పల్లా వెంకట్ రెడ్డి తొలిసారిగా ఎన్నికయ్యారు. ఇప్పటి వరకు జాతీయ కార్యదర్శివర్గంలో తెలంగాణ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మాజీ ఎంపి సయ్యద్ అజీజ్ పాషా తప్పుకున్నారు. నల్లగొండ జిల్లాకు చెందిన పల్లా వెంకట్ రెడ్డి ఎఐఎస్ఎఫ్ నుంచి తన ప్రస్థానాన్ని ప్రారంభించి జాతీయ కార్యదర్శిగా ఎదిగారు. ఆయన సిపిఐ ఉమ్మడి నల్లగొండ జిల్లాకు ప్రాతినిధ్యం వహించారు.

ఆయన గతంలో మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడిగా, 2004లో మునుగోడు నియోజకవర్గం నుంచి శాసనసభ సభ్యులుగా ఎన్నికయ్యారు. అలాగే సిపిఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా కూడా వ్యవహరించారు. సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు,తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ జాతీయ కార్యవర్గంలోకి ఎన్నికయ్యారు. అలాగే కంట్రోల్ కమిషన్ సభ్యులుగా తెలంగాణ రాష్ట్రం నుంచి ఎం.డి.యూసుఫ్ ఎన్నికయ్యారు. కంట్రోల్ కమిషన్ సభ్యులుగా ఆయన జాతీయ సమితికి శాశ్వతాహ్వానితులుగా ఉంటారు. రాష్ట్రం నుంచి సిపిఐ జాతీయ సమితికి పది మంది సభ్యులు ఎన్నికయ్యారు. కూనంనేని సాంబశివరావు,పశ్య పద్మ,పల్లా వెంకట్ రెడ్డి, తక్కెళ్ళపల్లి శ్రీనివాసరావు, ఇ.టి.నర్సింహా, బాగం హేమంతరావు, కలవేన శంకర్, ఎం.బాలనర్సింహా, ఎస్.కె.సాబీర్ పాషా ఉన్నారు. క్యాండిడేట్ సభ్యుడుగా పాల్మాకుల జంగయ్య ఎన్నికయ్యారు. వారిలో ఎస్.కె.సాబీర్ పాషా, పాల్మాకుల జంగయ్య తొలిసారిగా ఎన్నికయ్యారు.

# గాంధీ శిల్పబజార్‌ను సందర్శించిన సి ఆర్ మీడియా అకాడమీ చైర్మన్: ఆలపాటి సురేష్ కుమార్

**విజయవాడ, సెప్టెంబర్ 25. ప్రభాతవార్తప్రతినిధి:** చేతివృత్తుల,చేనేత కళాకారుల ఉత్పత్తులను ప్రజలకు చేరువ చేయడంలో చేతివృత్తుల అభివృద్ధి కమీషన్, అపిటికో సంస్థలు చేస్తోన్న కృషిని సి.ఆర్.మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ ప్రశంసించారు. స్థానిక మెరిస్టెల్లా కాలేజి ఇండోర్ స్టేడియంలో నిర్వహిస్తోన్న "గాంధీ శిల్ప బజార్" ను ఆయన గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా వివిధ రాష్ట్రాల వృత్తి కళా కారులు, చేనేత కళాకారుల ఉత్పత్తులను ఆయన ఆసక్తిగా తిలకించారు. ఆయా ఉత్ప త్తుల తయారీలో వారి వారి అనుభవాలను,సాధక



ఆలపాటి సురేష్ కుమార్‌ను సత్కరిస్తున్న చేతివృత్తుల అభివృద్ధి కమీషన్, అపిటికో సంస్థల ప్రతినిధులు

బాధకాలను అడిగి తెలుసుకున్నారు. ఆయా వృత్తి కళాకారులకు శ్రమకు తగిన ప్రతిఫలం అందుతుందో లేదో అడిగి తెలుసుకున్నారు. పశ్చిమ బెంగాల్ కు చెందిన బాటిక్‌పెయింటింగ్ వస్త్ర ఉత్పత్తులను చైర్మన్ పరిశీలించారు. అనంతరం తూరుగోదావరి జిల్లా ఉప్పాడ కు చెందిన "జాంధిని" చేనేత వస్త్రాల ప్రత్యేకతలను ఆయన అడిగితెలుసుకున్నారు. చీర రెండువైపులా ఒకే విధంగా దారపు పోగులు కనపడకుండా నాణ్యత కలిగి ఉండడం ఆ వస్త్రాల ప్రత్యేకతగా ఉత్పత్తిదారులు చైర్మన్ కు వివరించారు. ఇటీవల ఢిల్లీలో యేర్పాటు చేసిన ప్రదర్శనలో ఇటువంటి చీరలు రెండు రాష్ట్రపతి కొనుగోలుచేశారని వారు తెలిపారు. అదేవిధంగా మన్యం జిల్లాకు చెందిన ఖిసవరఖి గిరిజనుల చేతివృత్తుల కళాకారులు నైపుణ్యంతో తయారు చేసిన వస్త్రాలను, పెయింటింగ్ లను ఆయన తిలకించారు. తెలంగాణా కు చెందిన ఖిలేసుఖి కళాకారుల ఉత్పతులను, హైదరాబాద్ కు చెందిన గాజుల తయారీదారులు ఉత్పత్తులను ఆయన ప్రశంసించారు. ప్రదర్శనలో 86 స్టాళ్లలో వివిధ రాష్ట్రాల చేతి ఉత్పత్తుల కళాకారులు, చేనేత కళాకారులు పాల్గొని, తమ ఉత్పత్తుల అమ్మకాలు కోన సాగిస్తున్నారని, అపిట్కో వైస్ ప్రెసిడెంట్ శ్రీ ఐ.ఎస్. రావు, సీనియర్ కన్సల్టెంటు శ్రీ పి.డి. సుధాకర్ లు చైర్మన్ కు వివరించారు. వృత్తి కళాకారుల ఉత్పత్తులకు సరైన ధరలు అందించేందుకు వీలుగా ఆర్టిసాన్ ప్రొడ్యూసర్ కంపెనీలు ఏర్పాటు చేయడం జరిగిందని వారు వివరించారు. చేతివృత్తుల కళలు ప్రస్తుత తరం తో ఆగి పోయే ప్రమాదం వుందని, దీన్ని నివారించేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నట్టు వారు వివరించారు. చేతి వృత్తుల కళా కారుల కోసం ఏర్పాటుచేసిన క్లస్టర్లను ఒకసారి సందర్శించాలసిందిగా వారు చైర్మన్ కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో సి.ఆర్.మీడియా అకాడమీ మేనేజర్ శ్రీ ఎం.భాస్కర నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కాత్యాయనీదేవిగా దుర్గమ్మ - శ్రీశైలం, అన్నవరం దేవస్థానాల నుండి పట్టువస్త్రాలు

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త** సకల లోకాల రక్షణకు అవతరించిన శ్రీ కాత్యాయని దేవిగా బెజవాడ దుర్గమ్మవారు గురువారం భక్తులను అనుగ్రహించారు. కాత్యాయన మహర్షి తపఃఫలితంగా ఆవిర్భవించిన కాత్యాయనిదేవిగా దుర్గమ్మవారిని సాయంత్రం 5 గంటలవరకు 66,313 మందిదర్శించుకున్నారని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. 18,028 మంది అమ్మవారి అన్నప్రసాదం స్వీకరించారని ఇఓ తెలిపారు. విఐపిల దర్శనాలతో సామాన్య భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్నామన్నారు. గురువారం సాయంత్రానికి రు.29లక్షల ఆదాయం వచ్చిందన్నారు. భక్తులకందుతున్న సౌకర్యాలను కలెక్టర్ లక్ష్మీషా, సబ్‌కలెక్టర్, ఆర్డీవో కావూరి చైతన్య, దేవదాయ శాఖ కమీషనర్, ఇఓ లు పరిశీలిస్తు తగు చర్యలు తీసుకున్నారు. దుర్గమ్మవారికి శ్రీశైలం, అన్నవరం పుణ్యక్షేత్రాల నుండి గురువారం పట్టువస్త్రాలు అందించారు. శ్రీశైలం దేవస్థానం ఇఓ శ్రీనివాస్, అన్నవరం దేవస్థానం ఇఓ సుబ్బారావు తమ బృందాలతో కలిసి పట్టువస్త్రాలను ఆలయానికి తీసుకురాగా ఇఓ వికె శీనా నాయక్ వారికి మంగళవాయిద్యాలు, మేళతాళాలు, వేదమంత్రపఠనాల నడుమ స్వాగతం పలికి శ్రీ దుర్గమ్మవారి సన్నిధికి తోడ్కొనివెళ్ళారు. అక్కడప్రత్యేక పూజలు చేసిన అనంతరం వారికిదుర్గమ్మవారి దర్శనంఏర్పాటు చేసి శ్రీ అమ్మవారి ప్రసాదాలు,శేషవస్త్రం,మెమెంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలుపలికారు. దుర్గమ్మవారిని దర్శించుకునే భక్తులకందిస్తున్న సౌకర్యాలను కలెక్టర్ లక్ష్మీషా, సబ్‌కలెక్టర్ ఇలక్కియ పరిశీలిస్తూ పలు సూచనలందిస్తున్నారు. శ్రీ



దుర్గమ్మకు కుంకుపూజ



ముద్దాడ రవిచంద్రకు దుర్గమ్మవారి జ్ఞాపిక

కాత్యాయనిదేవిగా దర్శనమిచ్చిన బెజవాడ దుర్గమ్మవారిని పలువురు విఐపిలు గురువారం దర్శించుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయ ప్రిన్సిపల్ సెక్రటరీ ముద్దాడ రవిచంద్ర, ఎంపి అప్పలనాయుడు తదితరులు దుర్గమ్మవారిని దర్శించుకున్నారు.

# 5 నుంచి ఎప్‌సెట్ బైపిసి కౌన్సెలింగ్

## 7 నుంచి 9 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్

**హైదరాబాద్, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:** ఇంటర్మీడియట్‌లో బైపీసీ చదివిన విద్యార్థులు ఎప్‌సెట్-2025 ద్వారా బి ఫార్మసీ, పార్మా-డి, బైయో టెక్నా లజీ, బయో మెడికల్ ఇంజనీరింగ్, ఫార్మాసూటికల్ ఇంజనీరింగ్ కోర్సుల్లో చేరడానికి కౌన్సెలింగ్‌ను అక్టోబర్ 5 నుంచి ప్రారంభించనున్నారు. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన గురువారం ప్రకటించారు. విద్యార్థులు ఆన్‌లైన్‌లో తమ వివరాలను తెలుపుతూ స్లాట్ బుక్ చేసుకోవడానికి అక్టోబర్ 5 నుంచి 8 వరకు అవకాశం కల్పించారు.

అక్టోబర్ 7 నుంచి 9 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహిస్తారు. అక్టోబర్ 8 నుంచి 10 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. అక్టోబర్ 13న మొదటి విడత సీట్ల కేటాయింపు చేశారు. సీటు పొందిన విద్యార్థులు అక్టోబర్ 13, 14 తేదిల్లో ట్యూషన్ ఫీజు చెల్లించి సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలని కమిషనర్ ప్రకటనలో పేర్కొన్నారు. ఫైనల్ ఫేజ్ కౌన్సెలింగ్ అక్టోబర్ 16 నుంచి ప్రారంభం కానుంది. అక్టోబర్ 17న సర్టిఫికెట్‌వెరిఫికేషన్ ఉంటుంది. అక్టోబర్ 17, 18 తేదిల్లో వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. అక్టోబర్ 21లోగా ఫైనల్ ఫేజ్ సీట్ల కేటాయింపు చేపట్టనున్నారు. సీటు పొందిన విద్యార్థులు అక్టోబర్ 21, 22 తేదిల్లో ట్యూషన్ ఫీజు చెల్లించి సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. అక్టోబర్ 22, 23 తేదిల్లోగా సీట్లు పొందిన విద్యార్థులు నేరుగా కాలేజీల్లో చేరాలని కమిషనర్ సూచించారు. అక్టోబర్ 24న కాలేజీల్లో చేరిన విద్యార్థుల సంఖ్యను ఆయా కాలేజీలు అప్‌డేట్ చేయాలని సూచించారు. అక్టోబర్ 23న స్పాట్ అడ్మిషన్లకు సంబంధించిన మార్గదర్శకాలను జారీ చేయనున్నట్టు కమిషనర్ శ్రీదేవసేన ప్రకటనలో పేర్కొన్నారు.

# గొప్ప ఊహాజనిత వాక్యం లేకుండా ఆధునిక కవిత్వం రాదు

## రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ డా. ఏనుగు నరసింహారెడ్డి

**హైదరాబాద్ (నాంపల్లి), సెప్టెంబరు 25, ప్రభాతవార్త :** కవిత్వమంటే గొప్ప ఊహాజనితమైన వాక్య మెరుపు లేకుండా ఆధునిత కవిత్వం వచ్చే అవకాశమే లేదని, వచ్చినా ఏమాత్రం నిలవదని తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ సంచాల కుడు, సాహితీవేత్త డా. ఏనుగు నరసింహారెడ్డి అన్నారు. కవిత్వం కలలను పండిస్తుంది.. మనసులోపొంగే భావజాలాన్ని ఉసిగొల్పుతుంది... వేలయేళ్ల చరిత్రలోని మూలాలను పెకిలిస్తుంది.. కలల్లోని అంతరంగాల్ని ఆవిష్కరిస్తుంది. మరు గునపడిన కళలను మెరుగుపరుస్తుంది.. అని అత్యంత ఆశావహ దృక్పథంతో రాస్తూ ఉంటారని తెలిపారు. సృజన భారతి ఆధ్వర్యంలో నాంపల్లిలోని తెలుగు విశ్వవిద్యాలయంలో డా. టి.గౌరీశంకర్ సభాధ్యక్షతన జరిగిన గ్రంథావిష్కరణకు ముఖ్యఅతిథిగా నరసింహారెడ్డి విచ్చేశారు. విశిష్ట అతిథులు డా. ఎం.కె.రాము, రచయిత నార కృష్ణమూర్తి రాపర్తి సురేందర్ కుమార్, డా. శరత్‌జ్యోత్స్నారాణి, తాళ్ల నిరంజన్‌గౌడ్, జాలాది రత్నసుధీర్, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డా. కొమ్మూరి ప్రసాద్ తదితరులతో కలిసి చేజారిన జీవనగమ్యం కవితా సంపుటిని ఆవిష్కరించి ప్రసంగించారు. కృష్ణమూర్తి చేజారిన జీవనగమ్యంలో చైతన్యం నుండి వచ్చిన కవితలు న్నాయని, ముఖ్యంగా టైటిల్ పద్యం 17పేజీల దీర్ఘకవిత అద్భుతమన్నారు. జనాభా లెక్కల్లో నాపేరు తొలగించారు.. నేను బతికుండగానే నాభూమిని ఎవరో అమ్మేశారు... అధికారులనడిగితే నీవు కాగితాల్లో మరణించావన్నారు... సాక్ష్యం చెల్లదాయే, న్యాయం దొరకదాయె, శోకం ఆగదాయె, ఆకలి తీరదాయె, ఆలోకంలో ధర్మమెక్కడో తెలువనే తెల్వదాయె అనే ఇందులోని జనాభా లెక్కలు కవితను వినిపించి ఆహుతులను మైమరపించారు. చివరిగా ఒక ప్రభుత్వ బాధ్యతాయుత అధికారిగా ఉండి కవి కావడం చాలా కష్టమని, అయినా కవిగా నిలదొక్కుకున్న నార కృష్ణమూర్తిని హృదయపూర్వకంగా అభినందిస్తునని అన్నారు.



చేజారిన జీవనగమ్యం గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న నరసింహారెడ్డి, గౌరీశంకర్, కృష్ణమూర్తి, రాము, ప్రసాద్ తదితరులు

# అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులుగా భూభారతి టెక్నికల్ సిబ్బంది

## సర్కారుకు ఉద్యోగ జెఎసి చైర్మన్ లచ్చిరెడ్డి కృతజ్ఞతలు

**హైదరాబాద్, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:** భూభారతి ఫీల్డ్ టెక్నికల్ స్టాఫ్ సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో ప్రభుత్వానికి చాలా సందర్భాల్లో విన్నవించామని, తెలంగాణ ఉద్యోగ జేఏసీ చైర్మెన్ వి. లచ్చిరెడ్డి అన్నారు. తెలంగాణ ప్రభుత్వ టెక్నికల్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులుగా ప్రభుత్వం గుర్తించిందన ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.అంతే కాకుండా వీరికి ప్రతినెల రూ.21,446 వేతనం ఇవ్వనున్నట్లు తెలిపారు.ప్రభుత్వ నిర్ణయం తో రాష్ట్రవ్యాప్తంగా 708 మందికి మేలు జరుగుతుందని,ఎన్నోయేండ్లుగా అపరిష్కృతంగా ఉన్న ఫీల్డ్ టెక్నికల్ స్టాఫ్ సమస్యను దసరా పండుగకు ముందు పరిస్కరించి వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపిన సిఎం రేవంత్ రెడ్డికి, డిప్యూటీ సిఎం బట్టి విక్రమార్క,రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుకి, సీసీఎల్ఏ కమిషనర్‌కి, రెవెన్యూ సెక్రటరీకి, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.




న్యాయవాదుల దీక్షలో అభివాదం చేస్తున్న ఆర్.కృష్ణయ్య, వి.హనుమంతరావు, జస్టిస్ చంద్రకుమార్

# న్యాయవాదుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

## ధర్నా చౌక్‌లో అడ్వొకేట్ల న్యాయదీక్ష

**హైదరాబాద్ (ధర్నాచౌక్), సెప్టెంబరు 25, ప్రభాతవార్త:** న్యాయవాదుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. గురువారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో తెలంగాణ జూనియర్ అడ్వకేట్స్ అసోసియేషన్ అధ్యక్షులు జక్కుల వంశీకృష్ణ ఆధ్వర్యంలో న్యాయవాదుల న్యాయ దీక్ష నిర్వహించారు.

ఈ దీక్షకు ఆర్.కృష్ణయ్య, కాంగ్రెస్ సీనియర్‌నేత వి.హను మంత రావు, విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్‌లు మద్దతు తెలిపి ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయవాదులకు రక్షణ చట్టం అమలుచేయాలని, జూనియర్ న్యాయవాదులకు నెలకు 15వేల రూపాయలు స్టైపెండ్ ఇవ్వాలని అన్నారు. న్యాయవాదులు కూడా పేదలను దృష్టిలో పెట్టుకుని, వారికి ఎక్కడైనా అన్యాయం జరిగితే అండగా ఉండి, పేదల పక్షాన పోరాడాలని సూచించారు. అనంతరం వంశీకృష్ణ మాట్లాడుతూ అర్హులైన న్యాయవాదులందరికీ హెల్త్‌కార్డులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రముఖ రచయిత కొంపెల్లి వెంకట్‌గౌడ్ కన్నుమూత

**హైదరాబాద్, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:** ప్రముఖ రచయిత కొంపెల్లి వెంకట్‌గౌడ్ కన్నుమూశారు. గురువారం నల్లకుంట, తిలక్‌నగర్‌లో ఆయన నివాసం ఉంటున్న ఇంట్లో తెల్లవారుజామున గుండెపోటు రావడంతో కుటుంబసభ్యులు, సన్నిహితులు హుటా హుటిన సమీప ఆసుపత్రికి తరలించారు. అనంతరం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఆ తర్వాత ఆయన మృతదేహాన్ని సన్నిహితులు గాంధీ ఆసుపత్రికి అప్పగించారు. 'వొడువని ముచ్చట', 'నీళ్ల ముచ్చట' 'సర్వాయి పాపన్న చరిత్ర' తదితర పుస్తకాలను ఆయన రాశారు. వెంకట్ గౌడ్ మృతిపట్ల మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు హరీష్‌రావు, నిరంజన్‌రెడ్డి, పిసిసి టాడీటాపర్ విభాగం ఉపాధ్యక్షులు నాసగోని రాజయ్యగౌడ్, మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్,



కొంపెల్లి వెంకట్‌గౌడ్

గౌడ సంఘాల నేతలు బాలగోని బాలరాజుగౌడ్, ఐలి వెంకన్న తదితరలు సంతాపం వ్యక్తం చేశారు. బీసీల రాజకీయ చైతన్యం కోసం వెంకట్‌గౌడ్ కృషి చేశారని కేసీఆర్ పేర్కొన్నారు. ఆయన మృతి తెలంగాణ సాహిత్య రంగానికి తీరని లోటు అని హరీశ్‌రావు నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ తత్వం, ఉద్యమ భావజాలాన్ని కలంలో నింపుకొన్న రచయిత వెంకట్‌గౌడ్ అని కొనియాడారు.

ఆట

## ప్రపంచ ఆర్చరీ ఛాంపియన్‌షిప్: హర్విందర్ నిష్క్రమణ



**న్యూఢిల్లీ:** పారాలింపిక్ ఛాంపియన్ హర్విందర్ సింగ్ ప్రపంచ ఆర్చరీ పారా ఛాంపియన్‌షిప్‌ల నుంచి వైదొలిగాడు. దక్షిణ కొరియాలోని గ్వాంగ్జులో గురువారం జరిగిన 2025 ప్రపంచ ఆర్చరీ పారా ఛాంపియన్‌షిప్‌లో అనారోగ్యం కారణంగా పారాలింపిక్ ఛాంపియన్ హర్విందర్ సింగ్ వ్యక్తిగత ఎలిమినేషన్ రౌండ్ నుండి నిష్క్రమించాడు. రెండుసార్లు పారాలింపిక్ పతక విజేత రికర్వ్ ఆర్చర్ తన తొలి వ్యక్తిగత ప్రపంచ పతకాన్ని సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నాడు. కానీ దురదృష్టవశాత్తు, అతను పోటీ నుండి వైదొలగాల్సి వచ్చింది. అలాగే పురుషుల మరియు మహిళల వ్యక్తిగత విభాగాలలో ఆదిల్ మొహమ్మద్ అన్సారీ, శ్రియ జోషి ఇద్దరూ తమ ప్రీక్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లలో ఓడిపోవడంతో డబ్ల్యూ1 విభాగంలో భారత్ మరో ఎదురుదెబ్బను ఎదుర్కొంది. గ్వాంగ్జులో అంతర్జాతీయ అరంగేట్రం చేస్తున్న శ్రియ, ఛ్చియాకు చెందిన రెండవ సీడ్ సరికా ముసిలోవా చేతిలో ఓడిపోగా, ఆదిల్ చైనాకు చెందిన టాప్ సీడ్ టియాక్సిన్ జాన్ చేతిలో ఓడిపోయింది. శీతల్ దేవి మరియు రాకేష్ కుమార్‌తో సహా అగ్రశ్రేణి భారత కాంపౌండ్ ఆర్చర్లు, అలాగే మహిళల రికర్వ్‌లో పూజా జత్యన్ కూడా రోజు తర్వాత తమ వ్యక్తిగత ఎలిమినేషన్ రౌండ్లను ప్రారంభిస్తారు.

## ఫుట్‌బాల్ ఆసియా కప్‌లో భారత్ విజయం

### 1-4 తేడాతో మంగోలియా ఓటమి



**న్యూఢిల్లీ:** ఎఎఫ్‌సి ఫుట్‌బాల్ ఆసియా కప్ 2026 క్వాలిఫయర్స్‌లో మంగోలియాను ఓడించి భారత్ తొలి ఫుట్సల్ విజయం సాధించింది. కువైట్‌లో జరుగుతున్న ఫుట్‌బాల్ ఆసియా కప్ 2026 క్వాలిఫయర్స్ భారత్‌కు అగ్ని పరీక్ష లాంటిది. ఆతిథ్య కువైట్ చేతిలో 1-4 తేడాతో ఓడిన తర్వాత, ఆస్ట్రేలియా చేతిలో 1-10 తేడాతో పరాజయం పాలైంది. కానీ నేడు జరిగిన చివరి గ్రూప్ ఎ మ్యాచ్‌లో ఫుట్‌బాల్ టైగర్స్ మంగోలియాను 3-0 తేడాతో ఓడించి పట్టికలను తిప్పికొట్టింది, ఇది భారత్ యొక్క అంతర్జాతీయ ఫుట్‌బాల్ మ్యాచ్‌లో మొట్టమొదటి విజయంగా నమోదైంది. మంగోలియాపై, ఫుట్‌బాల్ టైగర్స్ తన పూర్తి శక్తియుక్తిలను ఉపయోగించి ఆట 17వ నిమిషంలో సియోన్ డిసౌజా గోల్ ఖాతా తెరిచాడు. తదుపరి 33వ నిమిషంలో మరో గోల్ చేశాడు. రెండు నిమిషాల తర్వాత, అన్మోల్ అధికారి మంగోలియన్ గోల్ చేసి మ్యాచ్‌ను ముగించాడు. ఈ మొట్టమొదటి ఫుట్‌బాల్ విజయం అయినప్పటికీ, 14 సంవత్సరాలకు పైగా అంతర్జాతీయ ఫుట్‌బాల్ అనుభవంతో 110వ స్థానంలో ఉన్న మంగోలియన్ జట్టుపై ఈ విజయం భారత్‌కు కీలకంగామారింది.



## జూనియర్ వరల్డ్ కప్‌లో.. భారత్‌కు తొలి రోజు 5 పతకాలు

**న్యూఢిల్లీ:** భారత్ తమ ఐఎస్ఎస్ఎఫ్ జూనియర్ ప్రపంచ కప్ ప్రచారాన్ని ఘనంగా ప్రారంభించింది. తొలి రోజు గురువారం ఐదు పతకాలతో, స్వదేశంలో భారత్ తన ఆధిపత్యాన్ని నొక్కి చెప్పింది. మహిళల 50 మీటర్ల రైఫిల్ ప్రోన్ పోడియంను భారత్ కైవసం చేసుకుంది. పురుషుల విభాగంలో రజత, కాంస్య పతకాలను గెలుచుకుంది. 50 మీటర్ల రైఫిల్ ప్రోన్ ఈవెంట్‌లో మహిళా షూటర్లు మూడు పోడియం స్థానాలను కైవసం చేసుకున్నారు. డాక్టర్ కర్ణి సింగ్ రేంజ్స్‌లో జరిగిన ఈవెంట్ ప్రారంభ రోజున పురుషులు రజతం మరియు కాంస్య పతకాలను జోడించారు. యువ అనుష్క థోకూర్ 621.6 స్కోరుతో మహిళల టైటిల్‌ను గెలుచుకుంది. 18 ఏళ్ల ఈ థోకూర్ 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్లలో జూనియర్ స్వర్ణం సాధించింది. ఆమె తర్వాతి స్థానంలో 18 ఏళ్ల అన్షిక 619.2 పాయింట్లతో రజతం గెలుచుకుంది. 20 ఏళ్ల ఆధ్యా అగర్వాల్ 615.9 పాయింట్లతో కాంస్యం గెలుచుకుంది. ఆతిథ్య జట్టు క్లీన్ స్వీప్ చేసింది. పురుషుల ఈవెంట్ కూడా భారతదేశానికి విజయాన్ని తెచ్చిపెట్టింది, దీపేంద్ర సింగ్ షెకావత్ మరియు రోహిత్ కన్యన్ తమ తొలి అంతర్జాతీయ పతకాలను సాధించారు. ఆసియా ఛాంపియన్‌షిప్‌లో 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్లలో పోటీ పడిన దీపేంద్ర, 10 షాట్‌ల ఆరు సిరీస్‌లలో 617.9 పాయింట్లు సాధించి రెండవ స్థానంలో నిలిచాడు. రోహిత్ 616.3 పాయింట్లతో కాంస్యం సాధించాడు. 11 షూటర్ ఫీల్డ్‌లో 618.9 పాయింట్లు సాధించిన ఇండివిజువల్ న్యూట్రల్ అథ్లెట్ షూటర్ కమిల్ నురియాఖ్మెటోవ్‌కు బంగారు పతకం దక్కింది. ఇతర భారతీయులలో, కజకిస్తాన్ ఆసియా ఛాంపియన్‌షిప్‌లో కాంస్య పతక విజేత నితిన్ వాగ్మారే (615.6) ఐదవ స్థానంలో నిలిచారు, కుషాగ్రా సింగ్ (611.6), కునాల్ శర్మ (590.9) వరుసగా ఎనిమిదవ మరియు పదకొండవ స్థానంలో నిలిచారు.

## ఆసియా కప్: నేడు భారత్, శ్రీలంక ఢీ







### సూపర్ ఫోర్‌లో 6వ మ్యాచ్

**న్యూఢిల్లీ:** ఆసియా కప్ 2025, సూపర్ ఫోర్‌లో భాగంగా ఇండియా శ్రీలంక మధ్య మ్యాచ్ జరగనుంది. ఈ నెల 26వ తేదీ, శుక్రవారం దుబాయ్‌లోని ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో జరుగుతున్న ఆసియా కప్ సూపర్ ఫోర్స్ దశలోని ఆరవ మ్యాచ్‌లో భారత్ లంకేయులతో తలపడనుంది. అయితే టీమిండియా ఇప్పటికే ఫైనల్‌కు చేరుకోగా, శ్రీలంక పోటీ నుండి నిష్క్రమించింది. బంగ్లాదేశ్‌పై 41 పరుగుల తేడాతో సునాయాసంగా విజయం సాధించిన భారత్, సూపర్ ఫోర్స్‌లో రెండు మ్యాచ్‌ల్లో రెండు విజయాలు నమోదు చేసి, అగ్రస్థానంలో తన స్థానాన్ని పదిలం చేసుకుంది. అభిషేక్ శర్మ 37 బంతుల్లో 75 పరుగులు, కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి, అక్షర్ పటేల్ బౌలింగ్ తో జట్టు అజేయంగా నిలిచింది. నాలుగు పాయింట్లు, మంచి నెట్ రన్ రేట్ తో సూర్యకుమార్ యాదవ్ సేన శ్రీలంక మ్యాచ్‌లో తమ కాంబినేషన్లను మెరుగుపరుచుకునే అవకాశంగా ఉంది. భారత్ జట్టులో అభిషేక్ శర్మ ఇప్పటివరకు అత్యుత్తమ బ్యాట్స్‌మన్. అతను ఆడిన ఐదు ఆటలలో, శర్మ 49.60 సగటు మరియు 206.66 స్ట్రైక్ రేట్‌తో 248 పరుగులు చేయగలిగాడు. భారత జట్టు ఫైనల్ పోరుకు వెళ్లే ముందు తదుపరి ఆటలో మరో అద్భుతమైన ఆటతీరును కనబరిచే అవకాశం ఉంది. అలాగే శ్రీలంక మ్యాచ్‌లో భారత స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ జాగ్రత్తగా ఆడాల్సిన బౌలర్ కావచ్చు. ఐదు ఇన్నింగ్స్‌లలో యాదవ్ 8.08 సగటుతో 12 వికెట్లు పడగొట్టి 5.65 ఎకానమీ రేటును కలిగి ఉన్నాడు. రాబోయే మ్యాచ్‌లో కూడా ఈ చైనామన్ ఆటగాడు ఇదే జోరును కొనసాగించనున్నాడు. మరోవైపు శ్రీలంక జట్టు నిరాశతో ఉంది. లంకేయులు ఆడిన బంగ్లాదేశ్, పాకిస్తాన్ రెండింటితోనూ జరిగిన మ్యాచ్‌ల్లో ఓటమిపాలయింది. రెండు మ్యాచ్‌లలో సున్నా పాయింట్లతో, శ్రీలంక అధికారికంగా పోటీ నుండి నిష్క్రమించింది. ఈ నిరుత్సాహంతో ఉన్న లంక టీమిండియాతో ఏ మేరకు విజయం సాధించుతుందనేది అనుమానమే. ఇక పిచ్ గూర్చి చూస్తే దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం ఇటీవల జరుగుతున్న కాంటినెంటల్ పోటీలలో బ్యాట్స్‌మెన్‌కు అనుకూలమైన వేదికగా మారింది. మిడిల్ ఓవర్లలో గోల్ చేయడం సవాలుతో కూడుకున్నప్పటికీ, పవర్‌ప్లే మరియు డెత్ ఓవర్లలో బ్యాట్స్‌మెన్ స్వేచ్ఛగా ఆడటం సులభంగా ఉంటుంది. ఇక్కడ ఛేజింగ్ చేసే జట్లకు పిచ్ మరింత సహాయకారిగా ఉంటుందని భావిస్తున్నారు.

## కొరియా ఓపెన్‌లో ప్రణయ్ నిష్క్రమణ

### అనుపమ, ఆయుష్, కిరణ్ ఓటమి



**న్యూఢిల్లీ:** కొరియా ఓపెన్ 2025లో హెచ్ఎస్ ప్రణయ్ మధ్యలోనే టోర్నీ నుండి నిష్క్రమించడంతో భారత్ ప్రచారం మొదటి రౌండ్‌లోనే ముగిసింది. దక్షిణ కొరియాలో జరిగిన కొరియా ఓపెన్‌లో ప్రణయ్‌తో సహా అందరు షట్లర్లు ముందుకు సాగకపోవడంతో భారత నిరాశపరిచింది. ప్రణయ్ ఆటమధ్యలో వైదొలగగా, మిగిలిన ఆయుష్ శెట్టి, కిరణ్ జార్జ్, అనుపమ ఉపాధ్యాయ వంటి ఇతర భారతీయులు కూడా ప్రారంభంలోనే నిష్క్రమించారు. ఇక పురుషుల సింగిల్స్ ప్రారంభ మ్యాచ్ ప్రారంభమైన 12 నిమిషాలకే, ఇండోనేషియాకు చెందిన చికో ఆరా ద్వి వార్డోయోతో జరిగిన మ్యాచ్‌లో ప్రణయ్ గాయం కారణంగా టోర్నీ నుండి వైదొలగాడు. ప్రణయ్ 8-16తో వెనుకబడిన సమయంలో క్రాస్‌కోర్ట్ స్మాష్ భారత ఆటగాడు ఆఫ్ గార్డ్‌కు క్యాచ్ ఇవ్వడంతో అతను మ్యాచ్‌ను మధ్యలో వదిలివేయాల్సి వచ్చింది. పురుషుల సింగిల్స్‌లో, శెట్టి 18-21, 18-21 తేడాతో సు లి యాంగ్ చేతిలో ఓడిపోగా, కిరణ్ జార్జ్ సింగపూర్‌కు చెందిన లోహ్ కీన్ యూ చేతిలో 55 నిమిషాల్లో 14-21, 22-20, 14-21 తేడాతో ఓడిపోయాడు. మహిళల సింగిల్స్ తొలి రౌండ్‌లో అనుపమ ఉపాధ్యాయ ఇండోనేషియాకు చెందిన నాల్గవ సీడ్ పుత్రి కుసుమ వార్దానీ చేతిలో 16-21, 15-21 తేడాతో వరుస సెట్లలో ఓడిపోయింది. మిక్స్‌డ్ డబుల్స్‌లో మోహిత్ జగ్లాన్ మరియు లక్షిత జగ్లాన్ జంట కూడా మొదటి రౌండ్‌లోనే నిష్క్రమించింది. భారత జంట యుచి షిమోగామి మరియు సయాకా హోబారా జంట చేతిలో 7-21, 14-21 తేడాతో వరుస సెట్లలో ఓడిపోయింది.



వాణిజ్యం

## రూ.13 వేల కోట్ల నిధుల సమీకరణకు ఐపిఒ రూటులో 15 కంపెనీలు!




**న్యూఢిల్లీ, సెప్టెంబరు 25:** భారత్‌లోని ఫార్మారంగం హెల్త్‌కేర్ ఫరిశ్రమలు ఐపిఒలకు సిద్ధం అవుతున్నాయి. సుమారు 12 వేల కోట్లనుంచి రూ.13 వేల కోట్లవరకూ ఐపిఒలు జారీచేసి నిధులు సమీకరించుకోవాలని నిర్ణయించాయి. రానున్న ఆరునుంచి తొమ్మిదినెలల్లోనే మొత్తం 15 కంపెనీలు ప్రైమరీ మార్కెట్‌లోకి వస్తున్నాయి. ఇందుకు సంబంధించి ఈ కంపెనీలన్నీ కూడా సెబీ వద్ద డ్రాఫ్ట్‌రెడ్ హెర్రింగ్‌ప్రాస్పెక్టస్‌లను దాఖలుచేసాయి. ఇందిరా ఐవిఎఫ్ గత జులైలోనే రూ.3500 కోట్లమేర సేకరించాలని నిర్ణయిస్తే సహజానంద్‌మెడికల్ టెక్నాలజీస్ రూ.1500 కోట్ల ఇష్యూతో వస్తోంది. ఇతర ఫైలింగ్స్ చూస్తే నెఫ్రోప్లస్ సుమారు రు.2వేల కోట్లు, మాల్‌బయో డయాగ్నస్టిక్స్ రూ.200 కోట్లు, కోటెక్ హెల్‌నతకేర్ రూ.500 కోట్లతో వస్తుండగా సుదీప్ ఫార్మా రూ.95 కోట్లకు సెబీవద్ద దరఖాస్తులుచేసాయి. ఇక గాడియమ్ ఐవిఎఫ్, వుమన్ హెల్త్ కూడా రూ.500 కోట్లతో ఐపిఒలకు వస్తున్నాయి. కొన్ని కంపెనీలు ఇప్పటికే సెబీనుంచి అనుమతులు సాధించాయి. రుబికాన్ రీసెర్చ్ 1085 కోట్లు, కరోనా రెమిడీస్ రూ.800 కోట్లు, ఇతర ఆమోదం పొందిన సంస్థల్లో పరమేవుబయోటెక్ రూ.600 కోట్లు, ఆల్‌కెమ్ లైఫ్‌సైన్సెస్ రూ.190 కోట్లు, పరాస్ హెల్త్‌కేర్ రూ.900 కోట్లు, వీడా క్లినికల్ రీసెర్చ్ రూ.500 కోట్లు, గుజరాత్ కిడ్నీ, సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రి రూ.128 కోట్లకు ఐపిఒలు జారీచేసేందుకు ఇప్పటికే అనుమతులు సాధించాయి. శామ్‌కో సెక్యూరిటీస్ రీసెర్చ్ అనలిస్టు సౌరవ్ చౌబే మాట్లాడుతూ పునరుత్పత్తి విభాగంలో వ్యూహాత్మక మార్పులు వస్తున్నాయని ఇన్వెస్టర్‌ల ఆసక్తికూడా ఈ రంగంపై పెరుగుతోందని అన్నారు. దీనికితోడు నపుంసకత్వం కేసులు రోజురోజుకూ పెరుగుతుండటంతో ఎఆర్‌టి వైద్యవ్యవస్థకు ప్రాధాన్యత పెరిగిందని అన్నారు. ఈ రంగం సమిష్టిగా 15 శాతంమేర వృద్ధికి అవకాశం ఉందన్నారు. ఇందిరా ఐవిఎఫ్, గాడియమ్ ఐవిఎఫ్‌లు రహస్యరూటులో ఐపిఒలకు వస్తున్నాయి. కొవిడ్‌కాలంనుంచే ఎక్కువగా భారత్, ఇండియాలు ఈ రెండురంగాల్లో పెట్టుబడులనుప్రోత్సహిస్తున్నట్లు ఆనంద్‌రాఠి సలహాసంస్థ సిఇఒ సమీర్ బెహల్ అన్నారు.

## 95% సంపద దాతృత్వానికే!

### ప్రపంచ దిగ్గజ బిలియనీర్ ఎల్లిసన్



**ముంబయి, సెప్టెంబరు 25:** ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడు, టెక్ దిగ్గజం ఒరాకిల్ వ్యవస్థాపకుడు లారీ ఎల్లిసన్ సంచలన నిర్ణయం ప్రకటించారు. తన మొత్తం సంపదలో 95 శాతాన్ని దానం చేయాలని నిర్ణయించుకున్నారు. బ్లూమ్‌బర్గ్ బిలియనీర్స్ సూచీలోచూస్తే లారీ ఎల్లిసన్ సంపద ప్రస్తుతం 393 బిలియన్ డాలర్లు (రూ. 34.6 లక్షల కోట్లు). ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో వచ్చిన అనూహ్యమైన వృద్ధి కారణంగా 2025లో ఒరాకిల్ షేర్ల విలువ భారీగా పెరిగింది. కంపెనీలో ఇప్పటికీ 41 శాతం వాటా ఉన్న ఎల్లిసన్ సంపద ఒక్క రోజులోనే అమాంతం పెరిగింది. దీనికి తోడు టెస్లాలో కూడా ఆయనకు గణనీయమైన వాటాలు ఉన్నాయి. ఇక తన సంపదను దాతృత్వానికి వినియోగిస్తానని 2010లోనే ఎల్లిసన్ 'గివింగ్ ప్లెడ్జ్' తీసుకున్నారు. ఇందులో భాగంగా తన సంపదలో 95 శాతం విరాళంగా ఇస్తానని ప్రతిజ్ఞ చేశారు. అయితే, ఆయన ఇతర బిలియనీర్లలా సంప్రదాయ స్వచ్ఛంద సంస్థల వైపు మొగ్గు చూపడం లేదు. దానికి బదులుగా తన సొంత సంస్థల ద్వారానే ఈ బృహత్కార్యాన్ని చేపట్టాలని ఎల్లిసన్ భావిస్తున్నారు. ఇందులో భాగంగానే ఎల్లిసన్ తన దాతృత్వ కార్యక్రమాల్ని ప్రధానంగా ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన లాభాపేక్ష లేని సంస్థ ఎల్లిసన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ద్వారా కొనసాగిస్తున్నారు. ఇది ముఖ్యంగా ఆరోగ్య సంరక్షణ, ఆహార భద్రత, వాతావరణ మార్పులు, తి। పరిశోధన.. ఈ నాలుగు కీలకమైన ప్రపంచ సవాళ్లపై దృష్టి సారిస్తోంది.



## ఒక్కరోజులో రూ.3 లక్షలకోట్లు ఆవిరి!

**ముంబయి, సెప్టెంబరు 25:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా ఐదోరోజు నష్టపోయాయి. మెటల్ సూచీలు మినహా మిగతా రంగాల్లో అమ్మకాలతో మార్కెట్లు ఒత్తిడికి గురయ్యాయి. ట్రంప్ హెచ్1బీ పాలసీ నేపథ్యంలో మరోసారి ఐటీ స్టాక్స్ భారీగా పతనమయ్యాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 81,574.31 పాయింట్ల నష్టాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 81,092.89 పాయింట్ల కనిష్టానికి చేరిన సెన్సెక్స్ 81,840.73 పాయింట్ల గరిష్టానికి చేరుకుంది. చివరగా 555.95 పాయింట్లు పతనమై.. 81,159.68 వద్ద స్థిరపడింది. ఒక్కరోజులోనే బిఎస్ఇ మూడు లక్షలకోట్ల మేర టర్నోవర్ లాస్ అయినట్లు తేలింది. ఎన్ఎస్ఇ నిఫ్టీకూడా 166.05 పాయింట్లు తగ్గి 24,890.85 వద్ద ముగిసింది. ట్రేడింగ్‌లో దాదాపు దాదాపు 1,405 షేర్లు లాభపడగా.. 2,586 షేర్లు పతనమయ్యాయి. నిఫ్టీలో టాటా మోటార్స్, ట్రెంట్, శ్రీరామ్ ఫైనాన్స్, టీసీఎస్, పవర్ గ్రిడ్ నష్టాలను చవిచూశాయి. భారత్ ఎలక్ట్రానిక్స్, హిందాల్కో, యాక్సిస్ బ్యాంక్, ఓఎన్‌జీసీ, హీరో మోటోకార్ప్ లాభపడ్డాయి. రంగాల వారీగా చూస్తే మెటల్ 0.22 శాతం లాభపడగా.. మిగతా అన్ని సూచీలు కన్స్యూమర్ డ్యూరబుల్స్, ఆటో, పవర్, రియాల్టీ ఒక్కొక్కటి ఒకశాతం వరకు పతనమయ్యాయి. బీఎస్‌ఈ మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు ఒక్కొక్కటి 0.7శాతం తగ్గాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నేతృత్వంలోని యూఎస్ సర్కారు ఇటీవల హెచ్1బీ వీసాపై చేసిన ప్రకటన ఐటీ కంపెనీల షేర్లు నష్టాలను పెంచింది. ఇప్పటివరకు వరుసగా ఐదు సెషన్లలో నష్టాలను నమోదు చేయడంలో ఈ ఇండెక్స్ ఇప్పుడు 6శాతానికిపైగా పడిపోయింది. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (గిదిళీ) షేర్లు ఇండెక్స్‌లో అత్యధికంగా నష్టపోయాయి. 2.5 శాతానికి పైగా పడిపోయి 52 వారాల కనిష్ట స్థాయి రూ.2,956.90కి చేరుకున్నాయి. పెర్సిస్టెంట్ సిస్టమ్స్, హెచ్‌సీఎల్ టెక్ షేర్లు దాదాపు 2శాతం తగ్గాయి.

## రూ.40వేలకోట్లతో ఫుడ్‌ప్రాసెస్ ఇండస్ట్రీస్

### ఒకటి కర్నూలు, 2 మహారాష్ట్రలో.. కేంద్ర ఆహార మంత్రిత్వశాఖతో రిలయన్స్ ఒప్పందం

**ముంబయి, సెప్టెంబరు 25:** రియలన్స్ కన్స్యూమర్ ఉత్పత్తులవిభాగం కేంద్ర ఆహారమంత్రిత్వశాఖతో ఒప్పందం చేసుకుంది. రూ.40 వేల కోట్లతో ఆహారశుద్ధి పరిశ్రమలు ఏర్పాటుచేసేందుకు నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన ఒడంబడికపై ఢిల్లీలో జరిగిన వరల్డ్ ఫుడ్ ఇండియా సదస్సులో సంతకాలు జరిగాయి. గత ఆగస్టులోనే రిలయన్స్ ఇండస్ట్రీస్ ఇందుకు సంబంధించి ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీ ఏర్పాటుచేస్తున్నట్లు ప్రకటించింది. ఆసియాలోనే అతిపెద్ద సమీకృత ఫుడ్ పార్కులు ఎఐ ఆధారిత యాంత్రీయకరణ, రోబోటిక్స్, అధునాతన టెక్నాలజీతో వీటిని నిర్మిస్తామని ప్రకటించింది. రిలయన్స్ కన్స్యూమర్ విభాగం రిలయన్స్ రిటైల్‌నుంచి వచ్చిందే. రిలయన్స్‌గ్రూప్‌తో నేరుగా అనుబంధ సంస్థగా నిలుస్తోంది. స్థాపించిన మూడేళ్లలోనే రూ.11వేలకోట్ల రాబడులుసాధించింది. ఎంఒయుప్రకారం రిలయన్స్ కన్స్యూమర్ విభాగం రూ.1500 కోట్లకుపైగా నిధులతో ఇంటిగ్రేటెడ్ వనరులున్న ఫుడ్ పార్కులు ఏర్పాటుచేస్తుంది. మహారాష్ట్రలోని నాగ్‌పూర్, కాటోల్ వద్ద ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలులోను ఈ పార్కులు ఏర్పాటుచేస్తుంది. రిలయన్స్ డైరెక్టర్ ఇషా అంబాని మాట్లాడుతూ గ్రూప్ గ్రోత్ ఇఇజిన్‌లలో ఈ ఆర్సీపిఎల్ ఒకటని ఐదేళ్లలో లక్షకోట్ల రాబడులు సాధించే లక్ష్యంతో ఉన్నట్లు వెల్లడించారు.

## వచ్చే ఏప్రిల్ నుంచే డిజిటల్ పేమెంట్ వ్యవస్థలో చెల్లింపులకు రెండంచెల ధృవీకరణ వ్యవస్థ!

### తప్పనిసరిచేస్తూ ఆర్బీఐ మార్గదర్శకాలు




**న్యూఢిల్లీ, సెప్టెంబరు 25:** డిజిటల్ లావాదేవీలు మరింత సురక్షితంగా కొనసాగించేందుకువీలుగా ఆర్బీఐ రెండంచెల ధృవీకరణను తప్పనిసరిచేస్తోంది. కొత్త వ్యవస్థను వచ్చే ఏడాది ఏప్రిల్ ఒకటవ తేదీనుంచి అమలుచేయాలనినిర్ణయించింది. అన్ని చెల్లింపుల వ్యవస్థ కంపెనీలు పేమెంట్ వ్యవస్థల కల్పన సంస్థలు ఈ రెండంచెల ధృవీకరణ వ్యవస్థను విధిగా అమలుచేయాలని ఆర్బీఐ ఆదేశాలు జారీచేసింది. బ్యాంకులు, నాన్‌బ్యాంకింగ్‌కంపెనీలు కూడా వీటిని అమలుచేయాల్సి ఉంటుంది. అన్ని లావాదేవీల్లోను ఎస్ఎంఎస్ ఆధారిత ఒటిపిని రెండంచెల ధృవీకరణలో అమలుచేస్తాయి. ఈ మార్గదర్శకాలు అన్ని దేశీయ డిజిటల్ చెల్లింపులతోపాటు కార్డ్‌నాట్‌ప్రెజెంట్, క్రాస్ బోర్డర్ అంటే అంతర్జాతీయ లావాదేవీలకు సైతం వర్తిస్తాయి. అంతర్జాతీయ లావాదేవీలకు కార్డు కస్టమర్లు ఈ చెల్లింపుల వ్యవస్తను 2026 అక్టోబరు ఒకటినుంచి అమలుచేయాలి. కార్డు సిద్ధంగాలేనిపక్షంలో ఈ లావాదేవీల్లో ఒటిపిలు తప్పనిసరి అవుతాయి. చెల్లింపులు విఫలం అయితే అందుకు కస్టమర్లకు చెల్లింపు వ్యవస్థల కంపెనీలే బాధ్యత వహించాలి. ఈ మార్గదర్శకాలు డిజిటల్ వ్యక్తిగత డేటా పరిరక్షణ చట్టం 2023 ప్రకారం కూడా అమలుచేస్తున్నట్లు ఆర్బీఐ ప్రకటించింది.

## రూ. 62,370 కోట్ల వ్యయంతో 97 తేజాస్ యుద్ధ విమానాలు

### రక్షణ మంత్రిత్వశాఖతో హిందూస్థాన్ ఏరోనాటిక్స్ ఒప్పందం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 25:** రక్షణమంత్రిత్వశాఖ 62,370 కోట్ల రూపాయల వ్యయంకాగల 97 తేజాస్ మార్క్ 1ఎ యుద్ధవిమానాలను తయారుచేసి ఇచ్చేందుకు ఒప్పందంచేసుకుంది. హిందూస్థాన్ ఏరోనాటిక్స్ ఈ విమానాలను తయారుచేసి రక్షణ మంత్రిత్వశాఖకు సరఫరాచేస్తుంది. ఎయిర్‌క్రాఫ్ట్ తయారీలో మొట్టమొదటి భారీస్థాయి స్వదేశీ డీల్‌గా ఈ ఒప్పందంరికార్డయింది. రక్షణరంగ వ్యవహారాల కేబినెట్‌కమిటీ గత ఆగస్టులోనే ఈ ఒప్పందానికి ఆమోదం తెలిపింది. ఐఎఎఫ్‌వద్ద ఉన్న మిగ్ 21 స్క్వాడ్రన్ విమానాలకు వీడ్కోలు చెప్పడం వాటిస్థానంలో 87 తేజాస్ యుద్ధవిమానాలను కొనుగోలుచేయాలని ఆనాడే నిర్ణఇంచారు. ఈ కొత్త



విమానాలకు గగనతల రక్షణ వ్యవస్థతోపాటు మారిటైమ్ సామర్ధ్యంతోపాటు శత్రువిమానాలను తుదముట్టించే సామర్థ్యం కూడా ఉంటుంది. మొత్తం 68 సింగిల్ సీట్ యుద్ధవిమానాలు 29 రెండు సీట్ల శిక్షణ యుద్ధవిమానాలు తయారవుతాయి. 2027-28నుంచి వీటి డెలివరీలు ప్రారంభం అయి ఆరేళ్లలో మొత్తం తేజాస్ విమానాలను రక్షణ వ్యవస్థకు అప్పగిస్తారు. పన్నులు మినహాయించి ఈ ఒప్పందం 62,370 కోట్ల విలువైనదిగా ఉంది. కొత్త ఒప్పందం గతంలో చేసుకున్న 83 తేజాస్ ఎంకె 1ఎ యుద్ధవిమానాలు 48 వేల కోట్లతో నిర్మించి ఇవ్వాలన్నది కూడా ఉంది. అయితే ఈ ఒప్పందం అమలులో జాప్యం జరిగింది. తాజా కొనుగోళ్లతో భారత్ విదేశీ రక్షణ వ్యవస్థలపై ఆధారపడటం కూడా తగ్గించుకోగలుగుతుంది. తేజాస్ విమానం తయారీ 105 భారత సరఫరాదారులనుంచి అందుతుంది. దీనివల్ల 11,750 ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి కల్పించినట్లవుతుంది. స్వయంరక్షాకవచ్ ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ వ్యవస్థను కూడా ఈ తేజాస్‌లో అమరుస్తున్నారు. ఉత్తమ్ ఏసా రాడార్ వ్యవస్థలు కూడా ఉంటాయి. తయారీ మొత్తం దేశీయ విడిభాగాలతోనే ఉంటుంది. కొత్తగా 67 స్వదేశీ పరికరాలు కూడా వీటిలో అమరుస్తున్నారు. వీటితో ఇప్పటివరకూ ఉన్న మిగ్21 విమానాలు క్రమేపీ తొలగిస్తుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps